
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
శుక్రవారం 25 ఆగస్టు 2017 | 16





అనకాపల్లి నెహ్రూచౌక్‌లో జనసందడి

చవితి సందడి

- శోభాయమానంగా గృహాలు
- పూజ సామగ్రి కొనుగోలుదారులతో మార్కెట్లు కిటకిట
- పూలు, పండ్ల ధరలకు రెక్కలు
- వీధివీధినా వెలసిన పందిళ్లు



పూజ సామగ్రి కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న ఎలమంచిలి మార్కెట్

విశాఖ జిల్లా వినాయక చవితి వేడుకలకు సిద్ధమైంది. ఆది దేవుడ్ని శుక్రవారం మనసారా ఆరాధించేందుకు ప్రతి ఇంటిని శోభాయమానంగా తీర్చిదిద్దారు. బొజ్జగణపతిని కొలువు దీర్చేందుకు వీధివీధిన వెలసిన పందిళ్లు తళుకులీనుతున్నాయి. పూజా సామగ్రి కొనుగోలుకు గురువారం ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో జనం రావడంతో మార్కెట్లు కిటకిటలాడాయి. అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, ఎలమంచిలి, పాడేరు తదితర ప్రాంతాల్లో మరింత సందడి నెలకొంది. ఎటుచూసినా పూలు, పండ్లు, పత్రి పోగులకు పోగులు దర్శనమిచ్చాయి. రంగురంగుల మట్టి బొమ్మలు ముచ్చటగొలిపాయి. పూజా సామగ్రి ధరలు భారీగా పెరిగినా విఘ్నాలు తొలగించే వినాయక పూజ కోసం కొనుగోలుకు ఎవరూ వెనక్కి తగ్గలేదు. 16

మరో కాణిపాకం చోడవరం స్వయంభూ ఆలయం

చరిత్రకు సాక్ష్యం ఒడ్డిమెట్ట ఆలయం వార్తలు 13వ పేజీలో

ఐటీ హబ్‌గా విశాఖ



రెండేళ్లలో 80 వేల మందికి ఉపాధి

- విప్రోలో ఐదు వేల మందికి ఉద్యోగాలు
- పెద్ద కంపెనీలను రప్పించేందుకు యత్నిస్తున్నాం
- బెంగళూరు, గోవాల తరువాత అత్యంత ఆదరణ కలిగిన నగరం విశాఖే
- ఐటీ కంపెనీలకు ఏపీ ఫైబర్ నెట్
- ఆండ్రాయిడ్‌తో ఫైబర్ నెట్ సెట్ టాప్ బాక్సులు
- ఐటీ మంత్రి నారా లోకేశ్
- ఎనిమిది కంపెనీలతో టెక్ హబ్ ప్రారంభం

టెక్ హబ్‌ను ప్రారంభిస్తున్న ఐటీ మంత్రి లోకేశ్

వివరాలు మెయిన్ టాబ్లాయిడ్ 7వ పేజీల్లో

వర్షానందం

వరుణుడు కరుణించాడు. కరువుకోరల్లో చిక్కుకోబోతున్న అన్నదాతలకు ఊరట కలిగించాడు. గ్రామీణ జిల్లాలోని 70 శాతం ప్రాంతంలో గురువారం సాయంత్రం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి ఎండ తీక్షణంగా కాయగా, మధ్యాహ్నం తరువాత వాతావరణం మారిపోయి, ఉరుములు, పిడుగులతో వర్షం పడింది. వరహా, సర్పా, తాండవ, బొడ్డేరు నదుల్లో నీటి ప్రవాహం బాగా పెరిగింది. లోతట్టు భూముల్లో నీరు అధికంగా నిలిచింది. దీంతో వరినాట్లు ముమ్మరం అయ్యే అవకాశం వుంది. రానున్న నాలుగైదు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుండడంతో ఖరీఫ్‌పై ఆశలు చిగురించాయి. భారీ వర్షం కారణంగా పల్లపు ప్రాంతాల్లోని నివాసాల్లోకి నీరు చేరింది. రహదారులు జలమయం అయ్యాయి. నర్సీపట్నం మెయిన్ రోడ్డు, చోడవరంలోని పలు వీధులు మోకాలి లోతు వర్షపు నీటితో పంట కాలువలను తలపించాయి. డ్రైనేజీలు పొంగడంతో మురుగునీరు, వర్షపు నీరు కలిసి రహదారులను ముంచెత్తాయి. ఏజెన్సీలోని పలు మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది.



బుచ్చెయ్యపేట మండలం బంగారుమెట్టలో పొలాల్లో చేరిన వర్షపు నీరు

మైదాన ప్రాంతంలో పలుచోట్ల భారీ వర్షం



భారీ వర్షానికి జలమయమైన నర్సీపట్నం మెయిన్‌రోడ్డు

- పల్లపు ప్రాంతాలు జలమయం
- నదులు, గెడ్డల్లో పెరిగిన నీటి ప్రవాహం
- పొలాల్లో నిలిచిన నీరు
- ఖరీఫ్‌పై అన్నదాతల్లో చిగురించిన ఆశలు
- ఊపందుకోనున్న వరినాట్లు
- పంట కాలువను తలపించిన నర్సీపట్నం మెయిన్ రోడ్డు 11
- చోడవరం వీధుల్లో మోకాలిలోతు వర్షపునీరు.. అస్తవ్యస్త డ్రైనేజీనే కారణం

మాడుగుల నియోజకవర్గంలో
పిడుగుల వర్షం



రాములమ్మ (ఫైల్)



పార్వతి (ఫైల్)



దొగ్గ సన్నిబాబు (ఫైల్)

- చీడికాడ మండలం వరహాపురంలో తల్లీకూతురు మృతి
- వరినాట్లు వేస్తుండగా ఘటన
- దేవరాపల్లి మండలం శ్రీరాంపురంలో గేదెలు కాస్తున్న వ్యక్తిపై పిడుగు.... అక్కడికక్కడే మృతి

మాడుగుల నియోజకవర్గం పరిధిలోని చీడికాడ, దేవరాపల్లి మండలాల్లో గురువారం సాయంత్రం పిడుగులు పడడంతో ముగ్గురు మృతి చెందారు. పొలంలో వరినాట్లు వేయడానికి వెళ్లిన చీడికాడ మండలం వరహాపురం గ్రామానికి చెందిన మిస్కా పార్వతి(22),. ఆమె తల్లి పాలిబోయిన రాములమ్మ(45) పిడుగు పడడంతో చనిపోయారు. ఈ ఘటనలో మరో ఇద్దరు గాయపడ్డారు. దేవరాపల్లి మండలం రైవాడ పంచాయతీ శ్రీరాంపురంలో గేదెలు కాస్తున్న దొగ్గ సన్నిబాబు (55)పై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. 7

పూడిమడకలో ఫిషింగ్ హార్బర్? | పరిశీలించిన అధికారులు 7

నవ వధువు మృతి | పెళ్లింట పెను విషాదం వివరాలు 14వ పేజీలో

WOMEN'S 26th EQUALITY DAY

సమాజంలో మహిళలు, పురుషులు సమానమేనని పురాతన కాలం నుంచి ఇప్పటివరకు ప్రతిఒక్కరూ చెబుతారు... చట్టాలూ ఘోషిస్తున్నాయి... ఇదంతా నాణేనికి ఒక వైపు... మరోవైపు ఇంటితోపాటు ఆమె పనిచేసే ప్రతిచోటా వివక్షకు గురవుతుంది. విజ్ఞానం, నాగరికతలో మనకంటే అనేక రెట్లు ముందున్న పాశ్చాత్య దేశాల్లో ఇంచుమించుగా వివక్ష వుందని మహిళా హక్కుల కార్యకర్తలే వ్యాఖ్యానిస్తున్నారు. సమాజంలో మహిళ పాత్ర గొప్పదని అందరికీ తెలుసు. అయినా ఆమెను తనతో సమానంగా చూసేందుకు పురుషుడి మనసు అంగీకరించదు. విద్య, పరిజ్ఞానం, ఆర్థిక స్వాతంత్ర్యం లేని మహిళల పరిస్థితి మరింత దారుణంగానే వుంది. మహిళలకు సమానత్వం కోసం అనేక పోరాటాల నేపథ్యంలో కొంత మార్పు వచ్చిందనే చెప్పాలి. ప్రభుత్వాలు అనేక చట్టాలు చేశాయి. అయితే చట్టం చేసినంత మాత్రాన ఫలితం రాదని... దానిని ఆచరించినప్పుడే మహిళలకు సమాన హక్కులు లభిస్తాయన్నది సామాజిక, న్యాయ నిపుణులు ఘంటాపథంగా చెబుతున్నారు. ఏటా ఆగస్టు 26న మహిళల సమానత్వం దినంగా పరిగణిస్తారు. ఈ నేపథ్యంలో మహిళల సమానత్వంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

సమాజ సహకారంతోనే



సమానత్వం

కుటుంబం నుంచి సహకారం తప్పనిసరి..

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

మహిళలకు ఓటు హక్కు కల్పిస్తూ 1920 ఆగస్టు 26న అమెరికా రాజ్యాంగంలో భాగమైంది. అమెరికాలో 1787లో రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అయినా మహిళలకు ఓటు హక్కు వుండేది కాదు. అయితే 1870లో అమెరికాలో పౌర విప్లవం రావడంతో 14వ రాజ్యాంగ సవరణ ద్వారా అమెరికా రాజ్యాంగంలో సమానత్వం అనే పదాన్ని చేర్చారు. ఆ తరువాత అనేక పోరాటాలు, ఉద్యమాల నేపథ్యంలో మహిళలు కూడా తమ ఓటు హక్కుకోసం పోరుబాట పట్టారు. ఫలితంగా అమెరికాలో మహిళలకు ఓటు హక్కు కల్పించారు. మహిళా పోరాటాల చరిత్రలో ఆగస్టు 26కు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ నేపథ్యంలో 1973లో ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం ఆగస్టు 26న మహిళల సమానత్వం దినోత్సవంగా పాటిస్తోంది.

భారత్‌లో తొలుత మహిళలతే ఆధిపత్యం

వేల సంవత్సరాల చరిత్ర వున్న భారత్‌లో తొలుత మహిళలదే ఆధిపత్యం. పురుషులతో సమాన స్థాయి కలిగిన స్త్రీలు, మధ్యయుగానికి వచ్చేసరికి అధమ స్థాయికి దిగజారారు.

అనేకమంది సంఘ సంస్కర్తలు మహిళలకు తిరిగి సమాన హక్కులు కల్పించేందుకు పోరాటం చేశారు. దేశంలో మహిళల చరిత్రను అనేక పోరాటాలు, సంఘటనల సమాహారంగా పేర్కొనాలి. దేశ ప్రధాని నుంచి రాష్ట్రపతి పదవులను మహిళలు అధిరోహించారు. టీచర్ నుంచి ఉపకులపతి వరకు, గుమస్తా నుంచి ప్రధాన కార్యదర్శి వరకు, కార్మికురాలి నుంచి కంపెనీ సీఈవో వరకు మహిళలు వున్నారు. ప్రతిచోటా పురుషులతో మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వాలన్న సామాజిక శాస్త్రవేత్తల పోరాటం నేపథ్యంలో అనేక రంగాల్లో వారి సంఖ్య పెరిగింది. అయితే కొన్నిచోట్ల సమాన న్యాయం దక్కలేదనే చెప్పాలి. ఇంకా మరికొన్ని చోట్ల అవకాశాలు ఇవ్వడానికి అనుకూల వాతావరణం లేదు. చదువు, ఉద్యోగాల్లో మన రాష్ట్రంలో 33 శాతం రిజర్వేషన్లు వుండడంతో మహిళల్లో ఆత్మస్థైర్యం పెరిగింది. మహిళలకు సదుపాయాల నుంచి సంక్షేమ పథకాల వరకు ప్రభుత్వాలు భారీ సాయం చేయడంతో పాటు చట్టాలను అమలు చేస్తోంది. చట్టాలు చాలా వున్నాయి కదా... అని మురిసిపోవడం కాదు.. వాటిని సమాజం స్వీకరించి ఆచరించాలి... అప్పుడే మహిళలకు మనం సమాన హోదా, సమానత్వం, హక్కులు ఇచ్చినట్టు. అయితే అనేకచోట్ల చట్టాలు కూడా అమలుకు నోచుకోవడం లేదు. జండర్ అసమానతలు కనిపిస్తున్నాయి. అత్యాచారాలు, వరకట్న చావులు, వేధింపులు, ఆత్మహత్యలు, హత్యలు... నిత్యం జరుగుతూనే వున్నాయి. అంటే ప్రభుత్వం చట్టం చేసినా సమాజం సదరు చట్టాన్ని ఆచరించాలి... అప్పుడే మహిళ గౌరవింపబడుతుంది. అమెరికాలో నల్ల జాతీయులకు సమానత్వం ఇచ్చారు.. కానీ వారికి వేరుగా ఇవ్వడాన్ని అప్పట్లో అమెరికాకు చెందిన సామాజిక న్యాయ నిపుణుడు రాబర్ట్ నిస్బట్ తప్పుబట్టారు.

సమానత్వం ఇవ్వడం కాదు దాని ఫలితం రావాలి, అప్పుడు చట్టం అమలు జరిగినట్టు అని ఆయన వివరించారు. అచ్చుగుద్దినట్టు నిస్బట్ చెప్పిన విశ్లేషణ భారతదేశంలో మహిళల సమానత్వం కోసం చట్టాలు వున్నా.. ఆచరణలో వాస్తవానికి దూరంగా వుందని ఏయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డీవీ ప్రకాశరావు వ్యాఖ్యానించారు. సమానత్వం అంటే సమానావకాశాలు.. హక్కులు రావాల్సిందే. దీంట్లో మరోమాటకు తావులేదన్నారు.

కొంత మార్పు వచ్చింది



మహిళల హక్కులు, సమానత్వం కోసం ప్రపంచ వ్యాప్తంగా అనేక పోరాటాలు జరిగాయి. పాశ్చాత్య దేశాలు మనకంటే ముందుగానే కొంత చైతన్యం పొందినా ఇంకా అక్కడా కూడా వివక్ష వుంది. మనదేశంలో అసమానతల కోసం అనేక పోరాటాలు జరిగాయి. దీంతో ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకుని భారత్‌లోనూ మహిళలకు సమానత్వం కోసం చట్టాలు వచ్చాయి. ఏళ్లతరబడి సాగిన పోరాటాలు, ప్రభుత్వ చట్టాలతో సమానత్వం విషయంలో కొంత మార్పు వచ్చింది. అయినా కొన్నిచోట్ల వైరుధ్యాలున్నాయి. అటు వంటిచోట్ల ప్రయత్నాలు జరిగినా మార్పు రాలేదు. చట్టం, న్యాయం మహిళలకు అండగా వుంటుందని అందరూ న్యాయం, సమానత్వం కోసం కోర్టులకు వెళ్లలేరు. చట్టానికి కూడా కొన్ని హద్దులుంటాయి. సమాజంలో మార్పులు వస్తే చట్టం మరింత పటిష్ఠంగా అమలు జరుగుతుంది. చదువు, ఆర్థిక స్వాతంత్ర్యం వల్ల మహిళలు సమానత్వం సాధించగలుగుతున్నారు. ఈ రెండూ లేనిచోట్ల మహిళలు దోపిడీకి గురవుతున్నారు.

-ఆచార్య రాజ్యలక్ష్మి,
సీనియర్ ప్రొఫెసర్, ఏయూ న్యాయ కళాశాల

మహిళలకు సమాన హక్కులపై పెరిగిన చైతన్యం

కొన్ని వర్గాలో ఇంకా పురుషాధిక్యం

మహిళల సమానత్వ దినోత్సవం రేపు



సమస్య ఉన్నచోటే చెప్పాలి..

ప్రధానంగా మహిళలకు పురుషుల నుంచి ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అది ఇళ్లు కావచ్చు.. చదువుకునే చోటు కావచ్చు.. పనిచేసే పొలం/కార్యాలయం అవ్వొచ్చు. అటువంటిచోట్ల మహిళల పట్ల చిన్నచూపు, వెకిలిచేష్టలు, అసభ్యంగా ప్రవర్తించడం, లైంగిక వేధింపులకు పాల్పడే పురుషులతో సమావేశాలు నిర్వహించాలి. అంతే తప్ప పదిమంది మహిళలు ఒకచోట సమావేశమై ఆవేశాలకు పోయి మాట్లాడితే ఫలితం రాదు. ఎవరి నుంచి ఇబ్బందులున్నాయో ఆ వర్గానికి పిలిచి చెప్పినపుడు సమానత్వం దిశగా సమాజం పయనిస్తోంది. రాత్రికి రాత్రే ఏదీ రాదు.. పోరాటంతో కలిసి పనిచేయడంతోనే మహిళలకు సమానత్వం వస్తుంది. భారతీయ కుటుంబ వ్యవస్థలో ప్రధానంగా హిందూ సమాజంలో స్వాతంత్ర్యానికి పూర్వం మహిళల హక్కులపై చట్టాలే లేవు. భర్త వదిలేస్తే కనీసం రక్షించే చట్టం లేదప్పుడు. బ్రిటీష్ ప్రభుత్వంలో ఒకరు మహిళల హక్కుల కోసం ఆలోచన చేసి అందుకు శ్రీకారంచుట్టారు. కొంతమేర మహిళలకు రక్షణ కల్పించే చట్టం చేశారు. 1956లో హిందూ కుటుంబ వ్యవస్థలో మహిళలకు రక్షణగా కేంద్రం చట్టం చేసింది. అప్పటినుంచి మహిళకు ఆస్తిలో వాటా అనేది వచ్చింది. తల్లి/కుమార్తె/ భార్యకు గౌరవం దక్కింది.

మనమే సాధించుకోవాలి



మహిళలకు సమానత్వం అనేది గతంతో పోల్చితే మెరుగైంది. ఆర్థిక స్వాతంత్ర్యం, విద్యార్హతలు ఉన్నచోట ఫర్వాలేదు. అయితే ఉద్యోగాలు చేసిన ప్రదేశాలలో చాలామంది మహిళలు వివక్షకు గురవుతున్నారు. ప్రధానంగా కింది స్థాయి ఉద్యోగులు అభద్రత భావంతో పనిచేస్తున్నారు. మహిళలు అనే భేదం కూడా వుంది. వాటిని అధిగమించాలి. ఆత్మస్థైర్యంతో పనిచేసినప్పుడు సమానత్వం అనేది సాధ్యం. ఏ రంగంలోనైనా, ఏ పనైనా తాము చేయగలమనే ధైర్యంతో ముందుకెళ్లినప్పుడు ఫలితం వుంటుంది. మహిళకు సమానత్వం అనేది ఎవరో ఇస్తే రాదు మనకు మనం సాధించుకోవాలి.

-జి.నాగమణి,
జిల్లా విద్యాశాఖాధికారి, విశాఖపట్నం

ఆస్తి హక్కుకు ఆద్యుడు ఎన్‌టీఆర్



దేశచరిత్రలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించినది మాత్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివగంత నందమూరి తారకరామారావే. ఈ చట్టం కార్యరూపం దాల్చాలంటే పార్లమెంట్ ఆమోదం పొందాలి. 1985లో కేంద్ర మానవ వనరుల మంత్రిగా వున్న పీవీ నరసింహరావు ఆస్తిహక్కు చట్టంపై పార్లమెంట్‌లో చర్చను ప్రారంభిస్తూ మహిళలకు ఇదెంతో అండగా వుండడమే కాకుండా విప్లవాత్మకమైనదిగా అభివర్ణించారు. కేంద్రం కూడా దీనిపై చట్టం తీసుకువస్తోందని చెప్పడం... ఈ చట్టం గొప్పతనం చెప్పకనే చెబుతుంది. ఆ తరువాత మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలు మహిళలకు ఆస్తి హక్కు కల్పించాయి. చివరకు కేంద్రం 2005లో హిందూ వారసత్వ హక్కు బిల్లు ఆమోదించింది. రాజ్యాంగంలో 73, 74 రాజ్యాంగ సవరణల ఫలితంగా స్థానిక సంస్థలలో మేయర్, మునిసిపల్ చైరపర్సన్, మండల, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, సర్పంచ్, కార్పొరేటర్, కౌన్సిలర్‌గా మహిళలు కనిపిస్తుంటారు. తరువాత ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు.

సమానత్వ పయనం సాగుతూ ఉండాలి



మహిళలకు సమానత్వం రావడానికి చట్టం చేస్తే సరిపోదు. చట్టాన్ని సమాజం స్వీకరించి ఆచరించాలి. లేకపోతే ఫలితం వుండదు. సమానత్వం కోసం చాలా కాలంగా పోరాటం జరుగుతుంది. ఇది నిరంతర ప్రక్రియగా భావించి ముం దుకు పయనించాలి. చట్టం వుంది కదా అని ఆగిపోకూడదు. అయితే ప్రస్తుతం సమానత్వం కోసం ప్రచారం బాగానే వుంది. విద్య, ఉద్యోగాల కల్పన, సాధికారికతలో ఫలితాలు వచ్చాయి. మహిళలు అవకాశాలను వినియోగించుకుంటున్నారు. వరకట్నాల వద్ద కొంత మార్పులు వచ్చినా... ఇంకా కొన్ని వర్గాల్లో కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. మహిళకు తొలుత కుటుంబంలోనే అసమానత్వం కనిపిస్తోంది. స్త్రీ, పురుషులు సమానమనే భావన తొలుత అక్కడ రావాలి. ఎందుకంటే కుటుంబాన్ని నడిపేది మహిళే. సాధారణంగా కుటుంబం నడపడం ఎంతో కష్టం. అంతలా కష్టపడే మహిళను కుటుంబం గుర్తించాలి. అప్పుడు సమాజం సమానత్వం ఇస్తోంది. గతంతో పోల్చితే ఈవ్‌టీజింగ్ తగ్గింది. అబ్బాయిలు, అమ్మాయిలు మధ్య స్నేహం పెరుగుతుంది. అయితే కొందరి విషయంలో స్నేహం అతి చనువు, అవాంఛనీయం వరకు వెళ్లకూడదు.

-ఎస్.సుమిత్ర,
చైర్మన్, బోర్డు ఆఫ్ స్టడీస్, ఏయూ న్యాయ కళాశాల

కుటుంబ వ్యవస్థ నుంచే అసమానతలు

భారతీయ సమాజమే కాదు ప్రపంచంలో అనేకచోట్ల మహిళలపై కుటుంబం నుంచే అసమానతలు ప్రారంభమవుతాయి. కుటుంబంలో మహిళల పాత్ర ఎంతో విశిష్టమైనది. ఇంటిని, కుటుంబాన్ని చూసుకునేందుకు ఇంటి దగ్గర భార్య వుందనే ధీమాతో ఉపాధి, ఉద్యోగానికి బయటకు వెళ్లే పురుషుడు ఎంతో ధైర్యంగా విధులు నిర్వహిస్తాడు. కొన్ని కుటుంబాలు ఎంతో అభివృద్ధిలోకి వచ్చాయంటే కారణం మహిళేనని చెప్పకతప్పదు. ఆ విషయం అతనికి తెలుసు. అయినా భార్య దగ్గరకు వచ్చేసరికి కొంత తేడా చూపుతాడు. ఇప్పటికీ కొన్ని వర్గాల్లో మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులగా చూస్తారు. పల్లెల్లోనే కాదు.. నగరాల్లోనూ ఇటువంటి ధోరణి కనిపిస్తోంది.

మహిళలకు సమాజం నుంచి గౌరవం లభిస్తోందా? లేదా అనే విషయాన్ని పక్కన పెడితే ముందుగా ఇంట్లో ఆమెకు గౌరవం రావడం.. సమానత్వం దక్కాలి. భార్య/తల్లి/కుమార్తె నాతో సమానమేనని భావన పురుషుడిలో రావాలి. ఇంట్లో సమానత్వం లభించనప్పుడు బయట దొరుకుతుందనేది అత్యాశే అవుతుంది. చట్టాలు వున్నాయి కదా అని అనుకున్నా తప్పే అవుతుంది.

కుళ్లిన కోడిగుడ్ల సరఫరాపై దర్యాప్తు

- ఉద్దండపురం ఉన్నత పాఠశాల విద్యార్థుల నుంచి వివరాలు సేకరణ
- డీఈఓకు నివేదిక : డిప్యూటీ డీఈఓ సునీత


విద్యార్థుల నుంచి వివరాలు సేకరిస్తున్న సునీత

నక్కపల్లి : పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకానికి కుళ్లిన కోడి గుడ్లు సరఫరా చేస్తున్న విషయాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. 'మధ్యాహ్న భోజనంలో కుళ్లిన కోడిగుడ్లు' అనే శీర్షికతో ప్రచురితమైన 'ఆంధ్రజ్యోతి' కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని ఉద్దండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో కుళ్లిన కోడిగుడ్లను పెడుతున్నారన్న అంశంపై దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని డీఈఓను విద్యాశాఖ కమిషనర్ ఆదేశించారు. గురువారం జిల్లా పరిషత్ ఉప విద్యాధికారి సునీత దర్యాప్తు నిర్వహించారు. కుళ్లిన కోడి గడ్లు ఎప్పుడెప్పుడు పిల్లలకు పెట్టారనేదానిపై ఆమె ఆరా తీశారు. ఈ మేరకు ఎంఈవో డీవీడీ ప్రసాద్, హెచ్ఎం కోడి శ్రీనివాసరావుతో మాట్లాడారు. హెచ్ఎం సహా మధ్యా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

హ్న భోజన పథకం నిర్వాహకుల నుంచి ఆమె వివరణ తీసుకున్నారు. తమకు సరఫరా అయిన కోడిగుడ్లనే తాము పెడుతున్నామని నిర్వాహకులు చెప్పారు. విద్యార్థుల నుంచి వివరాలను కూడా సేకరించారు. కుళ్లిన కోడిగుడ్లు పెడుతున్నప్పుడు తాము వాటిని తినడం లేదని, ఈ నెలలో రెండు రోజులు కుళ్లిన గుడ్లే పెట్టారని విద్యార్థులు చెప్పారు. విచారణాధికారి సునీత మాట్లాడుతూ 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనం మేరకు సమగ్ర దర్యాప్తు జరపాలని డీఈవో ఆదేశించారని ఆమె చెప్పారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు సేకరించి, ఇందుకు సంబంధించిన నివేదికను డీఈవోకు అందజేస్తామని ఆమె చెప్పారు.

జిల్లాలో ఇద్దరికి డెంగ్యూ

ఖండివరంలో బాలికకు... ఎలమంచిలిలో బాలుడికి...

చీడికాడ/ఎలమంచిలి : జిల్లాలో ఇద్దరికి డెంగ్యూ సోకింది. చీడికాడ మండలం ఖండివరం గ్రామానికి చెందిన ఉండా షణ్ముకప్రియ (10), ఎలమంచిలి పట్టణానికి చెందిన ఎం.మోహిత్ (7) డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్నారు. ఖండివరం గ్రామానికి చెందిన ఉండా రాజు మూడేళ్ల కిందట మాడుగుల మండలం కృష్ణాపురంలో నివాసం ఉంటున్నారు. ఆయన కుమార్తె షణ్ముక ప్రియకు డెంగ్యూ లక్షణాలు కనిపించడంతో వెంటనే కేజీహెచ్‌లో చేర్పించారు. ఈ విషయాన్ని తెలిసిన వెంటనే చీడికాడ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ గురువారం గ్రామానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాపురంలో బాలికకు డెంగ్యూ సోకిందని, ఆ చుట్టు పక్కల వారికి రక్త పరీక్షలు చేశామని తెలిపారు. ఎలమంచిలి పట్టణంలోని కొత్తపేట కాలనీకి చెందిన ఏడేళ్ల బాలునికి డెంగ్యూ లక్షణాలతో అస్వస్థతకు గురవ్వడంతో నర్సీపట్నం ఆస్పత్రికి తరలించినట్లు బాలుడు బంధువులు తెలిపారు. పట్టణంలో పి.వి.కాంప్లెక్సుకు ఎదురుగా రోడ్డు ప్రక్కన వస్త్రాలు వ్యాపారం చేసుకుంటున్న ఎం. కృష్ణ కుమారుడు మోహిత్(7)కు ఇటీవల జ్వరం రావడంతో ఎలమంచిలి ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్‌కు చూపించారు. వైద్య పరీక్షలు అనంతరం డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు తేలడంతో వెంటనే నర్సీపట్నం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కొత్తపేట కాలనీ ప్రైవేటు పాఠశాలకు సమీపంలో పందులు ఉన్నాయని, వీటి వల్ల వ్యాధులు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పందులు నివారించాలని వారు కోరుతున్నారు.

దేవతామూర్తుల విగ్రహాలు ధ్వంసం!

కొయ్యూరు: మండలంలో ఐదు పంచాయతీల పరిధిలో జరుగుతున్న దేవతామూర్తుల విగ్రహ ధ్వంసాలు కొనసాగుతున్నాయి. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మరిణమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఇటీవల ఆరు పంచాయతీల పరిధిలో హిందూ దేవాలయాల్లోని విగ్రహాలు తరచూ ధ్వంసం కావడంతో ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత నెల రోజుల వ్యవధిలో బట్టపణుకుల పంచాయతీ శివారు కాట్రగెడ్డలో వినాయకుని విగ్రహాన్ని, 15 రోజుల క్రితం కత్తిరాలలొద్ది గ్రామంలో పోతురాజుబాబు విగ్రహాన్ని, మంగళవారం రాత్రి రామరాజుపపాలెం, పి.మాకవరం గ్రామాల మధ్య వెలసిన మోదకొండమ్మ విగ్రహానికి చేతులు ధ్వంసం చేశారు. ఈ విషయమై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయా పంచాయతీల ప్రజలు కోరుతున్నారు.

అనకాపల్లి విద్యార్థికి
సీఎంఏ ఇంటర్‌లో నాలుగో ర్యాంకు


స్వీట్ తినిపిస్తున్న తండ్రి

అనకాపల్లి: అనకాపల్లి విద్యార్థి బొగ్గారపు ప్రణయ్ విద్యుత్‌కు కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ (సీఎంఏ) ఇంటర్‌లో ఆలిండియాలో నాలుగో ర్యాంకు లభించింది. రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న సూర్యప్రకాశరావు కుమారుడు చిన్నప్పటి నుంచే చదువులో టాపర్‌గా నిలిచేవాడు. తల్లి సులోచన ఇటీవల మృతి చెందింది. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు స్థానిక విజ్ఞానభారతిలో చదువుకున్నాడు. ఎనిమిది నుంచి పదో తరగతి భాష్యం స్కూల్‌లో, ఇంటర్మీడియట్ స్థానిక సాయికుల్వంత్ కళాశాలలో చదువుకున్నాడు. అనంతరం సీఏ ఆర్టికల్స్ చేస్తూ సీఎంఏ ఇంటర్ పరీక్షలు రాశాడు. ఈ పరీక్షల్లో జాతీయస్థాయిలో నాల్గో ర్యాంకు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విశాఖపట్నంలో మాస్టర్ మైండ్స్‌లో ఫ్యాకల్టీగా చేస్తూ సీఎంఏ ఇంటర్ పరీక్షలు రాశాడు. ఈ సందర్భంగా ప్రణయ్‌విద్యుత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధనే తన ధ్యేయమని అన్నాడు.

అధికారుల మాటలు.. నీటి మూటలు

- గిరిజనులకు తప్పని అవస్థలు
- కలుషిత నీరే ఆధారం
- వ్యాధులతో సహవాసం

మన్యంలో తాగునీటి సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపడుతున్నామని అధికారులు ప్రకటనలు గుప్పిస్తున్నా.. అవి నీటి మూటలుగానే మిగిలి పోతున్నాయి. సమస్య పరిష్కరించేందుకు అధికారులు కనీస దృష్టిశారించడంలేదన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. గిరిగ్రామాల్లో ఏడాది పొడుగునా దాహం కేకలు వినిపిస్తున్నాయి.


గెడ్డనీరు సేకరిస్తున్న మహిళలు


ముంచంగిపుట్టులో నిరుపయోగంగా ఉన్న నీటి పథకం

ముంచంగిపుట్టు: ముంచంగిపుట్టు మండలంలో 23 పంచాయతీల పరిధిలో 367 గ్రామాలు ఉండగా సగానికిపైగా గ్రామాల ప్రజలు నిత్యం తాగు నీటి కోసం భగీరథ ప్రయత్నం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఉన్ననీటి పథకాలు ఆశించిన స్థాయిలో పని చేయక, కొన్ని గ్రామాల్లో నీటి పథకాలను ఏర్పాటు చేయలేదు. దీంతో కరిముక్కిపుట్టు, కిలగాడ, కించాయిపుట్టు, లక్ష్మీపురం, రంగబయలు, బుంగాపుట్టు, బూసిపుట్టు, వనభసింగి, సుజనకోట, బరడ, వనుగుమ్మ, దారెల, పెదగూడ, బంగారుమెట్ట, ఏనుగురాయి, సుజనకోట, జోలాపుట్టు తదితర పంచాయతీల్లో సుమారు 227 గ్రామాల ప్రజలు తాగునీటి కోసం కటకటలాడిపోతున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన నీటి పథకాలు మూన్నాళ్లకే మూలకు చేరినా వాటిని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అధికారులు కనీస శ్రద్ధ చూపడం లేదు. దీంతో ఆ పథకాలు అలంకార ప్రాయంగా పడున్నాయి. మండల కేంద్రంతో పాటు సుజనపేట, జోలాపుట్టు, సుజనకోట, జబడ, రంగబయలు తదితర గ్రామాల్లో నీటి పథకాలు ఆశించిన స్థాయిలో పనిచేయడంలేదు. అలాగే రంగబయలు, బుంగాపుట్టు, బూసిపుట్టు, కుమడ, బాబుసాల, లక్ష్మీపురం తదితర మారుమూల పంచాయతీల్లో పలు గ్రామాల్లో నేటికీ అధికారులు నీటి వనరులను ఏర్పాటు చేయలేదు. ఈ నేపథ్యంలో గిరిజనులు కలుషిత ఊటగెడ్డలపైనే ఆధారపడి జీవనం సాగించాల్సిన దుస్థితి నెలకొంది. అధికారుల పుణ్యమా అంటూ కలుషిత ఊటగెడ్డల నీరు తాగడంతో నిత్యం వివిధ రకాల వ్యాధులతో సహవాసం చేయాల్సిన దుస్థితి దాపురించిదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా అన్ని అవసరాలకు ఊటగెడ్డల నీరే దిక్కుగా మారిందని వాపోతున్నారు. వేసవిలో ఊటగెడ్డలు అడుగంటిపోవడంతో మైళ్ల దూరం నీటికోసం ప్రయాణం చేయడం సాధారణ అంశంగా మారిందని చెపుతున్నారు. అలాగే ప్రస్తుతం వర్షాలు కురవడంతో ఊటగెడ్డల నీరు బురదమయంగా మారినా తప్పని పరిస్థితిలో ఆ నీటినే అన్ని అవసరాలకు ఉపయోగిస్తున్నామని, దీంతో పలు రకాల వ్యాధులు బారినపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ముంచంగిపుట్టులో అసంపూర్తి పనులతో ఉన్న నీటి పథకం

తాగునీటి పథకాలు ఏర్పాటు ప్రతిపాదనలతో సరేనా...?

మండలంలో 23 పంచాయతీల పరిధిలోని 190 గ్రామాల్లో ఈ ఏడాది తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు చేపడుతున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రకటించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సైతం పైస్థాయి అధికారులకు పంపించామని పేర్కొన్నారు. అయితే ప్రతిపాదనలు పంపించి ఏడాది కావస్తున్నా నేటికీ వారి మాటలు కార్యరూపం దాల్చక పోవడంతో నూతన నీటి పథకాలు ఏర్పాటు చేస్తారో లేదో అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కాఫీ కుంభకోణంపై ఏడీ విచారణ

రూ.4 లక్షలు లబ్ధిదారులకు చెల్లించాల్సి ఉందని వెల్లడి


కాఫీ రైతులతో మాట్లాడుతున్న ఏడీ రాధాకృష్ణ

పెదబయలు: మండలంలోని లక్ష్మీపేట పంచాయతీ కుడసింగి గ్రామంలోచావడి వద్ద కాఫీ కుంభకోణంపై ఏడీ వి.రాధాకృష్ణ విచారణ చేపట్టారు. గురువారం కాఫీ రైతులతో 2015-16ఆర్థిక సంవత్సరంలో ఐటీడీఏ ద్వారా 32 మంది కాఫీ రైతులకు 32 ఎకరాల్లో పనులు చేపట్టి మొక్కలు నాటారు. సుమారు నాలుగు సంవత్సరాలను గాను మొక్కలు పెంపకం, వివిధ రకాల పనులు చేపట్టినందుకు గాను ఉపాధి హామి పథకం అనుసంధానంతో ఒక్కో రైతు రూ.47 వేలు ప్రోత్సాహకాలు అందించాల్సి ఉండగా, కేవలం 15 మందికి మాత్రమే అరకొరగా ప్రోత్సహకాలు అందించి, మిగతా 17 మందికి పూర్తిస్థాయిలో కూలీ సొమ్ము అందించలేదు. దీంతో ఐటీడీఏలో ప్రతీ శుక్రవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో రైతులు ఫిర్యాదు చేశారు. స్పందించిన పీవో కుడాసింగి గ్రామంలో విచారణ చేపట్టాలని సంబంధింత అధికారులు ఆదేశించారు. దీంతో గురువారం కాఫీ ఏడీ రాధాకృష్ణ ఆధ్వర్యంలో కుడాసింగి చావడి వద్ద విచారణ చేపట్టారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ.. ఎంత కూలీ సొమ్మురావాలో అడిగి తెలుసుకున్నారు. ఈ కూలీ సొమ్ము చెల్లించకపోవడానికి గల కారణాలను ఉపాధి హామి పథకం సిబ్బంది ప్రశ్నించి వారిపై మండి పడ్డారు. అయితే లబ్ధిదారులు తమకు చెల్లించాల్సిన బకాయి సొమ్ము ఎప్పుడు చెల్లిస్తారంటూ ప్రశ్నించడంతో విచారణపై ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్తామని, తర్వాత సొమ్ము అందించేందుకు కృషి చేస్తానని ఏడీ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ సత్యనారాయణ, ఏపీవో దనుంజయ్, హెచ్‌వో ప్రవీణ్‌పడాల్, స్థానిక సర్పంచ్ కమల,వైస్‌సర్పంచ్ అప్పలనాయుడు, వీఆర్వో కృష్ణరావు, వార్డు సభ్యులు, కాఫీ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

అరకులోయలో చవితి శోభ


వర్షంలోనే పూజాసామాగ్రి విక్రయాలు

అరకులోయ, ఆగస్టు 24: అరకులోయలో వినాయక చవితి శోభ నెలకొంది. శుక్రవారం వినాయక చవితి కావడంతో పూజకు అవసరమయ్యే వస్తువులు, వినాయక విగ్రహాలను కొనుగోలు చేసేందుకు స్థానికులు తరలివచ్చారు. మరో వైపు యువకులు ఎక్కడికక్కడ వినాయక మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. అయితే గురువారం సాయంత్రం నుంచి వర్షం పడుతున్నా భక్తులు అవసరమైన సామగ్రి కొనుగోలు చేయడం కనిపించింది.

ఆర్మీ ఎంపికలు: ఉచిత శిక్షణ

పెదబయలు: ఆర్మీలో ఎంపిక కోసం గిరిజన యువతకు ఉచిత శిక్షణ అందిచేందుకు మండలంలోని అభ్యర్థులకు.. ఈనెల 31వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసీల్దార్ బి.సుధాకర్ తెలిపారు. అక్టోబర్ 6వ తేదీ నుంచి 17వ వరకు విజయనగరంలో రిక్రూట్‌మెంట్ జరుగుతుందదన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 31న అనకాపల్లి మున్సిపాల్ స్టేడియంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. అలాగే వచ్చే 1వ తేదీ నర్సీపట్నం డివిజన్ డిగ్రీ కళాశాలలో రిక్రూట్‌మెంట్ ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 9వ తేదీన విశాఖపట్నం ఇందిరాప్రియదర్శిని మున్సిపాలిటీ స్టేడియంలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. టెన్త్, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఆసక్తి గల అభ్యర్థులు హాజరు కావాలని ఆయన కోరారు.

కండ్రుం పంచాయతీలో సీసీ రోడ్లకు శంకుస్థాపన


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ ఆనంద్

డుంబ్రిగుడ: మండలంలోని కండ్రుం పంచాయతీలోని పలు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మనానికి శనివారం స్థానిక సర్పంచ్ కె.ఆనంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు గ్రామాల అభివృద్ధి కాంక్షిస్తూ గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణానికి సుమారు రూ.66లక్షలు నిధులు ఇచ్చారని, ఆ నిధులతో కండ్రుం పంచాయతీలోని 13 సీసీరోడ్లు నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. కండ్రుం వెళ్లే బీటీ రోడ్డు నుంచి కుకుడబెడ్డ వరకు పనులు కొనసాగుతాయి. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ వీఆర్‌పీ ఎల్‌బీ కళావతి, గిరిజనులు పాల్గొన్నారు.

ఇంటింటా గ్యాస్ ప్రభుత్వ లక్ష్యం

తహసీల్దార్ బాబూసుందరం

డుంబ్రిగుడ: ప్రతీ ఒక్క గిరిజనుడికి ఉచిత గ్యాస్‌ను అందించి ఆదుకోవడమే ప్రభుత్వం లక్ష్యంగా తీసుకుందని రెవెన్యూ తహసీల్దార్ బాబూసుందరం అన్నారు. శనివారం పోతంగి, అరమ పంచాయతీ కేంద్రాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు అందిస్తామన్నారు. అందుకు తెలుపు కార్డు కలిగిన ప్రతీ ఒక్కరూ దరఖాస్తులు సమర్పించి ఉచిత గ్యాస్‌ను అందిపుచ్చుకోవాలన్నారు. నీరు ప్రగతి ద్వారా గిరిజనులకు తాగునీరు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం గిరిజనుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ వి.జమున, సర్పంచ్ జి.గున్నో ఆర్.ఐ గొవింద్, వీఆర్‌వో భాస్కర్‌రావు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలి

డుంబ్రిగుడ: మండలంలోని బుధవారం రాత్రి బాలుర ఆశ్రమ పాఠశాలలో స్థానిక ఇన్‌చార్జి ఎంపీడీవో మీనాకుమారి బస చేశారు. ఈ సందర్భంగా ఆమె గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, పాఠశాల ఆవరణ సక్రమంగా లేక పోవడంతో అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే మెను సక్రమంగా, ఉందని విద్యార్థులు తెలపడంతో అక్కడి స్టాక్‌రూంను పరిశీలించి విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించాలని నిర్వహకులకు సుచించారు. ఈ రాత్రి బసలో సీనియర్ అసిస్టెంట్ వెంకటరావు, ప్రధానోపాధ్యాయులు విజయరాజు, వార్డెన్ కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.



నందివలస ఆశ్రమంలో వంటను పరిశీలిస్తున్న పీవో



విద్యార్థులతో మాట్లాడుతున్నా పీవో రవిపట్టాన్‌శెట్టి

వైద్యాధికారుల్లేని పీహెచ్‌సీ, వార్డెన్ లేని ఆశ్రమం

డుంబ్రిగుడ వైద్యాలయం, నందివలస విద్యాలయం తీరిది

పీవో రవిపట్టాన్‌శెట్టి తనిఖీల్లో వెల్లడి ● గైర్హాజర్‌పై తీవ్ర ఆగ్రహం

డుంబ్రిగుడ, ఆగస్టు 24: మండలంలోని స్థానిక పీహెచ్‌సీతో పాటు నందివలస బాలికల ఆశ్రమ పాఠశాలలో పాడేరు ఐటీడీఏ పీవో రవి పట్టాన్‌శెట్టి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 24 గంటల పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులు ఉన్నా కనీసం ఏ ఒక్కరు రాత్రులు రోగులకు అందుబాటులో ఉండటం లేదని మండి పడ్డారు. అంబులెన్స్ డ్రైవర్లు తప్పక అందుబాటులో ఉండాలని సూచించారు.

అనంతరం నందివలసలో పర్యటించి అక్కడ విద్యార్థులు రాత్రులు పడుతున్నా కష్టాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పాఠశాల బోధిస్తూ కాసేపు ముచ్చటించారు. మెనూ సక్రమంగా అమలు జరుగుతుందదా లేదా అనే విషయంపై అక్కడి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాత్రులు వార్డెన్, హెల్త్ ఆసిస్టెంట్, పీఈటీలు తప్పక వసతి గృహంలో బస చేయాలన్నారు. లేని పక్షంలో వారిపై చర్యలు తప్పవని అన్నారు. మరో పది రోజుల్లో ఇక్కడ విద్యార్థినిల సౌకర్యార్థం పది మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని పీవో తెలిపారు.కాగా వార్డెన్ వసతి గృహంలో ఉండకపోవడంతో మండిపడ్డారు.

మహిళా వార్డెన్ నియాకానికి చర్యలు

బాలికల వసతి గృహంలో మహిళా వార్డెన్ ఉండేందుకు చర్యలు తీసుకుంటామని అప్పడే విద్యార్థులకు అన్ని విధాల సమస్యలు తీరుతాయని అన్నారు. వసతి సమస్యలు అధికంగా ఉండటంతో అసంపూర్తి భవనాలను త్వరలో పూర్తి చేస్తామని, ఇక్కడ ఉన్న ఉపాధ్యాయులు క్వార్టర్ల శిథిలావస్థకు చేరుకోవడంతో వాటిని త్వరలో మరమ్మతులు చేసి ఇక్కడే ఉపాధ్యాయులు ఉండేందుకు చర్యలు తీసుకుంటమన్నారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, సీఆర్టీలు ముందుండాలని అన్నారు. మారుమూల ప్రాంతమైన ఇక్కడ విద్యార్థులు నేర్పుగా విద్యాబుద్ధులు నేర్చుకునే తీరు చూస్తుంటే చాలా బాగుందని అన్నారు. అనంతరం జామిగుడ ఆశ్రమ పాఠశాలలో తిరుగు ప్రయాణమయ్యారు.

డుంబ్రిగుడ గ్యాస్ గొడౌన్
పది రోజుల్లో ప్రారంభిస్తాం

గిరిజన సహకార సంస్థ డీఎం మోహనరావు



గ్యాస్ గొడౌన్ వివరాలు పరిశీలిస్తున్న జీసీసీ డీఎం

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో గ్యాస్‌గొడౌన్‌ను మరో పది రోజుల వ్యవధిలో ప్రాంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని గిరిజన సహకార సంస్థ పాడేరు డివిజన్ డిప్యూటీ మేనేజర్ పి.మోహన్‌రావు అన్నారు. మండల కేంద్రాన్ని గురువారం సందర్శించి గ్యాస్‌గొడౌన్ కోసం ఏర్పాటు చేసిన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో గ్యాస్ గొడౌన్‌లు ఏర్పాటు చేసినట్లేనని తెలిపారు. అయితే డుంబ్రిగుడలో భవనం లేక కొంత సమయం పట్టిందన్నారు. ప్రస్తుతం జీసీసీ భవనంలో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని మరో పది రోజుల్లో గ్యాస్ గొడౌన్‌ను ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. గొడౌన్ ప్రారంభం అనంతరం పెట్రోల్ బంక్ నిర్మాణంపై దృష్టి సారిస్తామని తెలిపారు. అలాగే గిరిజనులకు డీఆర్ డిపోల ద్వారా పంపిణీ, విక్రయాల తీరు పరిశీలిస్తున్నామన్నారు. ఆయన వెంట పాడేరు జీసీసీ మేనేజర్ వి.క్రిష్ణప్రసాద్, అరకు జీసీసీ బ్రాంచి ఎకౌంటెంట్ ఓ.గాసి, ఇంజనీరింగ్ అధికారి సిమ్మన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



ఉపాధ్యాయుడు ఆంజనేయులుకు సన్మాన దృశ్యం

పెదబయలు: మండలంలోని బొయితిలి ఎంపీపీ పాఠశాలలో బదిలీపై వేరే ప్రాంతానిక వెళ్తున్న ఉపాధ్యాయుడు ఎం.ఆంజనేయులుకు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. గురువారం ఈ సన్మాన కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో కె.సింహాచలం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఈశ్వరరావు, మాధవరాజు, కుమారి, రామారావు పాల్గొన్నారు.

తడిగిరి రహదారిని అభివృద్ధి చేయరూ..

హుకుంపేట: మండలంలోని తడిగిరి రహదారిని అభివృద్ధి చేయాలని ఆ పంచాయతికి చెందిన మత్స్యలింగ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ గ్రామం వరకు రహదారి మట్టిరోడ్డుకావడంతో వర్షాలో పడితే చిత్తడిగా మారుతుందని,దీంతో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన పేర్కొన్నారు.

వారంరోజులుగా కొనసాగుతున్న వర్షాలు

హుకుంపేటలో కూలిన భవనం ● తప్పిన ముప్పు

హుకుంపేట: మండల కేంద్రంలో గురువారం భారీ వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా మండల వ్యవసాయ రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఇంత వరకు సరైన వర్షాలు లేకపోవడంతో వరినాట్లు పూర్తికాలేదన్నారు. వేసిన నాట్లు సైతం ఎండిపోయేపరిస్థితిలో ఈ వర్షం కురవడంతో.. మేలు చేకూరిందని రైతులు పేర్కొంటున్నారు. ఈ వర్షంతో మండలంలో పూర్తిస్థాయిలో వరినాట్లు జరిగే అవకాశం ఉందని చెపుతున్నారు. అయితే మండల కేంద్రానికి వివిధ అవసరాలకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు.

హుకుంపేట మండలంలోని తీగలవలస పంచాయతీ కమ్యూనిటీ భవనం బుధవారం రాత్రి నేలకూలింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు భవనం పూర్తిగా తడిసిపోవడంతో కూలిపోయింది. పదేళ్ల క్రితమే భవనం శిథిల స్థితికి చేరడం.. దానికితోడు వర్షాలు కురుస్తుండడంతో నానిపోయి కూలిపోయిందని గ్రామస్థులు చెపుతున్నారు. రాత్రి వేళలో ఈ భవనం కూలిపోవడంతో ఎవరికీ ఎటువంటి అపాయం సంభవించలేదని, అదే మధ్యాహ్నం సమయంలో అయితే భారీ మూల్యం చెల్లించుకోవలసి వచ్చేదని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులంతా ఈ భవనం వద్దే ఆడుకునేవారన్నారు.



కూలిన భవనం

కూలిన పంచాయతీ భవనం ప్రహరి

మండల కేంద్రమైన పంచాయతీ భవనం ప్రహారి గోడ భారీ వర్షానికి నేలమట్టం అయ్యింది. ఈ భవనం నిర్మాణం చేపట్టి రెండేళ్లు కూడా పూర్తికాకుండానే నేలమట్టం అయిన నేపథ్యంలో నాణ్యతపై.. ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

అనంతగిరిలో విస్తారంగా వర్షాలు

అనంతగిరిరూరల్: గడిచిన వారం రోజులుగా మండలంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు కొనసాగుతున్నాయి. వరుసగా ప్రతీ రోజు ఏదో ఒక సమయంలో వర్షం కురుస్తునే ఉంది. మండల కేంద్రంతో పాటు బొర్రా, డముకు వంటి ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సుమారు గంటన్నరపాటు వర్షం కురిసింది. ఘాట్‌రోడ్డులో వర్షపు నీరు రహదారులపైకి చేరడంతో వాహనచోదకులు అవస్థలు పడ్డారు.

మోదప్రియ కుటుంబీకులకు
సీడీపీవో నాగమణి పరామర్శ

హుకుంపేట, ఆగస్టు 24: పాతకోట పంచాయతీ పి.చింతలవీధి గ్రామానికి చెంది బెట్కొరి భీమన్న కుమార్తె మోదప్రియ(3) బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకుని స్థానిక సీడీపీవో నాగమణి గురువారం గ్రామానికి చేరుకుని ఆ చిన్నారి కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మోదప్రియ తమతో కలిసి భోజనాలు చేశామన్నారు. తర్వాత భాస్కర్‌రావు, పుణ్యవతి కుమార్తె సాయిమోదపల్లితో కలిసి ఇద్దరూ ఆడుకునేందుకు బయటకు వెళ్లారని, కొన్ని గంటల తర్వాత ఇంటి వద్ద వచ్చి చాక్లెట్లు వాంతులు చేసుకున్నారన్నారు. దీంతో ఆస్పత్రికి తరలించినా ఫలితం లేదని సీడీపీవో వద్ద తల్లిదండ్రులు వాపోయారు. తమ కుమార్తె మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

శ్వాసకోశ వ్యాధితో వ్యాపారి మృతి



డుంబ్రిగుడ: మండలంలోని అరమ పంచాయతీ సుండివలస గ్రామానికి చెందిన బంగారుబండి సంజత్ కుమార్ అనే వ్యాపారి బుధవారం శ్వాసకోస వ్యాధితో బాధపడుతూ రాత్రి 9 గంటల సమయంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక వర్తక సంఘం నాయకులతో పాటు మాజీ జడ్పీటీసీ సభ్యుడు మండ్యగుడు శ్రీరాములు తదితరులు కుంటుంబీకులను పరామర్శించారు. గత కొంత కాలంగా సంపత్‌కుమార్ శ్వాసకోస వ్యాధితో బాధపడుతున్నట్టు కుటుంబీకులు తెలిపారు.



మొక్కల జియోఫెన్సింగ్‌కు ప్రత్యేక యాప్

నర్సీపట్నం డీఎఫ్‌వో డా.జి.శేఖర్‌బాబు

వచ్చే నెలలో నాలుగు లక్షల మొక్కలు పంపిణీ

రాబోయే ఏడాది వివిధ వర్గాలకు మరో 15 లక్షలు అందజేత

నర్సీపట్నం : ప్రజలకు, రైతులకు వివిధ ప్రభుత్వశాఖలకు అటవీశాఖ ద్వారా పంపిణీచేసిన మొక్కలను జియోఫెన్సింగ్ చేసేందుకు శాఖాపరంగా ప్రత్యేక యాప్ అభివృద్ధి చేశామని నర్సీపట్నం డీఎఫ్‌వో డాక్టర్ గెడ్డం శేఖర్‌బాబు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా ఏడున్నర లక్షల మొక్కలు పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా శాఖాపరంగా అభివృద్ధి చేసిన నర్సరీల ద్వారా మరో 9.6లక్షల మొక్కలను పంపిణీ చేశామని, వచ్చేనెలాఖరులోగా పంపిణీ చేసేందుకు మరో నాలుగు లక్షల మొక్కలు సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. ఇప్పటికే పంపిణీ చేసిన మొక్కలు ఎక్కడ నాటారు, వాటి ఎదుగుదల తదితర సమాచారాన్ని జియో ఫెన్సింగ్ ద్వారా తెలుసుకునేందుకు శాఖాపరంగా వనం-మనం పేరుతో ప్రత్యేక యాప్ అభివృద్ధి చేశామన్నారు. వచ్చే ఏడాది 15లక్షల మొక్కలు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని అయితే తాము నిర్ణయించిన మొక్కలు కాకుండా ప్రజలకు, రైతులకు ప్రభుత్వశాఖలకు ఎటువంటి మొక్కలు అవసరమవుతాయనే సమాచారం కోసం ఎంపీడీవోలు, వ్యవసాయ, ఉద్యానవనశాఖల అధికారులు, మున్సిపల్, గ్రామపంచాయతీల పాలకుల ద్వారా డిమాండ్ సర్వే చేయాలని నిర్ణయించామన్నారు. విశాఖ ఏజెన్సీలో గంజాయిసాగు, అక్రమ రవాణాలను అరికట్టేందుకు ప్రస్తుతం అటవీశాఖ పరిధిలో గల చెక్‌పోస్టులను ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చెక్‌పోస్టులకు శాశ్వత భవనాల నిర్మాణం, అదనపు సిబ్బంది నియామకం వంటి బాధ్యతలను ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖకు అప్పగించిందన్నారు. గంజాయి సాగును అరికట్టేందుకు ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న టాస్క్‌ఫోర్స్ పథకంలో భాగంగా అనేక చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు.

నర్సీపట్నం అటవీ డివిజన్‌లో పంచాయతీరాజ్‌శాఖ ద్వారా ఏజెన్సీలో చేపడుతున్న ఏడు రహదారుల నిర్మాణానికి అనుమతులు శాఖాపరంగా మంజూరు చేశామన్నారు. విశాఖ ఏజ న్సీలో మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు పీఎంజీఎస్వై నిధులతో పోలీస్‌శాఖ 89 రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న శేఖర్‌బాబు

పంటల గణాంకాలు సక్రమంగా చేయాలి

ఏఎస్‌ఓలకు డీడీ రామారావు పిలుపు




మాట్లాడుతున్న రామారావు

అనకాపల్లి: పంటల గణాంకాలు సక్రమంగా, సకాలంలో చేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక విభాగం డిప్యూటీ డైరెక్టర్ జి.రామారావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అనకాపల్లి, నర్సీపట్నం డివిజన్‌లలో ఉన్న మండలాల సహాయ గణాంక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలాల వారీగా వివిధ పంటలపై సమీక్ష నిర్వహించారు. ఏఏ పంటలు ఎంతెంత విస్తీర్ణంలో నాట్లు పడ్డాయో తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వలన వరినాట్లు సకాలంలో వేయలేదన్నారు. జూన్ నెలలో 66శాతం ఎక్కువ వర్షపాతం నమోదు అయిందన్నారు. జూలైలో 38శాతం, ఆగస్టులో 25శాతం తక్కువగా వర్షపాతం నమోదయిందన్నారు. అయితే మూడు నెలల సరాసరి వర్షపాతం బాగానే ఉన్నప్పటికీ అవసరమైన సమయంలో తక్కువ వర్షపాతం నమోదు కావడం వలన వరినాట్లు లక్ష్యం పూర్తి కాలేదన్నారు. వరకు జిల్లాలో కేవలం 36శాతం మాత్రమే వరినాట్లు పడ్డాయన్నారు. మరో 20రోజుల వరకు వరినాట్లు వేసుకునే అవకాశం ఉందన్నారు. మొక్కజొన్న మాత్రం లక్ష్యానికి మించి సాగు జరుగుతోందన్నారు.ఈ సమావేశంలో ఏడీ రామేశ్వరరావు, ఉప గణాంక అధికారి జయ ప్రకాష్ పాల్గొన్నారు.











ఐటీ హబ్‌గా విశాఖ

రెండేళ్లలో 80 వేల మందికి ఉపాధి • పెద్ద కంపెనీలను రప్పించేందుకు యత్నిస్తున్నాం • ఐటీ మంత్రి నారా లోకేశ్


టెక్ హబ్ ప్రారంభం అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న లోకేశ్


వికలాంగుడికి ఉద్యోగ నియామకపత్రం అందజేస్తున్న లోకేశ్

విశాఖపట్నం, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నగరానికి ప్రత్యేకమైన స్పిరిట్ (ప్రేరణ శక్తి) వుందని, దాన్ని స్థానిక ప్రజలు కొనసాగించాలని ఐటీ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆయన గురువారం మధ్యాహ్నం టెక్ హబ్‌లో విలేఖరులతో మాట్లాడారు. హుద్‌హుద్ సమయంలో తుపాన్ వచ్చినప్పుడు ఎంతో ధైర్యంగా, అందరికీ ఆదర్శనీయులుగా విశాఖ ప్రజలు వ్యవహరించారని, అదే స్ఫూర్తితో ఐటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. భారతదేశంలో బెంగళూరు, గోవా నగరాల తరువాత అత్యంత ఆదరణ కలిగిన నగరం విశాఖపట్నమేనని, అందుకే ఐటీ రంగాన్ని ఇక్కడ అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందమైన బీచ్‌లు, విజ్ఞానవంతులను అందించే విశ్వవిద్యాలయాలు, ప్రశాంతమైన పౌరులు, దేశంలో ఎక్కడెక్కడో వున్న భారతీయులు అంతా విశాఖలో ఐటీ అభివృద్ధికి సహకరించాలని, ఇక్కడికి తరలిరావాలని కోరారు. కాపులుప్పాడలో ఐటీ లేఅవుట్ మొదటి దశను మార్చి 2018 నాటికి పూర్తిచేస్తామని ప్రకటించారు. అక్కడ ఏర్పాటయ్యే ఐటీ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులకు అక్కడే గృహ వసతి కూడా కల్పిస్తామని, అందుకు భవన నిర్మాతలతో అవగాహన ఒప్పందాలు చేసుకుంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఐటీ మంత్రిగా నెలకు ఒకసారి విశాఖపట్నం వస్తున్నానని, గురు సమానులైన గీతం మూర్తి 15 రోజులకు ఒకసారి రమ్మని కోరుతున్నారని, డిసెంబర్ నుంచి ప్రతి పది రోజులకు ఒకసారి విశాఖపట్నం వచ్చి, ఇక్కడి అభివృద్ధిపై సమీక్షిస్తానని మంత్రి లోకేశ్ వెల్లడించారు.

టెక్ మహీంద్రాలో 8 అంతస్థుల్లో ఏర్పాటుచేసిన టెక్ హబ్ 'డిజిగ్నేటెడ్ టెక్నాలజీ పార్కు' పథకం ఏర్పాటైందన్నారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సంస్థలు ఇందులో వున్నాయన్నారు. డిజిటల్ పబ్లిషింగ్ చేసే ఓ సంస్థ తన తాత నందమూరి తారకరామారావుకు సంబంధించిన చిత్రాలను ఆన్‌లైన్ విధానంలో వాషింగ్టన్ పోస్టులో కూడా ప్రచురించిందని సంతోషం వ్యక్తంచేశారు. అది ప్రపంచం మొత్తం చూస్తుందని, నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తే ఇలాంటి అద్భుతాలు ఎన్నో చేయవచ్చునన్నారు. విశాఖపట్నంలో 70 శాతం చిన్న ఐటీ కంపెనీలే వున్నాయని, వాటిలోనే ఎక్కువ మందికి ఉపాధి లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు. పెద్ద కంపెనీలను కూడా రప్పించేందుకు యత్నిస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉపయోగపడేలా గ్లోబల్ ఐటీ ఉత్పత్తులు తయారుచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఇతర అధికారులు బాగా సహకరిస్తున్నారని, వారి సహాయంతోనే అనుకున్న పనులను సకాలంలో చేయగలుగుతున్నామని అభినందించారు.

ఎనిమిది కంపెనీలు ప్రారంభం

టెక్ హబ్‌లో అమ్‌జూర్, అపెక్స్ డిజి పబ్, ఐడీఏ ఎనాలసిస్, ఇన్సూరెన్స్‌బాక్స్, ఇన్వెంట్రాక్స్, వీజీఎస్, వర్చువల్ ఆఫ్ షోర్, విస్మయ కంపెనీలను మంత్రి లోకేశ్, తదితరులు ప్రారంభించారు. ఇదే వేదికపై పాత్ర ఇండియా, డబ్ల్యుఎన్ఎస్ కంపెనీలతో 3,500 మందికి ఉపాధి కల్పించేందుకు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వర్చువల్ ఆఫ్ షోర్ కంపెనీ 15 మంది దివ్యాంగులకు ఉపాధి కల్పించగా, వారికి ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి లోకేశ్ అందించారు.

అక్కడ తండ్రి ఐటీ హబ్, ఇక్కడ తనయుడు టెక్ హబ్

గీతం అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చారని, ఇప్పుడు ఆయన తనయుడు లోకేశ్ విశాఖపట్నాన్ని టెక్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు.

పూడిమడకలో ఫిషింగ్ హార్బర్?

పరిశీలించిన అధికారుల బృందం...

వారంలో మరోసారి రాక.. సాధ్యాసాధ్యాలపై నివేదిక


ఉప్పుటేరు మొగలో పరిశీలన జరుపుతున్న బృందం

అచ్యుతాపురం: మండలంలోని పూడిమడక సముద్ర తీరంలో ఫిషింగ్ హార్బర్ నిర్మించడానికి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నామని మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు శంకరరావు తెలిపారు. గురువారం ఆయన వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ(వాప్‌కాస్) సభ్యులతో కలిసి పూడిమడక వచ్చారు. జిల్లాలో అతి పెద్ద మత్స్యకార గ్రామమైన పూడిమడక నుంచి భారీస్థాయిలో చేపల ఎగుమతులు జరుగుతుంటాయి. ఇక్కడ ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తే మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో భాగంగా ఫిషింగ్ హార్బర్ నిర్మించడానికి ఇక్కడ పరిస్థితులు అనుకూలంగా వున్నాయా? స్థానిక మత్స్యకారులకు ఎన్ని పడవలు ఉన్నాయి? ఇక్కడ నుంచి ఏటా ఎంత విలువ చేసే మత్స్య సంపద ఎగుమతి అవుతున్నది? తదితర అంశాలను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం వాప్‌కాస్ సంస్థకు బాధ్యతలు అప్పగించింది. వాప్‌కాస్ ప్రతినిధితోపాటు సాంకేతిక నిపుణులు వచ్చి ఇక్కడ పరిశీలన జరిపారు.


ఉప్పుటేరులో పడవపై వెళుతున్న బృందం

ఈ బృందం వారం రోజుల్లో మరోసారి వచ్చి, వారం రోజులపాటు ఇక్కడే ఉండి పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి, ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని జేడీ శంకరరావు తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా ఫిషింగ్ హార్బర్ నిర్మించాలా? లేదా? అన్నది ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు. ఈ బృందం పడవపై పూడిమడక ఉప్పుటేరు మీదుగా సముద్రం వద్ద గల ఉప్పుటేరు మొగ వరకు వెళ్లారు. అక్కడ పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వాప్‌కాస్ ఇన్‌చార్జి జాయ్, స్థానిక సర్పంచ్ మేరుగు కొండమ్మ, మేరుగు బాపునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుల వర్షం

చీడికాడ: మండలంలోని వరహాపురం గ్రామానికి చెందిన మిస్కా పార్వతి, పాలిబోయిన రాములమ్మ, పాలిబోయిన మాధురి, మిస్కా లక్ష్మి, కలిసి పార్వతికి చెందిన పొలంలో వరినాట్లు వేసేందుకు గురువారం ఉదయం వెళ్లారు. పాలిబోయిన రాములమ్మకు మిస్కా పార్వతి కుమార్తె. పొలంలో వరి నాట్లు వేస్తుండగా సాయంత్రం ఐదు గంటల సమయంలో భారీ వర్షం పడింది. సమీపంలో ఎక్కడా పశువుల పాకలు లేకపోవడంతో తడుస్తూ పొలంలోనే వుండిపోయారు. ఈ సమయంలో పెద్ద శబ్దంతో పిడుగు పడింది. దీంతో మిస్కా పార్వతి(22) అక్కడికక్కడే మృతిచెందింది. రాములమ, మాధురి, లక్ష్మి గాయపడ్డారు. రాములమ్మ(45) పరిస్థితి విషమంగా ఉండడంతో చుట్టుపక్కల పొలాల్లో వున్న రైతులు 108కు ఫోన్ చేశారు. దీంతో వాహనం వచ్చిన వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా దారిలో ప్రాణాలు విడిచింది. మిస్కా లక్ష్మికి స్థానికంగా చికిత్స అందించడంతో వెంటనే కోలుకుంది. మాధురికి చోడవరంలో ప్రాథమిక చికిత్స చేసి 108 వాహనంలో అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నట్టు కుటుంబ సభ్యుల సమాచారం.

వరహాపురంలో విషాద ఛాయలు

గ్రామానికి చెందిన తల్లీకుమార్తె పిడుగుపాటుకు మృతిచెందడం, మరో ఇద్దరు గాయపడడంతో వ రహాపురంలో విషాదం నెలకొంది. మృతులు, క్షతగాత్రులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. రాములమ్మ తన కుమార్తె మిస్కా పార్వతిని సొంత తమ్ముడు దేముళ్లకుఇచ్చి వివాహం చేసింది. వీరికి పది నెలల పాప ఉంది. ఎస్‌ఐ ఎం.శిరీషకుమార్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి, ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, మృతుల కుటుంబాలకు ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయాన్ని వైసీపీ మండల అధ్యక్షుడు ఎర్రా అప్పారావు ద్వారా అందజేశారు.

శ్రీరాంపురంలో...

దేవరాపల్లి: మండలంలో గురువారం సాయంత్రం పిడుగులతో భారీ వర్షం కురిసింది.


పిడుగుపాటుతో భవనం శ్లాబ్‌కు పడిన రంధ్రం (ఇన్‌సెట్‌లో) సన్నిబాబు మృతదేహం

రైవాడ శివారు శ్రీరాంపురంలో గేదెలు కాస్తున్న దొగ్గ సన్నిబాబు(55)పై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. దేవరాపల్లి కృష్ణుడు కోవెలకు ఎదురుగా ఉన్న చీపురుపల్లి తాతయ్యమ్మ ఇంటిపై పిడుగు పడడంతో ఆ సమయంలో ఇంటిలో ఉన్న తాతయ్యమ్మ కుమార్తె సరోజని, ఆమె కుమారుడు భానుప్రసాద్ భయంతో ఇంటిలో నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రాణాపాయం నుంచి బయటపడగా, ఇంటి శ్లాబుకు రంధ్రం పడింది. పలు గృహోపకరణాలు కాలిపోయాయి.

కళ్ల ముందే తండ్రి మృతి

దొగ్గ సన్నిబాబు భార్య దేముడమ్మ, కుమారుడు ఎరుకునాయుడు, పలువురు కూలీలు పొలంలో వరినాట్లు వేస్తుండగా, వారికి సమీపంలో సన్నిబాబు గేదెలను మేపుతున్నాడు. ఇంటికి బయలుదేరుదామనుకుంటున్న సమయంలో వర్షం మొదలైంది. ఈ సమయంలో సన్నిబాబుపై పిడుగుపడడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. సమీపంలో ఉన్న కుమారుడు ఎరుకునాయుడు వెంటనే తండ్రి వద్దకు వెళ్లాడు. భుజాపై వేసుకుని వర్షంలో దేవరాపల్లి పీహెచ్‌సీకి తీసుకువచ్చాడు. కానీ అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు చెప్పడంతో భార్య, కుమారుడు కన్నీరుమున్నీరు అయ్యారు. కాగా సన్నిబాబు కుటుంబానికి ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు రూ.5 వేలు ఆర్థిక సాయంగా ప్రకటించారు.


చీడికాడ: మృతదేహాల వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు. (ఇన్‌సెట్‌లో) పార్వతి భర్త దేముళ్లు, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాధురి

రౌడీషీటర్ల సంఖ్య తగ్గింపు

కొన్ని పేర్లు తొలగింపుపై విమర్శలు.. కొత్త వారిని గుర్తించేందుకు వార్డుల వారీగా సర్వే

నర్సీపట్నం: పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లలో కొందరి పేర్లను పోలీసులు తొలగించడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనారోగ్యంతో మంచానపట్టిన ఒకరిద్దరుతోపాటు పట్టణ పరిధిలో రాజకీయంగా అనేక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్న కొందరి యువకుల పేర్లను పోలీసు అధికారులు తొలగించారు. అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని పట్టణ పరిధిలో ఎనిమిది మంది పేర్లను రౌడీషీటర్ల జాబితాల నుంచి ఏఎస్పీ ఐశ్వర్యరస్తోగి ఆదేశాలమేరకే తొలగించామని పట్టణ పోలీసులు అంటున్నారు.

పట్టణ పరిధిలో 25 మంది రౌడీషీటర్‌లు, 26 మంది అనుమానిత వ్యక్తులు, 82 మంది రంగురాళ్ల వ్యాపారులు పోలీసు రికార్డులలో నమోదై ఉన్నారు. వీరితోపాటు తరచూ దొంగతనాలకు పాల్పడే ఇద్దరు కేడీలు, నలుగురు డీసీల పేర్లు కూడా పోలీస్ రికార్డులలో ఉన్నాయి. అయితే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రౌడీషీటర్ల జాబితాల నుంచి ఎనిమిది మంది పేర్లను తొలగించడంపై పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

వార్డుల వారీగా సర్వే

నర్సీపట్నంలో రౌడీయిజం, ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు అనుమానిత వ్యక్తులపై రౌడీషీట్‌లు కొత్తగా తెరుస్తామని రూరల్ ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ కొద్దిరోజుల క్రితం నర్సీపట్నంలోనే ప్రకటించారు. ఆమేరకు మున్సిపాలిటీ పరిధిలోని 27వార్డులలో వార్డులవారీగా పోలీస్ బృందాలు సర్వే జరిపి రాజకీయంగా ఇతరత్రా నేరాల పరంగా తరచూ కొట్లాటలు, గొడవలకు పాల్పడేవారి చట్టవ్యతిరేక కార్యకలాపాలలో నిమగ్నమయ్యేవారిని గుర్తించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. తదనుగుణంగా పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌లు, అనుమానితులను త్వరలో గుర్తిస్తామని నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్యరస్తోగి తెలిపారు.

పశువులను కడిగేందుకు చెరువులో దిగి రైతు మృతి

రావికమతం: పశువులను కడిగేందుకు చెరువులోకి దిగిన రైతు నీటమునిగి మృతిచెందిన సంఘటన మండలంలోని గుడ్డిపలో గురువారం చోటుచేసుకొంది. దీనికి సంబంధించి రావికమతం ఎస్ఐ బి.రామకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుడ్డిప గ్రామానికి చెందిన ఎ. రాజబాబు(60) గురువారం తన పశువులను పొలంలోకి మేతకు తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం 12గంటల సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో పొలంలో ఉన్న రాబందు చెరువులోకి పశువులు దిగాయి. ఈ సమయంలో పశువులను కడిగేందుకు రాజబాబు కూడా చెరువులో దిగాడు. ఈ సమయంలో ఈత రాక నీటిలో మునిగి మృతిచెందాడని బంధువులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ చెరువులో తీగలతో అల్లుకున్న పాదులు ఉన్నాయి. అవి రాజబాబు కాలుకు చుట్టుకొని మృతి చెంది ఉంటాడని బంధువులు తెలిపారన్నారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నానికి తరలించామని ఎస్ఐ తెలిపారు. రాజబాబుకు భార్య, పిల్లలు లేకపోవడంతో తమ్ముడు, అక్క వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నాడు.



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు. ఇన్‌సెట్‌లో మృతిచెందిన రాజబాబు

ఫోన్ ట్రాకింగ్ ఆధారంగా గంజాయి నిందితుల గుర్తింపు

గంజాయి రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణకు కూడళ్లలో సీసీ కెమెరాలు: ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి

రోలుగుంట: గంజాయి రవాణా నివారించేందుకు ఫోన్ ట్రాకింగ్ ద్వారా వ్యాపారులను పట్టుకుంటున్నామని నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి అన్నారు. జిల్లాలో గంజాయి రవాణా తగ్గుముఖం పట్టిందని, విశాఖ ఏజెన్సీ నుంచి తూర్పుగోధావరి జిల్లా మారేడిమిల్లి గుండా రవాణా ఎక్కువగా జరుగుతందన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, కేసుల పురోగతిని ఎస్ఐ హరికృష్ణను అడిగి తెలుసుకున్నారు. వేగాన్ని అరికట్టడానికి ఎస్ఐ ఏర్పాటు చేస్తున్న వేగ నియంత్రికలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.



ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి

గంజాయితో పట్టుబడినవారికి నాన్‌బెయిల్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. అవసరమైతే పీడీ యాక్టు అమలు చేస్తున్నామన్నారు. డివిజన్‌లో గంజాయి రవాణా తగ్గుముఖం పట్టడానికి కారణం నర్సీపట్నం, కొత్తకోట, రావికమతం ప్రాంతాల్లో ప్రతి కూడలి వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, వాటి ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. దొంగతనాల నివారణకు ప్రభుత్వం లాక్ హౌస్ మోనటరింగ్ సిస్టం(ఎల్.హెచ్.ఎం.ఎస్) యాప్‌ను రూపొందించిందని, ఈ యాప్‌ను ఇంతవరకు జిల్లాలో 3,070 మంది డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు. విలేకర్ల సమావేశంలో కొత్తకోట సీఐ కోటేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగున్నర తులాల బంగారం దొంగతనం

చోడవరం రూరల్: మండలంలోని పీఎస్.పేట గ్రామానికి చెందిన మహిళ దేవరపు మణి నాగవరం వెళ్లేందుకు గురువారంసాయంత్రం బయలుదేరింది. ఇంటి నుంచి కొత్తూరు జంక్షన్ వరకూ ఆటోలో వచ్చిన ఆమె చేతిలో ఉన్న కర్ర సంచి నుంచి పర్సు తీసి అందులోని చిల్లరను ఆటోవాలాకు ఇచ్చి, తిరిగి పర్సును సంచిలో పెట్టింది. తర్వాత కొత్తూరు జంక్షన్‌లో ఉన్న బట్టల షాపునకు వెళ్లి చీరను కొనుగోలు చేసి డబ్బులు ఇచ్చేందుకు కర్రసంచిలో ఉన్న పర్సుకోసం చూడగా కనిపించకపోవడంతో లబోదిబోమంది.

పర్సులో మూడు తులాల బంగారు మిరియాల గొలుసుతో పాటు, తులంన్నర బంగారం చైను, రూ.1500లు నగదు ఉండడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు వెంటనే స్పందించి పర్సు సంచిలో పెట్టే సమయంలో పోయిందా లేదా, ఎవరైనా కావాలని చోరీకి పాల్పడ్డారా అన్న కోణంలో విచారణ చేస్తున్నారు.

గురజాడనగర్‌లో చోరీ

అనకాపల్లి టౌన్: మండలంలోని రేబాక పంచాయతీ శివారు గురజాడనగర్‌లోని ఒక ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో బంగారు, వెండి వస్తువులతోపాటు నగదును కూడా చోరీ అయినట్టు రూరల్ పోలీసులకు గురువారం రాత్రి ఫిర్యాదు అందింది. రైల్వేలో పనిచేస్తున్న మళ్ల వరహా నాగేశ్వరరావు ఈనెల 20వ తేదీన కుటుంబ సమేతంగా తిరుపతి వెళ్లారని రూరల్ ఎస్ఐ ఎ.ఆదినారాయణరెడ్డి తెలిపారు. 21వ తేదీన ఇంటి తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించిన పక్కింట్లో నివాసం ఉంటున్న సాగిరాజు రామచంద్రరాజు విషయాన్ని తిరుపతిలో ఉన్న నాగేశ్వరరావుకు తెలియపరిచారన్నారు. నాగేశ్వరరావు కోరిక మేరకు రామచంద్రరాజు ఇంటికి మరో తాళం వేశాడన్నారు. నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు గురువారం 11 గంటల సమయంలో ఇంటికి వచ్చేసరికి ఇంట్లోని బీరువాలోని వస్తువులన్నీ చిందర వందరగా పడి ఉండడంతో రాత్రి స్టేషన్‌కు వచ్చి పోలీసులు ఫిర్యాదు చేశాడన్నారు ఈ చోరీలో రెండున్నర తులాల బంగారు వస్తువులు, పది తులాల వెండివస్తువులతోపాటు రూ.మూడు వేల నగదు చోరీ అయినట్టు ఫిర్యాదు చేసి అందిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

చోడవరం రూరల్: మండలంలోని పీఎస్‌పేట గ్రామానికి చెందిన పసుపులేటి సత్తిబాబు (38) గురువారం ఉదయం గుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి 108 వాహనంలో చోడవరం సీహెచ్‌సీకి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యానికి అనకాపల్లి ఎన్‌టీఆర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు తెలిసింది.

మరిడిమాంబ ఆలయ హుండీ అపహరణ

బుచ్చెయ్యపేట: వడ్డాదిలో కొలువైన మరిడిమాంబ అమ్మవారి హుండీని గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి, అందులో నగదును దొంగలించుకుపోయారు. గురువారం కావడంతో అమ్మవారి దర్శనానికి వెళ్లిన భక్తులు హుండీ చోరీ అయిన విషయాన్ని గుర్తించారు. గుడిలో హుండీ ఉండడంతో దేవాలయం తలుపులు పగలగొట్టి హుండీని చోరీ చేశారు.

ద్విచక్రవాహనం చోరీ

అనకాపల్లి టౌన్: స్థానిక గవరపాలెం ఆంధ్రాబ్యాంకు రోడ్డులో ఇంటి ముందు పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనం అపహరణకు గురైనట్టు గురువారం అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ సంపతిరావు విద్యాసాగర్ తెలిపారు. ఆంధ్రాబ్యాంకు వద్ద నివాసం ఉంటున్న బొడ్డేడ భాస్కర్ బుధవారం రాత్రి ఇంటి ముందు ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి ఇంట్లోకి వెళ్లాడన్నారు. గురువారం ఉదయం బయటకు వచ్చేసరికి వాహనం కనిపించకపోవడంతో ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

లారీ పైనుంచి జారి పడి యువకుడి మృతి



మృతిచెందిన కాకర సింహాచలం

అనంతగిరి: మండలంలోని చిలకలగెడ్డ పంచాయతీ జీలుగుపాడు సమీపంలో లారీ పైనుంచి జారి పడి యువకుడు మృతి చెందాడు. స్థానికులు అందించిన వివరాలిలా ఉన్నాయి. చిలకలగెడ్డ పంచాయతీ కేంద్రంలో నివాసం ఉంటున్న కాకర సింహాచలం క్వారీ లారీలో కార్మికుడుగా పనిచేస్తున్నాడు. గురువారం యథావిధిగా లారీలో పనికి వెళ్లి సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వెళుతుండగా లారీ నుంచి జారి పడి మంతి చెందాడని పోలీసులు తెలిపారు. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌టీసీ బస్సులో గంజాయి పట్టివేత



బస్సులో పట్టుకున్న గంజాయి బ్యాగులు

అనంతగిరి: ఆర్‌టీసీ బస్సులో రెండు బ్యాగుల్లో తరలిస్తున్న గంజాయిని పోలీసులు గురువారం మధ్యాహ్నం పట్టుకున్నారు. కించుమండ నుంచి విశాఖపట్నం వెళుతున్న ఇంటర్ స్టేట్ ఎక్స్‌ప్రెస్ బస్సులో గంజాయి రవాణా జరుగుతున్నదని అందిన సమాచారం మేరకు అనంతగిరిలో పోలీసులు సోదాలు జరుపగా రెండు గంజాయి బ్యాగులు దొరికాయి. వీటిని రవాణా చేస్తున్నది ఎవరనేదానిపై స్పష్టత లేకపోవడంతో బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.దీనిపై పోలీసులు అధికారికంగా వివరాలు వెల్లడించాల్సి ఉంది.

బైక్ ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడి మృతి



అనకాపల్లిటౌన్: అనకాపల్లి-చోడవరం రోడ్డులోని దర్జీనగర్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడని రూరల్ ఏఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. దర్జీనగర్ వద్ద 60 ఏళ్ల గుర్తు తెలియని వృద్ధుడు రోడ్డు దాటుతుండగా అనకాపల్లి నుంచి చోడవరం వైపు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. వాహనచోదకునికి గాయాలయ్యాయని, అతని వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వర్షానందం


చోడవరంలో భారీ వర్షం...

(న్యూస్‌నెట్‌వర్క్‌-అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, పాడేరు)

ఉపరితల ఆవర్తనంతో గురువారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జిల్లాలో చోడవరం, మాడుగుల, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, పాడేరు, అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో కొన్నిచోట్ల మోస్తరుగా, పలుచోట్ల భారీ వర్షం కురిసింది. చోడవరంలో మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎండ తీక్షణంగా కాసింది. మూడున్నర గంటలకు వాతావరణం పూర్తిగా మారిపోయింది. నాలుగు గంటలకు ప్రారంభమైన వర్షం ఏకధాటిగా ఐదున్నర గంటల వరకు పడింది. రహదారులన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలైన ఆంధ్రాబ్యాంకు, రైతు బజారు పరిసరాలు ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలో మోకాలిలోతు నీరు నిలిచింది. డ్రైనేజీల్లో నీరు కూడా రోడ్డుపైకి రావడంతో పరిస్థితి అధ్వానంగా మారింది. కొన్నిచోట్ల ఇళ్లల్లోకి నీరు చేరింది. చీడికాడ, బుచ్చెయ్యపేట, మాడుగుల, రావికమతం, దేవరాపల్లి, కె.కోటపాడు మండలాల్లో కూడా భారీ వర్షం పడింది. కొద్ది రోజుల నుంచి తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో బుధవారం నుంచి వర్షాలు పడుతుండడంతో అన్నదాతల్లో ఖరీఫ్ సాగుపై ఆశలు చిగురించాయి.నర్సీపట్నంలో గురువారం సాయంత్రం గంటపాటు భారీ వర్షం కురిసింది. మెయిన్‌రోడ్డుతోపాటు పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వినాయక చవితి పూజా సామగ్రి, విగ్రహాల అమ్మకందారులు ఇబ్బంది పడ్డారు. మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ మండలాల్లో ఆకాశం మేఘావృతమైంది తప్ప వర్షం పెద్దగా పడలేదు.

అనకాపల్లి, ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని అనకాపల్లి, కశింకోట, మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి వర్షం పడడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గత మూడు రోజుల నుంచి వర్షాలు పడుతుండడంతో వరినాట్లు వేసుకోవడానికి పరిస్థితులు అనుకూలించాయని రైతులు అంటున్నారు. ఖరీఫ్ పంటలకు ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. అయితే వినాయకచవితి పండగ ముందు రోజు భారీ వర్షం కురవడంతో వినాయక ప్రతిమలు, పూజా సామగ్రి తడిచిపోయి చిరు వ్యాపారులు బాగా నష్టపోయారు.

పాడేరు డివిజన్‌లోని పలు మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. పాడేరులో సాయంత్రం ఐదు గంటల తర్వాత కొద్దిపాటి జల్లులు పడ్డాయి. అనంతగిరి మండలంలో మధ్యాహ్నం, చింతపల్లిలో సాయంత్రం భారీ వర్షం పడింది. హుకుంపేటలో ఒక మోస్తారుగా, డుంబ్రిగుడ, అరకులోయ, పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, జీకేవీధి, కొయ్యూరు మండలాల్లో జల్లులు పడ్డాయి.


చోడవరం: రెల్లివీధిలో ఇళ్ల మధ్య నిలిచిన వర్షపు నీరు


పాడేరు అంబేడ్కర్ కూడలిలో వాన పడుతున్న దృశ్యం


చోడవరం: జలమయమైన షిర్డీసాయి ఆలయ ప్రాంగణం

నర్సీపట్నం మెయిన్ రోడ్డు జలసంద్రం


కొద్దిపాటి వర్షం పడినా... నర్సీపట్నం మెయిన్ పరిస్థితి ఇంతే!

నర్సీపట్నం, ఆగస్టు 24: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నర్సీపట్నం టౌన్‌లోని మెయిన్ రోడ్డు కొద్దిపాటి వర్షానికే జలమయం అవుతున్నది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి, చెరువును తలపిస్తున్నది. అబీద్ సెంటర్ నుంచి పాల్‌ఘాట్ సెంటర్ వరకు మెయిన్‌రోడ్డులో మోకాళ్ల లోతు నీరు నిలిచిపోయింది. వర్షపు నీటితో మురుగునీరు కలిసిపోయి, రహదారులపై ప్రవహిస్తున్నది. దీంతో రోడ్లన్నీ చెత్తాచెదారం, బురదతో అధ్వానంగా మారుతుండడంతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయినప్పటికీ మురుగునీటి పారుదల వ్యవస్థ పరిస్థితిలో ఎటువంటి మార్పులేదని జనం అంటున్నారు. రోడ్డు పక్కనున్న డ్రైనేజీ కాలువలను దుకాణదారులు ఆక్రమించడం, చెత్తాచెదారం వేస్తుండడంతో అవి పూర్తిగా మూసుకుపోయాయి. ఎప్పుడూ వర్షం పడినా ఇదే పరిస్థితి నెలకొంటున్నది.

నదులకు జలకళ

తాండవ, వరహా, సర్పాల్లో పెరిగిన నీటి ప్రవాహం
గ్రోయిన్స్, ఆనకట్టల వద్ద పుష్కలంగా నీరు
ముమ్మరంగా వరినాట్లు.... రైతుల్లో ఆనందం


పాయకరావుపేట: భూమి ఆనకట్ట వద్ద తాండవ నది ప్రవాహం


కోటవురట్ల: గొట్టివాడ వద్ద వరహా నది ప్రవాహం

పాయకరావుపేట, మాకవరపాలెం, కోటవురట్ల, ఆగస్టు 24: కొద్ది రోజుల నుంచి ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండడంతో తాండవ, సర్పా, వరహా నదులు నీటి ప్రవాహంతో కళకళలాడతున్నాయి. పాయకరావుపేట వద్ద తాండవ నదిపై ఉన్న ఆనకట్టలు ఎర్రనీటితో కొత్త రూపు సంతరించుకున్నాయి. నెల రోజుల నుంచి సరైన వర్షాలు లేక తాండవ నది వెలవెలబోయింది. ఈ నేపథ్యంలో మూడు నాలుగు రోజుల నుంచి తాండవ నది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతుండడంతో నీటిప్రవాహం పెరిగింది. భూమి, ముతా ఆనకట్టల వద్ద నీరు సమృద్ధిగా చేరింది. ఆయా పంట కాలువలకు నీటిని విడుదల చేస్తుండడంతో వరినాట్లు జోరుగా సాగుతున్నాయి.

ఎగువ ప్రాంతాల్లో బుధవారం భారీ వర్షాలు పడడంతో మాకవరపాలెం మండలంలోని సర్పా నదిలో నీటి ప్రవాహం బాగా పెరిగింది. గ్రోయిన్లు, ఆనకట్టల నుంచి కాలువలక నీటిని విడుదల చేస్తున్నారు. వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నారు.

గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలో సర్పా, వరహా నదుల్లో నీటి ప్రవాహం బాగా పెరిగింది. గట్లకు అనుకొని వరద నీరు పరవళ్లు తొక్కుతున్నది. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ పంటలకు జీవం పోశాయి. తంగేడు, జల్లూరు, యండపల్లి, కోటవురట్ల, గవరపేట, రాజుపేట కైలాసపట్నం గ్రామాల్లో వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. పత్తి, జొన్న, చెరకు, వేరుశనగ పంటలకు ఈ వర్షం ఎంతో మేలు చేసిందని అంటున్నారు.


మాకవరపాలెం మండలం వద్ద సర్పా నదిలో పెరిగిన నీటి ప్రవాహం

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు


సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్టి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

1) డి	7) ఎ	13) బి	20) డి	27) ఎ	34) సి
2) సి	8) బి	14) సి	21) బి	28) సి	35) సి
3) బి	9) ఎ	15) బి	22) ఎ	29) బి	36) డి
4) సి	10) బి	16) ఎ	23) డి	30) సి	37) డి
5) బి	11) ఎ	17) బి	24) సి	31) సి	38) సి
6) ఎ	12) సి	18) డి	25) సి	32) డి	39) ఎ
		19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

మరో కాణిపాకం

చోడవరం స్వయంభూ ఆలయం

- నిత్యపూజలందుకుంటున్న కార్యసిద్ధి వినాయకుడు
- నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు



స్వయంభూ విఘ్నేశ్వరుడు



చోడవరంలో స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం

చోడవరం టౌన్ : పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం మరో కాణిపాకంగా దినదినాభివృద్ధి చెందుతోంది. సుమారు 200 ఏళ్లకు పైగా నిత్య ధూప, దీప నైవేద్యాలతో పూజలందుకుంటూ భక్తులకు అభయ ప్రదానం చేస్తున్నాడు ఇక్కడి కార్యసిద్ధ వినాయకుడు. రాష్ట్రంలో స్వయంభూ విఘ్నేశ్వరుడిగా వెలిసిన అతి ముఖ్యమైన రెండు క్షేత్రాలలో చిత్తూరు జిల్లా కాణిపాకం విఘ్నేశ్వరస్వామి ఆలయం ఒకటి కాగా, విశాఖ జిల్లా, చోడవరం పట్టణంలో ఆలయం రెండోదిగా చెప్పుకుంటారు. దీంతో ఇక్కడి స్వామి వారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల భక్తులతో పాటు, జిల్లా నలుమూలలు, ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు నిత్యం స్వామివారిని దర్శించుకుంటున్నారు.

ఆలయ విశిష్ట చరిత్ర

పట్టణంలో స్వయంభువుగా వెలసిన విఘ్నేశ్వరస్వామిని పూర్వ కాలంలో స్థానికంగా ఉన్న గంగా గౌరీశ్వరస్వామి వారి ఆలయంలో ప్రతిష్ఠించేందుకు స్వామివారి విగ్రహం చుట్టూ తవ్వడం ఆరంభించారు. ఎంత తవ్వనా స్వామి వారి తొండం చివర కనిపించలేదని, ఇలా తొండం చివరిభాగం కోసం తవ్విన ప్రాంతాన్ని పూర్వీకులు ఏనుగు బోదె అని పిలిచే వారని, ఆ బోదెనే ప్రస్తుతం పాత చెరువుగా పిలుస్తున్నారని పెద్దలు చెబుతుంటారు. ప్రస్తుతం స్వామి వారి తొండం భూమిలోనే ఉన్నదని భక్తుల నమ్మకం. అత్యంత మహిమాన్వితుడైన ఈ స్వామి వారిని దర్శించిన చేపట్టిన ప్రతి ప్రయత్నం విజయవంతమవుతుందని, అందుకే ఇక్కడి స్వామి వారిని కార్యసిద్ధి విఘ్నేశ్వరుడుగా భక్తులు పిలుచుకుంటారు. 1956 నుంచి ఇక్కడి స్వామి వారికి నిత్య ఆరాధనలు, నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుండగా, 1975లో ధర్మకర్త మండలికి అనుబంధంగా బ్రాలగణపతి సంఘం వారి ఆధ్వర్యంలో ఆలయ పునరుద్ధరణ చేపట్టి భక్తులకు కావలసిన సౌకర్యాలు కల్పించడంతో పాటు నవరాత్రి పర్వదిన ఉత్సవాలు, ప్రతినెలా శుద్ధ, బహుళ చవితి రోజున సామూహిక లక్ష్మీ గణపతి హోమం, ప్రతి నెలా ఒకటవ ఆదివారం అన్న సమారాధన... ఇలా దేవాలయంలో స్మార్తాగమరీత్యా ఉత్సవ కార్యక్రమాలు చేపడుతున్నారు. విఘ్నేశ్వరాలయం మరో కాణిపాకంగా ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతోంది.

చరిత్రకు సాక్ష్యం ఒడ్డిమెట్ట ఆలయం

కొండపై పుట్టలో వెలసిన గణనాథుడు

- లక్ష్మీగణపతికి ప్రత్యేక పూజలు
- నేటి నుంచి ఉత్సవాలు
- పకడ్బందీ ఏర్పాట్లు



విష్ణునామాలను పోలిన రావి చెట్టు

ఒడ్డిమెట్ట లక్ష్మీగణపతి ఆలయానికి వందేళ్ల చరిత్ర ఉంది. వినాయక చవిత రోజున స్వామిని దర్శించుకోవడానికి జిల్లా ప్రజలతోపాటు తూర్పుగోదావరి జిల్లా నుంచి కూడా భక్తులు వస్తుంటారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న నవరాత్రి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేశారు. చవితి రోజు స్వామిని దర్శించుకుంటే కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.



నక్కపల్లి : మండలంలోని ఒడ్డిమెట్ట లక్ష్మీగణపతి ఆలయం చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తుంది. వినాయక చవితి నుంచి తొమ్మిది రోజల పాటు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని వినాయక చవితి రోజున జిల్లా ప్రజలతోపాటు తూర్పు గోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. సుమారు వందేళ్ల కిందట ఇక్కడ కొండపై ఉన్న ఒక పుట్టలో భారీ విగ్రహం బయటపడింది. ఈ పుట్టను కూలీలు దర్శించుకునేవారు. ఒక భక్తుడికి కలలో స్వామివారు కనిపించి తాను ఇక్కడ కొలువై వున్నానని, ఆలయం కట్టించాలని చెప్పినట్లు ఓ కథనం ప్రాచుర్యంలో ఉంది. ఆ భక్తుడు చెప్పడంతో పాయకరావుపేట మండలం గుంటపల్లికి చెందిన గెడ్డం కుటుంబీకులు పుట్టలో నుంచి స్వామి వారిని తీసి ప్రతిష్ఠించినట్లు గ్రామానికి చెందిన వృద్ధులు చెబుతున్నారు. ఒడ్డిమెట్ట వినాయకుడి ఆలయానికి క్షేత్రపాలకుడిగా ఆంజనేయస్వామి ఆలయం ఉంది. ఇక్కడే శివాలయం, నవగ్రహ ఆలయాలు ఉన్నాయి. ఆలయ ఆవరణలో ఉన్న రావి చెట్టు ఎంతగానో ఆకర్షిస్తోంది. రావి చెట్టును చాలా మంది విష్ణుస్వరూపంగా భావిస్తారు. ఆలయంలో ఉన్న వారి చెట్టు విష్ణునామాలను పోలినట్టు మూడు శాఖలుగా విస్తరించింది. దీంతో ఈ ఆలయానికి వచ్చే భక్తులు రావిచెట్టునే విష్ణుస్వరూపంగా భావించి పూజలు చేస్తుంటారు. వినాయక చవితి రోజు ఒడ్డిమెట్ట వినాయకుడిని దర్శించుకుంటే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఇటీవల కాలంలో ఈ ఆలయంలోనూ



ఒడ్డిమెట్ట లక్ష్మీగణపతి ఆలయం



కొండపైకి వెళ్లే మెట్లదారి

తుని, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం పరిసర ప్రాంతాల ప్రజలు తమ పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ప్రశాంత వాతావరణం మధ్య కొండపై ఈ ఆలయం వుంటుంది. అందుకే దీనిని కైలాసగిరిగా భక్తులు పిలుస్తుంటారు. ఒడ్డిమెట్ట లక్ష్మీగణపతి ఆలయంలో చవితి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ ఆలయం దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధీనంలో వుంది. ఏటా వినాయక చవితి రోజున తూర్పుగోదావరి, విశాఖ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు ఈ ఆలయానికి తరలిస్తారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయి. ఆలయ శిఖరాలు, పరిసర ప్రాంతాల్లో రంగులు వేశారు. ఆలయానికి చేరుకునే కైలాసగిరి మెట్లమార్గాన్ని కూడా శుభ్రం చేశారు. ఆలయ గర్భగుడిలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు జరుగుతాయని అర్చకులు గోపాలాచార్యులు చెప్పారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ రుద్రశేఖర్ పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు నక్కపల్లి ఎస్ఐ సింహాచలం చెప్పారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో ప్రసాదాల అమ్మకాలు కూడా వుంటాయని ఆలయ అధికారులు తెలిపారు.

నేటి నుంచి ఐటీఐ దరఖాస్తుల విక్రయం

● సమర్పణకు 28 వరకు గడువు ● 30, 31న మూడో విడత కౌన్సెలింగ్

విశాఖపట్నం : జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ ఐటీఐల్లో మూడో విడత కౌన్సెలింగ్‌లో భర్తీకాని సీట్లకు శుక్రవారం కంచరపాలెంలోని ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తుల విక్రయం ప్రారంభిస్తున్నామని ఐటీఐల జిల్లా కన్వీనర్ ఆర్‌వీ రమణ పేర్కొన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈ నెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు ఏ ఐటీఐలో చేరదలచుకున్నారో అక్కడ అందజేయాలని సూచించారు. ఈనెల 30న అన్ని ప్రభుత్వ ఐటీఐల్లో ఖాళీలకు, 31 ప్రైవేటు ఐటీఐల్లో ఖాళీలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు నేరుగా కౌన్సెలింగ్ కేంద్రాలకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

అభ్యర్థుల అసంతృప్తి

ఐటీఐల్లో మూడో విడత కౌన్సెలింగ్‌కు విడుదల చేసిన నోటిఫికేషన్‌పై దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తుల విక్రయం, స్వీకరణకు కేవలం మూడు రోజులే వ్యవధి ఇచ్చారని, ఈ మూడు రోజుల్లో వినాయక చవితి, ఆదివారం ఉండడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పునరాలోచించి గడువు పెంచితే పలువురికి ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.92.69 లక్షలు

సింహాచలం : వరాహ లక్ష్మీనృసింహస్వామికి భక్తులు హుండీల్లో కానుకల రూపంలో సమర్పించిన ఆదాయం సుమారు రూ.92.69 లక్షలు సమకూరింది. అప్పన్న ఆలయ కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ పర్యవేక్షణలో గురువారం ఉదయం హుండీల లెక్కింపు చేపట్టారు. భక్తులు సమర్పించిన మొక్కుబడుల ద్వారా రూ.92,69,475లు నగదు లభించగా, 124 గ్రాముల స్వర్ణం, 8.2 కిలోల రజత ఆభరణాలు, మరికొన్ని విదేశీ కరెన్సీ అప్పన్న ఖజానాకు జమయ్యాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కార్యనిర్వాహణాధికారులు ఎంవీ కృష్ణమాచార్యులు, ఆర్వీవీఎస్ ప్రసాద్, సత్యవతీదేవి, పలు విభాగాల పర్యవేక్షణాధికారులు, శ్రీహరి సేవా సత్సంగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7 **శనివారం**

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థిక పరిస్థితులను సమీక్షించుకుంటారు. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలకు అనుకూలం. క్లెయిములు మంజూరవుతాయి. యోగధ్యానాలపై దృష్టి పెడతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. బదిలీలు, సీట్ల మార్పిడి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. హోటల్, క్యాటరింగ్, ఔషధ రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వాయిదాపడుతున్న ఆర్థిక వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇల్లు మార్పు, స్థలసేకరణకు నిధులు సర్దుబాటవుతాయి. గృహరుణాలు మంజూరుకు, వాయిదాల చెల్లింపులకు అనుకూలం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. సోదరీసోదరుల విషయాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూలం. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. మొండి బకాయిలు వసూలవుతాయి. గతంలో మీరు చేసిన కృషికి ఫలితం అందుకుంటారు. ఫొటోగ్రఫీ, గ్రానైట్, మత్స్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన వ్యవహారాల్లో స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. యూనియన్లు, సహకార సంఘాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పూర్వానుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తిపరమైన చర్చలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. బ్యాంకులు ఆర్థిక సంస్థల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నవ వధువు మృతి

పెళ్లింట పెను విషాదం



భర్తతో నవ వధువు అశ్విని

నక్కపల్లి, ఆగస్టు 24: మూడు ముళ్లు పడి మూడు నెలలు కాకమునుపే నవవధువును మృత్యువు అనారోగ్యం రూపంలో కబళించింది. నక్కపల్లి మండలం డొంకాడ గ్రామంలో చోటుచేసుకున్న ఈ విషాదానికి సంబంధించిన వివరాలిలా వున్నాయి. నక్కపల్లి మండలం డొంకాడ గ్రామానికి చెందిన పాలూరి అశ్వినికి (20) ఈ ఏడాది జూన్ 13న పాల్తేరుకు చెందిన విశ్వనాథుల నానాజీతో వివాహం జరిగింది. శ్రావణమాసంలో అత్తవారింటికి వెళ్లిన అశ్విని పది రోజుల కిందటే మళ్లీ పుట్టింటికి వచ్చింది. తమ అత్తింటివారు, భర్త ఎంతో బాగా చూసుకుంటున్నారని చెప్పడంతో తల్లిదండ్రులు అమలావతి, నాగేశ్వరరావు ఎంతో సంబరపడ్డారు. పది రోజుల కిందట అశ్వినికి నాలుక, శరీరంపై చిన్నచిన్న మచ్చలు వచ్చాయి. కుటుంబసభ్యులు, బంధువులంతా చికెన్‌ఫాక్స్ (అమ్మవారు) అనుకున్నారు. ఆ తరువాత జ్వరం, తలనొప్పి తీవ్రం కావడంతో మంగళవారం తునిలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అశ్వినికి మలేరియా జ్వరం సోకిందని, శరీరంలో ప్లేట్‌లెట్స్ తగ్గిపోయిందని విశాఖ తీసుకువెళ్లాలని వైద్యులు సూచించారు. వెంటనే కుటుంబసభ్యులు విశాఖలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే శరీరంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో పాటు, తలలో రక్తం గడ్డకట్టిందని, ఆమె శరీరం వైద్యానికి సహకరించడం లేదని వైద్యులు చెప్పారు. బుధవారం ఉదయం చికిత్స పొందుతూనే అశ్విని మరణించింది. దీంతో ఆ ఇంట పెను విషాదం అలముకుంది. ఇరవై ఏళ్లకే తమ గారాలపట్టికి నూరేళ్లు నిండిపోయాయంటూ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. తమ ఇంట ఆనందాన్ని చూసి ఓర్వలేకే మృత్యువు తమ కుమార్తెను తీసుకుపోయి తీరని కడుపుకోతను మిగిల్చిందని గుండెలవిసేలా రోదిస్తున్నారు. డొంకాడ గ్రామంలో నవ వధువు ఆకస్మిక మరణం తీవ్ర విషాదాన్ని నింపింది.

పాడేరు నుంచి భద్రాచలానికి కొత్త సర్వీస్ ప్రారంభం



భద్రాచలానికి వేసిన బస్సు ఇదే..

సీలేరు: ఆర్టీసీ అధికారులు పాడేరు నుంచి భద్రాచలానికి గురువారం నుంచి కొత్త సర్వీస్‌ను ప్రారంభించారు. పాడేరు డిపోకు చెందిన ఈ బస్సు ఉదయం 10 గంటలకు పాడేరులో బయలుదేరి జి.మాడుగుల, అన్నవరం, లోతుగెడ్డ జంక్షన్, చింతపల్లి, గూడెంకొత్తవీధి, సీలేరు, డొంకరాయి, మోతుగూడెం, చింతూరు మీదుగా రాత్రి 8.30 గంటలకు భద్రాచలం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో తెల్లవారుజామున 4.30 గంటలకు భద్రాచలంలో బయలుదేరి మధ్యాహ్నం రెండు గంటలకు పాడేరు చేరుతుంది. మన్యం ప్రజలు భద్రాచలం వెళ్లడానికి ఈ సర్వీస్ ఎంతో దోహదపడుతుందని, ప్రస్తుత వేళలు ప్రయాణికులకు అనుకూలంగా లేకపోతే మార్పులు చేస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.35
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.50
వంకాయలు(తెల్లవి)	రూ.30
వంకాయలు(నల్లవి)	రూ.30
బీరకాయలు	రూ.30
బెండకాయలు	రూ.30
దొండకాయలు	రూ.30
క్యారెట్	రూ.45
క్యాబేజీ	రూ.25
బీన్స్	రూ.60
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.15
కొబ్బరికాయ(పెద్దది)	రూ.20
బీట్‌రూట్	రూ.40
మిర్చి	రూ.50
చిక్కుడు	రూ.--
గోరుచిక్కుడు	రూ.30
బరబాటీ	రూ.40
అల్లం	రూ.50
చేమదుంపలు	రూ.40
దోసకాయ	రూ.30
కాకరకాయలు	రూ.40
ఆనపకాయ(చిన్నది)	రూ.15
ఆనపకాయ(పెద్దది)	రూ.20
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పు దినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.65
మినపపప్పు	రూ.70
శనగ పప్పు	రూ.75
పంచదార	రూ.44
ఇడ్లీనూక	రూ.30
గోధుమ రవ్వ	రూ.34
చింతపండు	రూ.100
మైదా	రూ.28

నూనె ధరలు (లీటర్)

పామోలిన్	రూ.62
సన్‌ఫ్లవర్	రూ.82
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	3590	4270
రెండో రకం	3235	3900
మూడో రకం	3045	3180

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6, 7 **శుక్రవారం**

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు, సమావే శాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



వినాయక చవితి శుభాకాంక్షలు



టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.

మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.





మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.

మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.





ఔనా!

ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.

తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచ ముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి






తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500 : అక్టోబరు 23 నుంచి డిసెంబరు 23 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబరు 23 నుంచి డిసెంబరు 23 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబరు 23 నుంచి డిసెంబరు 23 వరకు ఉన్నాయి
రూ.300 దర్శనం: సెప్టెంబరు 6 నుంచి నవంబరు 30 వరకు ఉన్నాయి (మధ్యలో సెప్టెంబరు 19,23,27,28, 29,30, అక్టోబరు1,7,14 తప్ప)
ఆర్జిత సేవలు : అక్టోబరు 25 వ తేదీ ఉన్నాయి

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965

ఆర్టీసీ సమాచారం



APSRTC

అనకాపల్లి ఎంక్వైరీ	77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ	94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం)	73829 06333

మన్యం సిగలో సిత్రాలు



పాడేరు పట్టణంలోని ఇళ్ల మధ్యలో పచ్చని పొలాలు



గొందూరు కాలనీ వైపు..



హుకుంపేట మండలం పనసబంద సమీపంలో...

నీలి మేఘాలు.. గాలి కెరటాలు.. ఎత్తయిన కొండలు.. ఆ కింద పచ్చని లేలేత వరి ఆకుల సవ్వడులు.. వెరసి విశాఖ మన్యం అందానికి అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ సుందర దృశ్యాలు పర్యాటకుల మదిని పులకింపజేస్తున్నాయి. వరి నాట్లు పూర్తి కావడం, ఇటీవల కాలంలో వర్షాలు కురుస్తుండడంతో ప్రతి మొక్కా.. ప్రతి మోడూ.. చిగురు తొడిగాయి. ఒక్క ముక్కలో చెప్పాలంటే పాడేరు పట్టణాన్ని ఆనుకుని ఉన్న వరి పొలాలు, అక్కడక్కడ భవనాలతో ఈ ప్రాంతం ఊటీని తలపిస్తోంది.
- పాడేరు



చెట్టుమోడుకు ఆకర్షణీయంగా అల్లుకున్న కాకర పాదు

నిన్న మోడు.. నేడు అందం చూడు..

అరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే మార్గంలో ఓ చెట్టు మోడు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కొన్నాళ్లుగా ఎండిపోయిన చెట్టు మోడుకు కాకర పాదు తీగలు అల్లుకున్నాయి. ఫలితంగా ఇప్పుడు ఓ పచ్చని నిలువెత్తు చెట్టును తలపిస్తోంది. అటుగా వెళ్లేవారంతా దీనిని ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు. - అరకు రూరల్

- ఎటు చూసినా చవితి సందడి
- కిటకిటలాడిన మార్కెట్లు
- భారీగా పెరిగిన పూలు, పండ్ల ధరలు
- విగ్రహాలదీ అదే పరిస్థితి

ఏకదంతుని పూజకు వేళాయె

అనకాపల్లి టౌన్/ ఎలమంచిలి/ చోడవరం/నర్సీపట్నం/ పాడేరు : విశాఖ జిల్లాగురువారం నుంచే వినాయక చవితి శోభను సంతరించుకుంది. శుక్రవారం ఆదిదేవుని పండగ కావడంతో ఎటు చూసినా సందడి వాతావరణమే నెలకొంది. పూజకు అవసరమైన సామగ్రి కొనుగోలుకు జనం మార్కెట్లకు తరలి రావడంతో కిటకిటలాడాయి. ప్రధాన పట్టణాల్లో రద్దీ వాతావరణం ఏర్పడింది. ఉదయం నుంచి ఒక మోస్తరుగా జనం ఉన్నా సాయంత్రానికి రెట్టింపయ్యారు. అనకాపల్లి పట్టణంలోని నెహ్రూ చౌక్, ఎన్టీఆర్ జంక్షన్, మెయిన్‌రోడ్డు, చిననాలుగు రోడ్ల జంక్షన్, పెరుగుబజారు జంక్షన్, చింతావారి వీధి, రింగ్‌రోడ్డు, గవరపాలెం మినీ రైతు బజారు ప్రాంతాలు రద్దీగా మారాయి. చోడవరం పట్టణంలోని పలు జంక్షన్లు, నర్సీపట్నంలోని బలిఘట్టం, పెదబొడ్డేపల్లి, అబీద్ సెంటర్, అలాగే ఎలమంచి పట్టణంలోని మార్కెట్, పాడేరు పట్టణంలోని మార్కెట్లు కిటకిటలాడాయి. రంగులతో తీర్చిదిద్దిన వినాయకుని విగ్రహాలను ఇళ్లలో పూజించేందుకు రూ.50 నుంచి 300 వరకు సైజును బట్టి విక్రయించారు. యాపిల్, బత్తాయి, దానిమ్మ, ద్రాక్ష సీతాఫలం తదితరాల ధరలకు రెక్కలొచ్చాయి. పూల విషయంలో మరి చెప్పనక్కర్లేదు. చామంతి పూలు రెండు రోజుల క్రితం వరకు కిలో రూ.300 ఉండగా, గురువారం రూ.550కి అనకాపల్లి వంటి పట్టణల్లో విక్రయించారు. మిగిలిన పూల ధరదీ అదే పరిస్థితి. పట్టణ ప్రాంతాల్లో కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో రావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. పోలీసులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు క్లియర్ చేశారు.



చోడవరం పట్టణంలో..



కిటకిటలాడుతున్న నర్సీపట్నంలోని అబీద్ సెంటర్‌లో..



పాడేరు పట్టణంలో పూజా సామగ్రి కొనుగోలు



రద్దీగా మారిన ఎలమంచిలి మార్కెట్



అనకాపల్లి పట్టణంలో...

అక్షర మణిహారం





పదేళ్ల బాలికను ఏడు పదుల వయసున్న వృద్ధునికిచ్చి పెళ్లి చేయడం అప్పుడు తప్పుకాదు. ఆడపిల్ల ఉంటే ఆదాయ మార్గంగా భావించే ఆ రోజుల్లో బిడ్డ భవిష్యత్తు కంటే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనుకునే చాందసవాదుల కాలమది. ఊహతెలిసే సరికే భర్త కాలం చేస్తే జీవితాంతం వైధవ్యమనే నరక కూపంలో మగ్గిపోవాలని తెలిసినా, కూతురి జీవితం బుగ్గిపాలవుతుందని అర్థమైనా కళ్లు, చెవులు మూసుకుని 'సంప్రదాయం' ముసుగులో చాందసవాదులు పాటించే అరాచకత్వాన్ని 'అక్షరాయుధం'తో పటాపంచలు చేసిన 'కలం'యోధుడు గురజాడ అప్పారావు. ఆయన విరచిత 'కన్యాశుల్కం' సాహితీ అమ్ములపొదిలో అద్భుత ఆయుధం. బాల్యవివాహమనే దుష్టసంప్రదాయంపై గురజాడ వింటినెక్కుపెట్టి విడిచిపెట్టిన 'కన్యాశుల్కం' బాణం ఇప్పటికీ జనసామాన్యాన్ని వెంటాడుతూ అప్రమత్తం చేస్తుండడం విశేషం.

- వాడిపోని నాటక సుమం... కన్యాశుల్కం
- సామాజిక రుగ్మతపై సాహితీకారుని ఆయుధం
- జనసామాన్యం మనసు చూరగొన్న రచన
- 125 ఏళ్లు దాటినా వన్నెతగ్గని వైనం
- నేటికీ ఎక్కడో ఒకచోట తారసపడే పాత్రలు
- రేపటి నుంచి ఉత్సవాలు

విశాఖపట్నం, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : సాహిత్యం అంటే చందస్సు...కఠిన పదబంధనంతో మేధావి వర్గానికి మాత్రమే అర్థమయ్యే గ్రాంధికం అని భావించే రోజుల్లో సంప్రదాయ సంకెళ్లను తెంచి, చాందసవాద పోకడలను ఎదిరించి వ్యావహారిక భాషలో రచనల ద్వారా సాహితీలోకాన్ని ఆకర్షించిన వ్యక్తి గురజాడ అప్పారావు. తన రచనల ద్వారా సమాజంలోని పోకడలను ఆవిష్కరించిన ఘనాపాటి. ఆయన సృష్టించిన సాహితీ సుమాలు నేటికీ చెక్కు చెదరలేదంటే లభించిన ప్రజాదరణకు కొలమానం లేదనే చెప్పాలి. ఏ కొద్దిమంది సాహితీ వేత్తలకో సాధ్యమయ్యే గొప్ప విషయం ఇది. గురజాడ చరిత్రలో నిలిచిపోయే యుగపురుషుడు. వందేళ్ల తర్వాత దేశ భవిష్యత్తును, కాలమాన పరిస్థితులను ఆనాడే కళ్లకు కట్టినట్లు అంచనా వేసిన సాహితీ మేధావి. మహిళ వంటింటికే పరిమితం కాదని, ఆమెలో దేశభవిష్యత్తును లిఖించగలిగే శక్తి ఉన్నదని నిరూపించిన వ్యక్తి. స్త్రీ పాత్ర ఔన్నత్యాన్ని పెంపొందించిన ఆయన మానవతా విలువలకు అంతే ప్రాధాన్యం ఇచ్చారు. చదువు, ఆస్తిహక్కు, భర్త నుంచి విడిపోయే హక్కు మహిళలకు ఉండాలని ఆనాడే సూచించిన స్త్రీ పక్షపాతి. జీవించింది ఐదు దశాబ్దాలే అయినా ఐదు తరాలకు దిశానిర్దేశం చేసే రచనలు సమాజానికి అందించిన గురజాడ విశాఖ జిల్లా యలమంచిలి సమీపంలోని సర్వసిద్ధి రాయవరంలో మేనమామ ఇంట్లో జన్మించారు. ఆయన రచనల్లో 'కన్యాశుల్కం' యావత్ సాహితీ ప్రపంచాన్ని, సమాజాన్ని కదిలించింది. ఆలోచింపజేసింది, లోతుల్ని తొంగిచూసేలా చేసింది. స్త్రీ విద్య ప్రాధాన్యం, సాంఘికంగా వారు ప్రధాన భూమిక వహిస్తారని ఆనాడే ఊహించి చెప్పగలిగారు. సంప్రదాయ కట్టుబాట్లకు తలొగ్గనవసరం లేదని, మహిళా సాధికారత వస్తుందని, మహిళలు తమ సమస్యలు తామే పరిష్కరించుకుంటారని చెప్పగలిగిన ధైర్యశాలి. గురజాడ తన కన్యాశుల్కాన్ని తొలి సారి 1892లో రాశారు. ఇందులో మధురవాణి పాత్రకు అంత ప్రాధాన్యం లేదు. కేవల వేశ్యగానే చిత్రీకరించారు. దీంతో 1902లో మలిముద్రణ సమయానికి దానిలో చాలా మార్పులు చేశారు. ఈమధ్య కాలంలో ఆయన ఎంతటి ప్రాపంచిక జ్ఞానాన్ని సాధించారనడానికి రెండింటినీ విశ్లేషిస్తే అవగతమవుతంది. మధురవాణి పాత్రను వేశ్యగానే కాకుండా విద్వాంసురాలిగా నాయకురాలిగా తీర్చిదిద్దారు. నేటి సమాజాన్ని, సమాజంలోని అవలక్షణాలని ఆవిష్కరించారు. అప్పట్లో కేవలం గ్రాంధికంలోనే చదవాల్సి వచ్చేది. అందుకే సామాన్యులు ఎక్కువగా చదువుకు దూరమయ్యేవారు. ఆ పరిస్థితిని మార్చి వ్యవహారిక భాషను తీసుకువచ్చేందుకు ఆయన ఉద్యమించారు. మద్రాస్ ప్రెసిడెన్సీకి తన అసమ్మతి పత్రం ద్వారా విద్యా రంగంలో చేయాల్సిన సంస్కరణలు సూచించారు.

మేకర్ ఆఫ్ మోడర్న్ వరల్డ్



వాడుక భాషను తీసుకొచ్చిన ఘనత ఆయనది. ప్రత్యేకంగా నాటకంలో విజయనగరం మాండలికాన్ని చూడొచ్చు. కన్యాశుల్కం అని పేరు పెట్టినా ఎన్నో అంశాల సమాహారం ఆ నాటకం. కులాన్ని ఏకిపారేశారు. అతని విజన్, సృజనాత్మకత, సామాజిక ధృక్పథం అనిర్వచనీయం. ఆయన ఆనాడు వేసిన జోకులు నేటికీ మనం వేయలేం. అతను మేకర్ ఆఫ్ మోడర్న్ వరల్డ్. **- చందు సుబ్బారావు,** రచయిత

జాతీయ చైతన్యానికి మూలం



గురజాడ జాతీయ చైతన్యానికి మూలం. ఆధునికతకు అద్దం పట్టిన ఆయన రచనలు సమాజానికి చైతన్య వారధులుగా నిలుస్తాయి. అన్ని వర్గాలకు అవసరమైన ఆలోచనలు 125 ఏళ్ల ముందే ఆయన అందించారు. తెలుగు జాతిని స్మరించుకునేలా చేశారు. వర్తమాన సాంకేతిక సంఘంలో గురజాడ ముందుచూపు ఇవాల్టి తరానికి ఆదర్శం. ఆయన చూపిన బాట శిరోధార్యం. కన్యాశుల్కాన్ని నేటికీ ఆదరిస్తున్నారంటే.. సమాజాన్ని ఎంత ప్రభావితం చేస్తున్నదో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. **- రామతీర్థ,** రచయిత



ప్రాచీనత నుంచి ఆధునిక దశకు



ఒక నాటకం శతాబ్దం తర్వాత కూడా సమాజంపై ప్రభావం చూపగలుగుతోందంటే అందులోని సాహిత్య గొప్పతనాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రాచీనత నుంచి ఆధునికతవైపు అడుగులు వేసేందుకు ఒక పెద్ద మలుపునిచ్చిన నాటకం అది. మధురవాణి పాత్ర గురజాడదే అంటారు. ఆ పాత్ర సమాజాన్ని ప్రశ్నిస్తుంది. అందులో సార్వజనీయమైన సత్యాలు వున్నాయి. **- కె.ఎన్.మల్లీశ్వరి,** రచయిత్రి

స్త్రీల కన్నీటి గాథలు తెలుసు

కన్యాశుల్కంలో స్త్రీ కన్నీటి గాథలను.. ఆయన స్త్రీ కాకపోయినా చూపిన వైనం అద్భుతం. సాహిత్యాన్ని వారధిగా చేసుకుని సమాజంలోని లోటుపాట్లు నిర్మూలించేందుకు కృషి చేశారు. పునర్వివాహం, విడాకుల హక్కు, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడమే ఆడవారి కన్నీటికి కారణమని ఎలుగెత్తారు. ఆధునిక మహిళలు దేశ చరిత్రను సృష్టిస్తారని ఆనాడే చెప్పారు. మధురవాణి పాత్ర ఆయనకున్న ప్రపంచ జ్ఞానాన్ని తెలియజేస్తుంది. **- కృష్ణాబాయి,** రచయిత్రి

ఆ పాత్రలు ఎప్పటికీ సజీవం



కన్యాశుల్కం కాలప్రాసస్త్యాన్ని తట్టుకుని 125 ఏళ్ల పాటు ప్రదర్శింపబడుతోంది. నాటకాన్ని రచించిన తీరు, అందులోని పాత్రలు కళ్లముందు కదలాడుతాయి. ఆయన భావాలు సమాజంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కనపడుతూనే వుంటాయి. ఆయన నాటకంలో పలికించిన ఎన్నో మాటలు వినపడుతూనే వుంటాయి. ఈ నాటకం తెలుగు వారి సంస్కృతిలో భాగం. నరనరాల్లో జీర్ణించుకున్న అంశం. అవి తెలుగు వారి జీన్స్‌లో కలిశాయేమో..? **- ఎల్.ఆర్.స్వామి,** రచయిత

జాతీయ ఉత్సవాలు



'కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమయింది. గురజాడ స్మారక మందిరంలో 125 ఏళ్ల గౌరవ రజత ఫలక ప్రతిష్టాపన చేపడుతున్నారు. ఈ గౌరవ దక్కిన ఏకైక వ్యక్తిగా గురజాడ. మూడు రోజులు విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో నిర్వహిస్తున్న ఈ వేడుకలకు సాహితీ లోకంతో పాటు మంత్రులు తరలివస్తున్నారు. 26న ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ప్లాటినమ్ జూబ్లీ హాలులో వేడుకలు ప్రారంభం కానున్నాయి. కన్యాశుల్కం సంక్షిప్త సంగ్రహ నాటక ప్రదర్శన ఉంటుంది. అర్థం మారకుండా సంగ్రహ కథనం ప్రదర్శిస్తారు. 20 మంది కళాకారులు పాల్గొంటారు. ఆఖరి రోజైన సోమవారం విజయనగరం గురజాడ స్మారక మందిరంలో కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయోత్సవాల గౌరవ రజత ఫలక ప్రతిష్టాపన, సావనీర్ ఆవిష్కరణ వుంటాయి. ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహిస్తున్న ఈ వేడుకలో తొలిరోజు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా 'ఆంధ్రజ్యోతి' సంపాదకుడు కె.శ్రీనివాస్ హాజరుకానున్నారు. రెండవ రోజు సాయంత్రం మొజాయిక్ సాహిత్య సంస్థ సమర్పణలో విజయనగరం కళాకారులు ఏయూ అసెంబ్లీ హాలులో నాటకాన్ని ప్రదర్శిస్తారు. సుమారు ఎనిమిదిన్న గంటల నిడివివున్న ఈ నాటకాన్ని నాలుగు గంటలకు కుదించి ప్రదర్శించనున్నారు. ఉచిత ప్రదర్శన కావడంతో భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రేక్షకులకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. విజయనగరంలో నిర్వహించే కార్యక్రమాలకు అతిథులుగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 'జెండాపై గురజాడ' కన్యాశుల్క జానపదం వంగపండు ప్రసాదరావు బృందంతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విశాఖలో గురజాడ అధ్యయన కేంద్రం ఏర్పాటు చేసే దిశగా తీర్మానం చేయనున్నారు.



విష్ణు అంశ సంభూతుడు విఘ్నేశ్వరుడు. పురాణాల ప్రకారం కూడా త్రిమూర్త్యాత్మక స్వరూపుడు గణపతి. 'శుక్లాంభరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం, ప్రసన్నవదనంధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే' అన్న శ్లోకం ప్రకారం నాలుగు భుజాలు కలిగిన విష్ణువుగా గణపతిని ఆరాధిస్తారు. 'జ్యేష్టరాజ్యం బ్రాహ్మణాం' అని గణపతిని రుగ్వేదంలో స్తుతించారు. దీని ప్రకారం సకల దేవతలలో గణపతి ప్రథముడు. తొలిపూజకు అర్హుడు. మంత్రాలకు మూలం బీజాక్షరాలు. అటువంటి బీజాక్షరాలకు కూడా అధిపతి గణపతి. ప్రణవం (ఓంకారం) అన్ని చందస్సుల్లో మొదటిది. 'ప్రణవశ్చంద్రస్వామి' అని గణపతిని స్తుతిస్తారు. అందుకే వినాయకుడిని ఆదిదేవుడని అంటారు.

ఆదిదేవుని స్మరణకు వేళాయె

- వాడవాడలా ముస్తాబైన మండపాలు
- విధాత నుంచి సామాన్యుల వరకు విఘ్నేశ్వరుడు అందరి వాడు
- ప్రణవానికి ఆకృతి గణపతి
- శివశక్త్యాకృతే వినాయకుడంటారు
- కొలిచినంతనే కోరిన కోర్కెలు తీర్చేనాథుడు
- ఏ కార్యక్రమమైనా తొలి పూజ అతనికే
- పత్రాలతో పూజలో దాగివున్న ఆరోగ్య రహస్యం

నేడు వినాయక చవితి

గం గణపతయే నమః

గరికతో పూజిస్తే మేలు

వినాయకుడిని గరికతో పూజిస్తే వేల యజ్ఞాలు, వ్రతాలు, దానాలు, తీర్థయాత్రలు చేసిన పుణ్యఫలం లభిస్తుంది. లోకకంఠకుడిగా మారిన అనిలాసురుడనే రాక్షసుడిని సంహరించేందుకు వినాయకుడు బాలగణపతి రూపం ఎత్తి అతని మింగేస్తాడు. అతన్ని మింగడం వల్ల ఒళ్లంతా మంట పుడుతుంది. ఎన్ని ఉపశమన చర్యలు చేపట్టినా ప్రయోజనం లేకపోతే చివరికి 88 వేల మంది మునులు ఒక్కొక్కరు 21 పచ్చటి గరిక పూసలు వినాయకుని శిరస్సుపై ఉంచడంతో అతని దేహం చల్లారిందట. అందుకే తనకు గరికపూసలు సమర్పించే వారికి ఎంతో పుణ్యం లభిస్తుంది విఘ్నేశ్వరుడు అన్నాడంటారు.



నక్కపల్లి/ సింహాచలం: భారత దేశంలో అన్ని ప్రాంతాల వారు అన్ని సంప్రదాయాల్లో పూజించే ఏకైక దైవం విఘ్నేశ్వరుడు. శైవం, వైష్ణవం, శాక్తేయం, జైనం, బౌద్ధ మతస్తులందరూ వినాయకునికి పూజలు చేస్తారు. అలాగే, చైనా, నేపాల్, జపాన్, టిబెట్, ఇండోనేషియా వంటి విదేశాల్లోనూ వినాయక ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం విశేషం.

ఏ కార్యక్రమానికైనా ఆదిదేవుడు వినాయకుడే.

'గణానామ్ త్వా గణపతిమ్ హవామహే,
కవీం కవనాముపమశ్రమస్తవం,
జ్యేష్ట రాజ్యం బ్రాహ్మణాం బ్రహ్మణస్పత
అనఃశృణ్వన్నూతిభిః సీతసాధనం'

...అని రుగ్వేదంలో చెప్పినట్లు తొలుత గణనాథుని అర్చించిన తర్వాత ఏ కార్యక్రమమైనా చేపడతారు. సృష్టికర్త విధాత నుంచి సామాన్య మానవుల వరకు అంతా తొలుత కొలవాల్సింది ఆయన్నే. కొలిచినంతనే సకల విఘ్నాలు హరించే విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడే. హిందువులు జరుపుకొనే పండుగల్లో విశిష్టమైనది వినాయక చవితి. ఏటా బాద్రపద మాసం శుక్లపక్ష చతుర్థి (చవితి) నాడు చిన్నాపెద్దా వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ. శుక్రవారం నుంచి వాడవాడలా గణపతి వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకునేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కొలిచినంతనే సకల విఘ్నాలు హరించే విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడే.

'ఏకదంతాయ విద్మహే వక్రతుండాయ
ధీమహీ తన్నోదంతి ప్రచోదయాత్
వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ
నిర్విఘ్నం కురమేదేవ సర్వకార్యేషు సర్వదా'

.... అన్న శ్లోకాన్ని స్మరిస్తూ వినాయక చవితి రోజున



కోరిన కోర్కెలు సిద్ధించాలని కోరుకుంటూ ఆది దేవునికి నమస్సుమాంజళి ఘటించడం ఆనవాయితీ. శివపార్వతుల తత్వరూపమే గణపతి. శరీరం శక్తిమయం, శిరస్సు శివమయం. శివుడిచ్చిన తల, గౌరీదేవి ఒసగిన తనువు కలిసి శివశక్త్యాకృతిగా గణపతిని అభివర్ణిస్తారు. సుఖ దుఃఖాలను హృదయంలో అనుభవించే తత్వమే మూషికం. దాన్ని అధిష్టించిన ఈశ్వర చైతన్యమే వినాయకుడు. త్రిగుణాలకతీతమైన తురీయ స్థితియే చతుర్థతత్వం. ఆ తత్వ స్వరూపమైన సచ్చిదానంద పరబ్రహ్మ గణపతి. అందుకే చతుర్థి గణపతి ఆవిర్భావ తిథి. గణపతితత్వం గురించి ప్రత్యేకంగా ముద్గల పురాణం, గణేశ పురాణం, స్కంద పురాణంలోని గణేష ఖండం తదితరాల్లో వివరించి ఉంది. గఫపతి ఆరాధనలో దాగిన తత్వ రహస్యాలు ఆధ్యాత్మిక కారణాలు, వేదార్థాల వల్ల గణపతి ఆరాధనను సకల శుభాల సాధనంగా విజ్ఞులు అభివర్ణిస్తారు. హిందూ సంప్రదాయంలో శుభకార్యానికి ముందు గణపతి ఆరాధన సకల శుభదాయకం అంటారు. బాలగణపతి మొదలుకుని మహాగణపతి వరకు వివిధ రూపాల్లో స్వామిని ఆరాధిస్తారు. వేదాల ప్రకారం మంత్ర గణాలకు, జీవగణాలకు అధిపతి అయిన పరమాత్మ గణపతి విద్యలకు నిధిగా గణపతిని ఆరాధిస్తారు. విద్యార్థులు అక్షర గణపతిగా హేరంబ గణపతిని పూజించి విద్యాబుద్ధులను పొందుతారు. సంగీతంలో కూడా గణపతికి ప్రముఖ స్థానం ఉంది. అందుకే కొందరు నాట్యగణపతిని పూజిస్తారు. అందుకే 'గణపతి తాళం' అని తాన్‌సేన్ ఆవిష్కరించారు. నాట్యంలో నృత్యగణపతి ఆరాధనీయుడు. ఓంకార తత్వమే ఆయన వక్రతుండమని 'వాతాపి గణపతిం భజామ్యహం' అని ముత్తుస్వామి దీక్షితులు కీర్తించారు.

విఘ్నేశ్వర పూజ ఎలా చేయాలి?

మంగళస్నానం చేసి ఇంటిలో అలంకరించుకున్న వేదికపై ధాన్యం లేదా బియ్యం రాశిపై మట్టితో చేసిన గణేశ్వర ప్రతిమను ప్రతిష్ఠించి ఆవాహనం చేయాలి. భాద్రపద మాసంలో దొరికే మాచిపత్రి, తులసి, బిల్వం మరువం, బృహతి, గరిక, ఉమ్మెత్త, రేగు, ఉత్తరేణి, మామిడి, గన్నేరు, విష్ణుక్రాంత, దానిమ్మ, దేవదారు, వావిలి, జాజి, గణకి, జమ్మి, రావి, మద్ది, జిల్లేడు వంటి 21 పత్రాలతో, వివిధ రకాల పుష్పాలతో పూజలు చేస్తారు. గరికతో ప్రత్యేకంగా అర్చిస్తే గణపతి ప్రసన్నుడవుతాడని కథనం. తినుబండారాల్లో కుడుములు, ఉండ్రాళ్లు గజాననునికి అత్యంత ప్రీతి. కనుక వాటితోపాటు మరొక 21 రకాల పిండివంటలు తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు. పండ్లలో నేరేడు, వెలగ వంటి వాటిని నివేదిస్తారు. పూజా సమయంలో వెలిగించిన అఖండ దీపారాధన మరునాటి సాయంత్రం అంటే పంచమినాటి సాయంవేళ వరకు వెలుగుతుండాలి. అప్పుడు విఘ్నేశ్వరుని విసర్జన చేసి సమీపంలోని బావి, చెరువు, నది నీటిలో నిమజ్జనం చేయాలి. కొన్ని ప్రాంతాల్లో విగ్రహాన్ని ధాన్యపు గాదెల్లో పెడతారు. కొందరు గోడల్లోని గూళ్లలో పెట్టి అద్దం వేసి మెత్తేస్తారు. ఆ విధంగా చేయడం వల్ల ధాన్యం అక్షయం అవుతుందని, అపుత్రులు పుత్రవ్రతులవుతారని వారి విశ్వాసం.

పత్రాల్లో దాగిన ఆరోగ్య రహస్యం

వినాయక వ్రతంలో వాడే వివిధ రకాల ప్రతుల్లో అనేక రకాల ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని విజ్ఞాన శాస్త్రం కూడా చెబుతోంది. మాచీ పత్రం కంటి రోగాలను నయం చేస్తుంది. కంటికి చలవ చేస్తుంది. బృహతీపత్రం శ్వాసకోశ వ్యాధులను తగ్గిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది. బిల్వ (మారేడు) పత్రంలో రక్తపోటును నివారించే శక్తి ఉంది. దూర్వాయుగ్మం (గరిక) మూత్ర సంబంధిత వ్యాధులను దూరం చేస్తుంది. చర్మవ్యాధులు రాకుండా కాపాడుతుంది. దుత్తూర (ఉమ్మెత్త) పత్రానికి విషాన్ని హరించే గుణం ఉంది. బదరీ (రేగు)పత్రం తినడం వల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. పొట్టపెరగదు. అపామార్గ (ఉత్తరేణి) పత్రం దంతధావనానికి మేలైన మొక్క. ఉత్తరేణి ఆకులు కూడా విషాన్ని విరిచేస్తాయి. తులసీపత్రం కఫ రోగ నివారిణి. చర్మవ్యాధుల నివారిణిగా ఉపయోగపడు తుంది.

కరవీర (ఎర్రగన్నేరు) పత్రం ఆకులను కుంకుడు కాయలతో కలిపి తలంటుకుంటే పేలు పోతాయి. జుట్టు పెరుగుతుంది. చూత పత్రానికి (మామిడి) కంఠ దోషాలను కడిగే గుణం ఉంది. మూత్ర సంబంధ వ్యాధులను తొలగిస్తుంది. దాడిమీ (దానిమ్మ) పత్రం చిగురులు నమిలితే నోటి పూత పోతుంది. జీర్ణక్రియపై ప్రభావం చూపిస్తుంది. హిమాలయాల్లో లభించే దేవదారు పత్రం దోమలు, కీటకాలను దరిచేరనీయదు. శమీ (జమ్మి) పత్రం వారసత్వంగా వచ్చే రోగాలను తొలగిస్తాయి.



సారా విక్రయిస్తున్న ఇద్దరు మహిళల అరెస్టు

పాడేరురూరల్: పట్టణంలో సారా విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను అరెస్టు చేశామని, వారి నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎక్సైజ్ స్టేషన్ సీఐ కె.రాజారావు తెలిపారు. స్థానిక రమణానగర్ కాలనీలో సారా అమ్మకాలు చేపడుతున్నట్లు అందిన సమాచారం మేరకు గురువారం సాయంత్రం దాడి చేసి కిమిడి కొండమ్మ, పాంగి పుష్పలను అరెస్టు చేశామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ మారాజు, సిబ్బంది ఎంఎస్.నాయుడు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

అధ్వానంగా ధారకొండ-గుమ్మిరేవుల రహదారి

- రాకపోకలకు 150 గ్రామాల గిరిజనుల అవస్థలు
- కొంగపాకల వద్ద వంతెన నిర్మించాలి


గెడ్డలో ఉధృతంగా పారుతున్న నీరు (ఫైల్ ఫొటో)


అధ్వానంగా ఉన్న రహదారి

సీలేరు : గూడెంకొత్తవీధి మండలంలో ధారకొండ-గుమ్మిరేవుల రహదారి అధ్వానంగా ఉంది. దీంతో జిల్లాతోపాటు తూర్పుగోదావరి జిల్లా గిరిజనులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. విశాఖ-తూర్పుగోదావరి జిల్లాలను కలుపుతూ ధారకొండ నుంచి పాతకోట వరకూ రహదారి నిర్మించాలన్నది ముప్పయి ఏళ్ల కింద నుంచి ప్రతిపాదన చేస్తున్నారు. ఈ రహదారి ఏర్పడితే ధారకొండ, గుమ్మిరేవుల పంచాయతీలతోపాటు తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పాతకోట, గుర్తేడు పంచాయతీలకు చెందిన 150కి పైగా గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యాలు మెరుగుపడుతుంది. సీలేరు, ధారకొండ పరిసర గ్రామాల గిరిజనులకు ఘాట్ రహదారి లేకుండా నేరుగా రాజమండ్రి వెళ్లే అవకాశం కలుగుతుంది. ఈ రహదారి నిర్మించాలన్నది 1986లో ప్రతిపాదించారు. 1998లో ఈ రహదారి నిర్మాణానికి పనులు ప్రారంభించినప్పటికీ అటవీ శాఖ అడ్డంకులతో పనులు నిలిచిపోయాయి. 2013లో ప్రధానమంత్రి సడక్ యోజనా పథకంలో ధారకొండ నుంచి తూర్పుగోదావరి జిల్లా పాతకోట వరకూ 22 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.14.26 కోట్లు మంజూరైంది. రహదారి నిర్మాణానికి అటవీశాఖ నుంచి పూర్తిస్థాయి క్లియరెన్సు రావడానికి ఏడాది సమయం పట్టడంతో 2014లో పనులు ప్రారంభించారు. ఈ పనులు ప్రారంభం నుంచి గుత్తేదారు నిర్లక్ష్యంతో నత్తనడకనే కొనసాగడం వల్ల మూడేళ్లయినా రహదారి పనులు పూర్తి కాలేదు. కేవలం మట్టి రోడ్డుకే పరిమితం కావడంతో ఏ మాత్రం వర్షం పడినా బురదమయం అవుతుంది. దీనివల్ల ద్విచక్ర వాహనాలు ఎక్కడిపడితే అక్కడే బురదలో కూరుకుపోతున్నాయి. కొంగపాకల గ్రామం వద్ద కొండ గెడ్డపై వంతెన లేకపోవడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ఏ మాత్రం వర్షం పడినా రెండు రోజులపాటు గెడ్డలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. రహదారి సౌకర్యం, కల్వర్టు నిర్మించకపోవడంతో అత్యవసర పరిస్థితిలో వైద్యసేవలు అందక ప్రజలు మృత్యువాత పడుతున్నారు. ఇటీవల కొంగపాకల గ్రామానికి చెందిన ఒక గిరిజన మహిళ పాము కాటుకు గురై చికిత్స కోసం వెళ్లలేక మృతి చెందింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొంగపాకల వద్ద త్వరితగతిన కల్వర్టు నిర్మించాలని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

అధికారుల డుమ్మాతో మండల సమావేశం వాయిదా


సమావేశానికి హాజరైన సభ్యులు

గూడెంకొత్తవీధి: మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మా కొట్టడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సమావేశాన్ని వచ్చే నెల ఏడో తేదీకి వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ రవి రత్నకుమార్ తెలిపారు. గురువారం స్థానిక ఎంపీపీ సాగిన బాలరాజు అధ్యక్షతన సర్వ సభ్యసమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీపీ, జెడ్‌పీటీసీ సభ్యులు హాజరైనప్పటికీ ఏటీడబ్ల్యూవో లక్ష్మి, ఎంఈవో చెల్లయ్య, ఎంపీడీఓ మినహా ఎవ్వరూ హాజరుకాలేదు. దీంతో ఎంపీపీ బాలరాజు, ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో రవి రత్నకుమార్‌ను ఎంపీపీ బాలరాజు ఆదేశించారు. ఎంపీపీ అనుమతితో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీఓ వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు రమేష్, సర్పంచ్ నారాయణరమ్మ, ఏసురాజు, ఎంపీపీ, జెడ్‌పీటీసీ సభ్యురాలు నళిని పాల్గొన్నారు.

ఆరు అంగన్‌వాడీ కేంద్రాలకు నిధులు

కొయ్యూరు: మండలంలో ఆరు అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు సీడీపీఓ గౌతమి తెలిపారు. ఒకొక్క భవన నిర్మాణానికి రూ.10 నుంచి రూ.12 లక్షలు కేటాయింపు జరుగుతుందన్నారు. కినపర్తి, ఆర్.కొత్తూరు, బాలారం, మూలపేట, మర్రిపాలెం, ఛీడపల్లి గానీ, పనసలపాడు గానీ గ్రామాల్లో భవన నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపించినట్లు సీడీపీఓ తెలిపారు. గతంలో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణాలు చేపట్టిన వాటిలో ఆర్. కంతారం, దొడ్డవరం, కొండ గోకిరి పూర్తయ్యాయన్నారు. మిగిలిన భవనాలు నెల రోజుల్లో పూర్తి చేసేలా సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బందిని ఐటీడీఏ పీఓ ఆదేశించారని తెలిపారు.

నైపుణ్యం పెంచుకోవాలి

ఆర్‌డీడీ గురునాదేశ్వరరావు


విద్యాప్రమాణాలు పరిశీలిస్తున్న గురునాదేశ్వరరావు

చింతపల్లి: ఐటీఐ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని, తద్వారా మెరుగైన ఉపాధి పొందవచ్చునని ఐటీఐ జిల్లా రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ గురునాదేశ్వరరావు అన్నారు. గురువారం చింతపల్లి ఆర్ఐటీఐని తనిఖీ చేసిన ఆయన విద్యార్థుల శిక్షణ ప్రగతిని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిరుపేద, మధ్యతరగతి విద్యార్థినీ, విద్యార్థులు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఐటీఐ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. విద్యార్థులు ఐటీఐలో ఏ ట్రేడ్ తీసుకున్నప్పటికీ వృత్తి నైపుణ్యం పెంపొందించుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐటీఐ ప్రిన్సిపాల్ పరమేశ్వరరావు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్‌లో సత్తాచాటిన పోలీసులకు సన్మానం


సన్మానం చేస్తున్న దృశ్యం

చింతపల్లి: విశాఖ జిల్లా 2017 పోలీసు స్పోర్ట్స్ మీట్‌లో సత్తచాటిన పోలీసు క్రీడాకారులను చింతపల్లి డీఎస్పీ పి.అనిల్ సన్మానించారు. ఈ సందర్భంగా గురువారం డీఎస్పీ స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఏవోబీ రాళ్లగెడ్డ పోలీసు స్టేషన్‌కి చెందిన కానిస్టేబుల్ జి. శ్రీనివాస్ 100 మీటర్లు పరుగుల పందెంలో ప్రథమ స్థానం, 400 మీటర్లలో ద్వితీయ స్థానం, షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం, జావిలింగ్ త్రోలో ద్వితీయ స్థానం, హైజంప్‌లో తృతీయ స్థానం సాధించారన్నారు. తగ్గాఫార్‌లో శ్రీనివాస్ బృందం ప్రథమ స్థానం సాధించడంతోపాటు ఆల్‌రౌండ్ ఛాపింయన్ షిప్ సాధించారన్నారు. ఈ క్రీడలన్నింటికీ జీకే వీధి ఎస్సై చంద్రశేఖరరావు నాయకత్వం వహించారన్నారు. ఈ మేరకు శ్రీనివాస్, చంద్రశేఖర్‌ని చింతపల్లి సబ్ డివిజన్ పోలీసులు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో చింతపల్లి సబ్ డివిజన్‌కి చెందిన కానిస్టేబుల్ సత్తాచాటడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

కాఫీ కుంభకోణంపై ఏడీ విచారణ

రూ.4 లక్షలు లబ్ధిదారులకు చెల్లించాల్సి ఉందని వెల్లడి


విచారణ నిర్వహిస్తున్న దృశ్యం

పెదబయలు: మండలంలోని లక్ష్మీపేట పంచాయతీ కుడసింగి గ్రామంలో చావడి వద్ద కాఫీ కుంభకోణంపై ఏడీ వి.రాధాకృష్ణ విచారణ చేపట్టారు. గురువారం కాఫీ రైతులతో 2015-16ఆర్థిక సంవత్సరంలో ఐటీడీఏ ద్వారా 32 మంది కాఫీ రైతులకు 32 ఎకరాల్లో పనులు చేపట్టి మొక్కలు నాటారు. సుమారు నాలుగు సంవత్సరాలను గాను మొక్కలు పెంపకం, వివిధ రకాల పనులు చేపట్టినందుకు గాను ఉపాధి హామి పథకం అనుసంధానంతో ఒక్కో రైతు రూ.47 వేలు ప్రోత్సాహకాలు అందించాల్సి ఉండగా, కేవలం 15 మందికి మాత్రమే అరకొరగా ప్రోత్సహకాలు అందించి, మిగతా 17 మందికి పూర్తిస్థాయిలో కూలీ సొమ్ము అందించలేదు. దీంతో ఐటీడీఏలో ప్రతీ శుక్రవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో రైతులు ఫిర్యాదు చేశారు. స్పందించిన పీవో కుడాసింగి గ్రామంలో విచారణ చేపట్టాలని సంబంధింత అధికారులు ఆదేశించారు. దీంతో గురువారం కాఫీ ఏడీ రాధాకృష్ణ ఆధ్వర్యంలో కుడాసింగి చావడి వద్ద విచారణ చేపట్టారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ.. ఎంత కూలీ సొమ్ము రావాలో అడిగి తెలుసుకున్నారు. ఈ కూలీ సొమ్ము చెల్లించకపోవడానికి గల కారణాలను ఉపాధి హామి పథకం సిబ్బంది ప్రశ్నించి వారిపై మండి పడ్డారు.

అయితే లబ్ధిదారులు తమకు చెల్లించాల్సిన బకాయి సొమ్ము ఎప్పుడు చెల్లిస్తారంటూ ప్రశ్నించడంతో విచారణపై ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్తామని, తర్వాత సొమ్ము అందించేందుకు కృషి చేస్తానని ఏడీ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ సత్యనారాయణ, ఏపీవో దనుంజయ్, హెచ్‌వో ప్రవీణ్‌పడాల్, స్థానిక సర్పంచ్ కమల,వైస్‌సర్పంచ్ అప్పలనాయుడు, వీఆర్వో కృష్ణరావు, వార్డు సభ్యులు, కాఫీ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

రక్తహీనతతో బాధపడుతున్న గిరిజన గర్భిణీ

కొయ్యూరు: మండలంలోని రేవళ్ళు పంచాయతీ శివారు ఆర్.కంతారం గ్రావనికి చెందిన కాకర రమాదేవి అనే గర్భిణీకి రక్తహీనత సమస్యతో బాధపడుతుంది. రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందజేశారు. ఆమెకు రక్త ఎక్కించే అవసరముందని గ్రహించిన వైద్యాధికారి విశాఖపట్నం కేజీహెచ్‌కు తీసుకు వెళ్ళాలని కుటుంబీకులకు సూచించారు.

మాడుగుల ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-224233
ఎంపీడీఓ	9000 01928
తహసీల్దార్	88977 01286

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	అర్జున్ రెడ్డి
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	వివేకం

మెట్ట భూముల్లో ఉద్యాన పంటలే మేలు

ఉద్యానశాఖ ఏడీ శైలజ


శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న శైలజ

చీడికాడ: తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఇచ్చే ఉద్యాన పంటలే ఎంతో మేలని ఉద్యానవనశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.శైలజ రైతులకు సూచించారు. మండలంలోని చీడిపల్లి శివారు నీలంపేట గ్రామంలో గురువారం ఉద్యాన పంటల సాగుపై రైతులకు ఒక రోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులకు ఉద్యానవనశాఖ ద్వారా వివిధ సబ్సిడీ పథకాల గురించి వివరించారు.

కూరగాయల విత్తనాలు సబ్సిడీపై హెక్టారుకు రూ.3వేలు వరకూ అందించనున్నామన్నారు. అలాగే శాశ్వత పందిళ్ల ఏర్పాటుతో తగిన జాతి కూరగాయలు సాగు కోసం హెక్టారుకు రూ.2.50లక్షలు సబ్సిడీ అందజేస్తామని, రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా రైతులందరూ కలిసి రైతుల ఉత్పత్తిదారు సంఘంగా ఏర్పాటు చేసుకున్నట్లయితే 75శాతం సబ్సిడీ పథకాలు పొందవచ్చునన్నారు. రైతు సంఘానికి స్వచ్ఛంద సంస్థల సహకారం ఉంటుందన్నారు. స్థానిక సర్పంచ్ వంటాకు సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి శ్యాంప్రసాద్, ఎంపీఈవోలు వి.రాజ్యలక్ష్మి, పరువాడ దేవి, వ్యవసాయశాఖ సిబ్బంది రేణుక, చిరంజీవి, రామునాయుడు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి బకాయిలు చెల్లించని వారిపై పోలీసులకు ఫిర్యాదు


ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

దేవరాపల్లి: ఉపాధి బకాయిలు చెల్లించని అధికారులపై కేసులు నమోదు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఎస్ఐ డి.ఈశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి.వెంకన్న, సహాయ కార్యదర్శి సీహెచ్. రాజు, కేవీపీఎస్ జిల్లా నాయకుడు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో పనిచేసిన ఉపాధి కూలీలకు బకాయి సొమ్ము రూ.1.34 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, వాటి చెల్లింపులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కూలిడబ్బులు రాక కూలీలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు స్పందించి బిల్లులు చెల్లించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కూలీలు డి.అప్పన్న, ఎన్.అర్జున, పి.దేముడు, బి.పేరయ్య తపాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీల్లో ఎం.కోడూరు విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ కనబరచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మాడుగుల రూలర్ : మండలంలోని ఎం.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచారు. గత నెల 25న చిత్తూరు జిల్లా పీపుల్స్ యూత్ అసోసియేషన్ నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలకు పాఠశాలకు చెందిన ఆరు నుంచి పది తరగతులు చదువుతున్న 105 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. వీరిలోని 30 మంది వేసిన చిత్రాలకు జ్ఞాపికలను, ప్రశంసపత్రాలను నిర్వాహకులు అందజేశారు. అలాగే మిగిలిన వారికి కూడా ప్రశంసపత్రాలు అందజేశారు. ఆర్ట్ ఎడ్యుకేషన్ టీచర్ నల్లబిల్లి నాగరాజుకు ఆర్ట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు దక్కింది.

అంగన్‌వాడీ కేంద్రాలనికి వంట సామగ్రి పంపిణీ

కె.కోటపాడు : మండలంలోని ఆర్.వై.అగ్రహారం అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్తలకు గురువారం సర్పంచ్ చల్లా సత్యనారాయణమూర్తి వంట సామగ్రి పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతల కోసం కంచాలు, గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.


వంట సామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌కుమార్

చీడికాడ: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని చీడికాడ పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌కుమార్‌ఝా సూచించారు. మండలంలోని కోనాం సబ్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 54 మందికి తనిఖీలు చేయగా 12మందికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. వీరిలో ఆరుగురు విద్యార్థులు అనారోగ్యానికి గురికావడంతో తనిఖీలు చేసి సలహాలు, సూచనలు అందించారు. కాచి చల్లార్చిన నీటినే తాగించాలన్నారు. ఈ శిబిరంలో హెల్త్ అసిస్టెంట్ జగన్, ఏఎన్ఎం భవానీ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన వైద్యాధికారి

కోనాం గ్రామానికి మండల అధికారులు మన గ్రామం మన విశాఖ కార్యక్రమానికి కోనాం వచ్చిన అధికారులకు ఫిర్యాదు చేయడంతో గురువారం చీడికాడ వైద్య శిబిరానికి వైద్యాధికారి హాజరయ్యారని కోనాం సర్పంచ్ చలుగు ఈశ్వరమ్మ తెలిపారు. ఈ నెల 17న కోనాంలో మన గ్రామం-మన విశాఖ కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి వచ్చిన మండల కోఆర్డినేటర్ టి.సత్యనారాయణ, ఎంపీడీవో ఆర్ఎం.గాడ్స్‌తో పాటు మిగతా అధికారులు వచ్చారన్నారు. కోనాంలో ప్రభుత్వ వైద్యం అధ్వానమని, పూర్తిస్థాయిలో ఇద్దరు ఏఎన్ఎంలను నియమించి రాత్రికి కోనాంలో ఉండాలని, ప్రతి గురువారం వైద్యాధికారి వైద్య శిబిరానికి రావాలని ఫిర్యాదు చేశామన్నారు. ఈ మేరకు గురువారం వైద్యాధికారి శిబిరానికి వచ్చారు.

రుణాల కోసం తుది కమిటీ సమావేశం వాయిదా


సమావేశమైన జన్మభూమి కమిటీ సభ్యులు

దేవరాపల్లి: మండలంలో వివిధ రుణాల కోసం నిరుద్యోగులు చేసుకున్న దరఖాస్తుల పరిశీలన, జన్మభూమి కమిటీలో ఎంపిక ప్రక్రియ ఈ నెల 26కి వాయిదా వేసినట్టు కమిటీ సభ్యుడు ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జన్మభూమి కమిటీ సభ్యుల సమావేశం గురువారం సాయంత్రం జరిగింది. ఎంపీపీ కిలపర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కొంతమంది సభ్యులు సమావేశానికి రాకపోవడంతో వాయిదా వేయాలని మిగతా సభ్యులు ఎంపీపీ దృష్టికి తీసుకువెళ్లడంతో ఈ నెల 26న ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించాలని నిర్ణఇంచారు. మండలంలో వివిధ బ్యాంకుల పరిధిలో 350మంది దరఖాస్తులు చేసుకోగా బ్యాంకులు ఇంటర్వ్యూలు నిర్వహించి తుది ఎంపిక కోసం సమావేశమయ్యారు. ఈసమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి, శరకాన సూర్యనారాయణ, కిల్లి గోవింద, పూడి సత్యారావు, కోఆప్షన్ సభ్యుడు అప్పాసాహెబ్, ఎంపీడీవో డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు

చీడికాడ: పిడుగుపాటుకు గురై మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు తెలిపారు. మండలంలోని వరహాపురంలో గురువారం సాయంత్రం సుమారు 5.15గంటలకు కురిసిన వర్షానికి పిడుగుపడి ఇద్దరు మహిళలు (తల్లి, కుమార్తెలు) మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆయన ఫోన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ, బాధిత కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ మేరకు మృతిచెందిన బాలిబోయిన రాములమ్మ, మిస్కా పార్వతిల కుటుంబ సభ్యులకు చెరొక రూ.5వేలు చొప్పున అందించేందుకు వైసీపీ మండల అధ్యక్షుడు యర్రా అప్పారావు ద్వారా పంపిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేలు చొప్పున పార్టీమండల అధ్యక్షుడు యర్రా అప్పారావు, మండల యూత్ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజబాబు అందించారు. పార్టీ నాయకులు ధర్మిశెట్టి అప్పలనాయుడు, అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి


మట్టి వినాయక ప్రతిమలతో విద్యార్థులు

మాడుగుల రూరల్ : మట్టి వినాయకుడిని పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడదామని ఎం.కె.వల్లాపురం హెచ్ఎం కొండాజీ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలోని విద్యార్థులకు మట్టితో వినాయక ప్రతిమలు తయారు చేసి చూపించి వారితో కూడా తయారు చేయించారు. విద్యార్థులు కూడా మట్టి వినాయకప్రతిమలను తయారు చేసేందుకు ఆసక్తి చూపించారు.

తాటిపర్తిలో పల్లెనిద్ర రేపు

మాడుగుల: మాడుగుల మండలం తాటిపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో డేవిడ్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులంతా హాజరవుతారని పేర్కొన్నారు.

రోడ్డుపై వర్షపు నీరు నిల్వతో ఇక్కట్లు

కె.కోటపాడు : కె.కోటపాడు-పినగాడి మార్గంలో మండలంలోని కింతాడ శివారు గంగాభవానీపాలెం రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపై గోతుల్లో చేరి ఉండిపోతోంది. దాంతో ఆ దారి గుండా ప్రయాణించే వారు అసౌకర్యానికి గురువుతున్నారు. వాహనాలు అతివేగంగా వెళ్ళటం వల్ల పాదచారులపై బురదనీరు చిందుతోంది. కొద్దిపాటి వర్షం కురిసినా నీరు నిలిచిపోయి రోడ్డు చెరువును తలపిస్తోంది. రాత్రివేళల్లో వర్షం నీటికి రోడ్డు ఆనవాలు తెలియక ద్విచక్ర వాహనదారులు, సైకిళ్లపై వెళ్లేవారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా కాలువలు నిర్మించి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

చోడవరం ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-245033
ఎంపీడీఓ	9959550097
తహసీల్దార్	8500632088

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	అర్జున్ రెడ్డి
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	వివేకం

పాముకాటుతో వ్యక్తికి అస్వస్థత

చోడవరం రూరల్: మండలంలోని కన్నంపాలెం గ్రామానికి చెందిన కర్రి శర్వారాం(40)ను గురువారం పాము కాటు వేసింది. పొలం నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో పాముకాటుకు గురై అస్వస్థతకు లోనయ్యాడు. వెంటనే స్థానికులు చోడవరం సీహెచ్‌సీకి తరలించారు.

విద్యావనరుల కేంద్రంలో స్వచ్ఛ భారత్



విద్యావనరుల కేంద్రంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

చోడవరం టౌన్: పట్టణంలోని పీఎస్ పేట రోడ్డులో గల విద్యావనరుల కేంద్రంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయం ఆవరణలోని చెత్తను తొలగించి, మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పి.అచ్యుతరావు, రీసోర్సు పర్సన్‌లు కేవీఎం.నాయుడు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ



మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న దృశ్యం

చోడవరం టౌన్: స్థానిక ప్రేమసమాజంలో మారెడుపూడి నాగేష్, మారెడుపూడి చిట్టిబాబు ఆర్థిక సహకారంతో సమకూర్చిన వినాయక మట్టి ప్రతిమలను గురువారం ఎంపీటీసీ సభ్యురాలు మారెడుపూడి రమాదేవి భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ప్రసాద్, ప్రేమ సమాజం రాజు, గూనూరు ప్రభాకర్, బొబ్బిలి నాగభూషణం, సాయి చైతన్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

గ్రామాల్లో పోటాపోటీగా మండపాలు

రోలుగుంట : వినాయక నవరాత్రి ఉత్సవాలకు మండలంలోని పలు గ్రామాలు సిద్ధమవుతున్నాయి. ఈ ఏడాది తొలిపూజ అందుకునేందుకు వినాయకుడు సిద్ధమవుతున్నాడు. గ్రామాల్లో ఒకటి కంటే ఎక్కువగానే మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. రోలుగుంట మండలంలోని 21 పంచాయతీల్లో ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రోలుగుంట, కొమరవోలు, రత్నంపేట, శరభవరం, బుచ్చెంపేట, కుసర్లపూడి, కొవ్వూరు, కె.నాయుడుపాలెం, కొండపాలెం, జె.నాయుడుపాలెం, కొంతలం తదితర గ్రామాల్లో యువత ఉత్సాహంతో కమిటీలుగా ఏర్పడి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఎక్కువ మంది మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీలు నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ హరికృష్ణ తెలిపారు. పర్యావరణానికి హాని కల్గించని మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఉత్సవాల్లో ఎలాంటి వివాదాలూ తలెత్తకుండా కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చవితి పందిళ్ల, విద్యుత్ తీగలకు తగలకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత మైక్‌సెట్‌లను నిలిపివేయాలన్నారు.

పొంగి ప్రవహిస్తున్న గెడ్డలు

ఊపందుకున్న దమ్ములు, వరినాట్లు

బుచ్చెయ్యపేట : మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటలు వరకు ఏకధాటిగా రెండు గంటలు పాటు కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయంగా మారాయి. వడ్డాది, బంగారుమెట్ట, బుచ్చెయ్యపేటల్లో పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి. మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలపై రైతుల్లో హర్షాతికేకాలు వ్యక్తం అవుతున్నాయి. మంగళ, బుధ, గురువారాల్లో కురిసిన 135 మిల్లీ మీటర్ల భారీ వర్షాలకు మండలంలో 165 చెరువులు నిండిపోయాయి. పెద్దేరు, తాచేరు, బొడ్డేరు నదీ పరీవాహక ప్రాంతాలు, గెడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. లోపూడి, వడ్డాది, బంగారుమెట్ట, ఎల్‌బిపీ.అ గ్రహారం, లూలూరు, నిమ్మలోవ, భట్లోవ, విజయరామరాజుపేట, మంగళాపురం గ్రామాల్లో 100 ఎకరాల పంట భూములు ముంపనకు గురయ్యాయి. మెట్టు ప్రాంతాలైన మల్లాం, ఆర్.భీమవరం, ఆర్.శివరామపురం, రాజాం, నీలకంఠాపురం, పి.భీమవరం, దిబ్బిడి, బుచ్చెయ్యపేట, కొండపాలెం,



పొంగి ప్రవహిస్తున్న వడ్డాది గ్రోయిన్

కేపీ అగ్రహారం, కొండెంపూడి, గున్నెంపూడి, చింతపాక, కరక, సీతయ్యపేట, పెదపూడి, పీపీ.అగ్రహారం, కందిపూడి, పోలేపల్లి గ్రామాల్లో వరినాట్లు ఊపందుకున్నాయి. చాలా గ్రామాల్లో రైతులు దమ్ములు చేస్తున్నారు. ఇదే విధంగా వర్షం కురిసినట్లయితే చెరకు, సరుగుడు పంటలకు ఢోకా ఉండదని ఆయా గ్రామాల రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నాట్లు పూర్తయిన పంట పొలాల్లో సమృద్ధిగా నీరు చేరింది.

భారీవర్షంతో వ్యాపారుల అవస్థలు

చోడవరంటౌన్: పట్టణంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వినాయక విగ్రహాలను అమ్మే వ్యాపారులు, చిల్లర వర్తకులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఉదయం నుంచి పెద్దగా అమ్మకాలు లేకపోయినా సాయంత్రం గిరాకీ బాగుందని ఆశపడిన వ్యాపారులు సాయంత్రం ఆకస్మాత్తుగా కురిసిన కుండపోత వర్షంతో ఒక్కసారిగా డీలాపడ్డారు.

వినాయక విగ్రహాలు వర్షంలో తడవకుండా టార్పాలిన్‌లతో మూసి వాటిని కాపాడుకోవడానికి వ్యాపారులు అవస్థలుపడ్డారు. వర్షం దెబ్బకు పెద్ద వినాయక విగ్రహాల ధరలు పెరగ్గా, చిన్న విగ్రహాల ధరలు అమాంతం తగ్గాయి. మరోవైపు పత్రి, పూలు, పండ్లు ధరలు చుక్కలనంటాయి.

గోవాడ షుగర్స్ కార్మికులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే రాజు

చోడవరం: కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉండడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు హామీ ఇచ్చారు. గురువారం ఉదయం గోవాడ షుగర్ ఫ్యాకరీ గుర్తింపు కార్మిక సంఘం నాయకుడు శరగడం రామునాయుడు ఆద్వర్యంలో ఫ్యాక్టరీ కార్మికులు ఎమ్మెల్యే రాజును ఘనంగా సత్కరించారు. పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేను కలిసిన కార్మికులు ఫ్యాక్టరీలో ఏళ్లతరబడి పని చేస్తున్న కార్మికులకు అంతర్గత పదోన్నతుల సాధనకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల ఇతర సమస్యలను కూడా పరిష్కారం చేయాలని కార్మిక సంఘం నాయకుడు శరగడం రామునాయుడు



ఎమ్మెల్యే రాజును సత్కరిస్తున్న గోవాడ షుగర్స్ కార్మికులు

విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు తోట శంకరరావు, పీవీఎస్ నానిబాబు, పీఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొండపాలెంలో విచ్చలవిడిగా సారా విక్రయాలు

రోలుగుంట : ప్రభుత్వం బెల్టు షాపులను నిరోధించడంతో మండలంలోని కొండపాలెంలో విచ్చలవిడిగా సారా విక్రయాలు జరుగుతున్నాయి. గ్రామంలో ఎక్కడ చూసినా వీటి అమ్మకాలు గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్నాయి. గ్రామానికి దూరంగా బట్టీలను ఏర్పాటు చేసి తయారు చేస్తున్నారని, రావికమతం మండలం కన్నంపేట నుంచి గుట్టుచప్పుడు కాకుండా రవాణా జరుగుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. దీనిపై గ్రామ పెద్దలు అభ్యంతరం చెప్పి మందలించినా ఎటువంటి ఫలితం లేకపోయిందని గ్రామ ప్రజాప్రతినిధి ఒకరు విలేఖరులకు తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రేడియో పాఠాలు విధిగా వినిపించాలి : ఎంఈవో



రేడియో పాఠాలు పర్యవేక్షిస్తున్న ఎంఈవో అప్పారావు

రావికమతం: రేడియో ద్వారా ప్రసారమయ్యే పాఠాలను విధిగా విద్యార్థులకు వినిపించాలని ఎంఈవో కె.అప్పారావు ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం రేడియోపాఠం ప్రసార కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తకోట గుమ్మడువీధి పాఠశాలకు వెళ్లి 4వ తరగతి విద్యార్థులకు రేడియోలో గణిత పాఠాన్ని విద్యార్థులు శ్రద్ధగా ఆలకించడాన్ని గమనించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సీఆర్పీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలనే పూజించాలి



మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న ఆంధ్రాబ్యాంకు మేనేజర్

చోడవరం: వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణంలో గురువారం వాసవీ క్లబ్ ప్రతినిధులు మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. కొత్తూరు జంక్షన్‌లో వాసవీ క్లబ్ స్టేట్ గవర్నర్ కలగర్ల శేష ప్రతిమలతోపాటు పత్రిని కూడా అందజేశారు. పంపిణీ చేశారు. దీనితో పాటు పూజకు అవసరమైన పత్రిని కూడా అందచేశారు. స్థానిక ఎస్ఎస్ షాపింగ్‌మాల్ వద్ద వినాయకుని మట్టి విగ్రహాలను స్థానిక ఆంధ్రాబ్యాంకు మేనేజర్ రమణమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి గుప్త తదితరులు పాల్గొన్నారు.



మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ రాష్ట్ర గవర్నర్ కలగర్ల శేషు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

బుచ్చెయ్యపేట : గుణాత్మక విద్యాభివృద్ధే లక్ష్యం కావాలని మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు కోరారు. ఆయన గురువారం వడ్డాది బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కష్టంగా కాకుండా ఇష్టంగా విద్యాభ్యాసాలు చేస్తే గుణాత్మక విద్యాభివద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్య క్రమంలో హెచ్‌డబ్ల్యూఓ ఎన్.రమణ పాల్గొన్నారు.

కశ్యప పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

చోడవరం: ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలవుతున్న కశ్యప పథకం కింద పింఛన్ల కోసం ఈ నెల 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని కార్పొరేషన్ చోడవరం సమన్వయకర్త ఉపాధ్యాయుల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఒంటరి మహిళలతోపాటు, వృద్ధాశ్రమాల్లో ఉంటున్న బ్రాహ్మణులు దరఖాస్తు చేయాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9440 372490 నంబరుకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.



విశాఖ వచ్చి మంత్రి లోకేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందిస్తున్న చోడవరం ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు

ఎంపీడీవోల ఫోన్ నంబర్లు

నర్సీపట్నం	9849900151
గొలుగొండ	9000013921
నాతవరం	9000013925
మాకవరపాలెం	9000013920

శ్రీకన్య - ఫిదా
కన్య - దర్శకుడు
కన్యమినీ - వశం
సాయిశ్రీకన్య - ఇదేమి! దెయ్యం
రాజుమూవీమ్యాక్స్ - నక్షత్రం
బంగార్రాజు - గౌతమ్‌నందా

పశువైద్య శిబిరాలకు రూ.40 లక్షల మందులు సరఫరా

నాతవరం: జిల్లాలో పశువైద్యశిబిరాలు నిర్వహించడానికి రూ.40లక్షలు విలువచేసే మందులు సరఫరా చేయనున్నామని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు డి.రాఘవేంద్ర రావు అన్నారు. గురువారం మర్రిపాలెంలో పశుగర్భకోశ వ్యాధులు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 200 పశువైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో 25 గేదెలను గుర్తించి చూడి కట్టించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. వైద్య శిబిరంలో 300 పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి గాలికుంటు వ్యాధులు రాకుండా టీకాలు వేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఎన్.వెంకటలక్ష్మి, పశువైద్యాధికారులు జి.పుష్ప, ప్రదీప్, వెటర్నరీ అసిస్టెంట్ భవాని, తాతబాబు, గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడు కిల్లాడ వెంకటరమణ, సూపర్‌వైజర్ కె.వెంకటరమణ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ఉదయ్‌కుమార్

కృష్ణాదేవిపేట: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కొయ్యూరు సీఐ పీవీ ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం కేడీపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాలు వంటి చెడు అలవాట్లుకు యువత దూరంగా ఉండాలన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ట్రాఫిక్ అంతరాయం వంటి సమస్యలు తలెత్త కుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో కేడీపేట ఎస్ఐ ఎస్.రమేష్, ప్రిన్సిపాల్ మడ్డు శ్రీనివాసరరావు, అధ్యాపకులు చిన్ని, గోవిందు, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మరిడిమహాలక్ష్మి పండగ

నాతవరం: మండలంలోని నాతవరం, గుమ్మిడిగొండ, మర్రిపాలెం, వై.బి.పట్నం, తదితర గ్రామాల్లో మరిడి మహాలక్ష్మి అమ్మవారి పండగను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం ఉదయమే ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి వెళ్లి మొక్కులు సమర్పించుకున్నారు. పండగ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఏఎల్‌పురంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ

రూ.5.5కోట్లు మంజూరు

జడ్పీటీసీ సభ్యుడు తారక వేణుగోపాల్

కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురం మేజర్ పంచాయతీకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.5.5కోట్లు మంజూరు అయినట్టు గొలుగొండ జడ్పీటీసీ సభ్యుడు చిటికెల తారక వేణుగోపాల్ తెలిపారు. గురువారం ఇక్కడ టీడీపీ నాయకులు విలేకర్లతో మాట్లాడారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యను మంత్రి అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. దీనిపై మంత్రి అయ్యన్న స్పందించి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని మంజూరు చేయించారన్నారు. ఇందుకు రూ.5.5 కోట్లు మంజూరు చేయించారన్నారు. త్వరలో టెండర్ పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. ఇప్పటివరకు మంత్రి దత్తత తీసుకున్న ఏఎల్‌పురంలో ఇంటింటి కొళాయి కనెక్షన్, హౌసింగ్, సీసీరోడ్డు, అంగన్‌వాడీ, పంచాయతీ, శ్మశాన వాటిక, అల్లూరిపార్కు, బస్‌స్టేషన్, తదితర అభివృద్ధి పనులకు రూ.20 కోట్లు మంజూరు చేయించారన్నారు. విలేకర్ల సమావేశంలో చిటికెల శేఖర్, లగుడు ధనాజీ, బొడ్డు జెమీలు, గాడి అప్పలనాయుడు, లగుడు సన్నిబాబు, తదితర్లు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో భారీ వర్షం

నీట మునిగిన పూజాసామగ్రి... వ్యాపారులు ఇబ్బంది

నర్సీపట్నం: నర్సీపట్నంలో గురువారం సాయంత్రం గంటపాటు భారీ వర్షం కురవడంతో వినాయక చవితి పూజాసామగ్రి, విఘ్ననాథుని విగ్రహాల విక్రయాలకు తీవ్ర అంతరాయం కలిగింది. గురువారం ఉదయం నుంచే అమ్మకాలు ప్రారంభించినప్పటికీ తీవ్రస్థాయిలో ఎండ వేడి కారణంగా విక్రయాలు అంతంతమాత్రంగానే జరగ్గా సాయంత్రానికి వాతావరణం చల్లబడి విక్రయాలు ఊపందుకుంటాయని ఆశించిన విక్రేతలు భారీ వర్షం కారణంగా తీవ్రంగా నష్టపోయారు. ప్లాస్టర్‌ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన భారీ వినాయక విగ్రహాలు కూడా విక్రయం కాలేదు. అబీద్‌సెంటర్ నుంచి పాల్‌ఘాట్ సెంటర్ వరకు మెయిన్‌రోడ్డులో మోకాళ్లలోతు నీరు నిలిచిపోవడంతో పూజాసామగ్రి, పండ్లు, పువ్వులు, ఫలాలు, కాయలు,హరివిల్లులు, మట్టి వినాయకుని విగ్రహాలు తడిచిపోయాయి. పలు ప్రాంతాల్లో వినాయకుని మండపాల ఏర్పాటుకు కూడా తీవ్ర అంతరాయం కల్గింది.

భారీ వర్షంతో రైతుల హర్షం

కృష్ణాదేవిపేట: కేడీపేట, పరిసర ప్రాంతాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. దీంతో చెరువులు, వాగులు, కాలువలు నిండాయి. కొన్నిచోట్ల వర్షపునీరు రోడ్లపై ప్రవహించింది. ముఖ్యంగా కేడీపేట-కొంగశింగి రహదారిలో వర్షపు నీరు పొంగి ప్రవహిస్తున్నది. ఈఏడాది ఖరీఫ్ సాగుకు నీరు పుష్కలంగా ఉంటుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నర్సీపట్నంలో భారీ వర్షానికి నీట మునిగిన పత్రి, ఇతర పూజా సామగ్రి

నర్సీపట్నంరూరల్‌లో..

నర్సీపట్నం రూరల్: మండలంలో పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విపరీతమైన ఎండకాసింది. అయితే సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు ఏర్పడి ఆకాశం మేఘావృతమైంది. నర్సీపట్నం, పెదబొడ్డేపల్లి, చెట్టుపల్లి, దుగ్గాడ, తదితర ప్రాంతాల్లో రహదారిపై వర్షపునీరు నిలిచిపోవడంతో పాదచారులు వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు.

వాడవాడలా చవితి సందడి



నర్సీపట్నంలో జనంతో కిక్కిరిసిన రహదారి



గొలుగొండ: మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



కేడీపేట: మట్టి వినాయకులతో విద్యార్థులు

నర్సీపట్నం టౌన్: పట్టణంలో వినాయక చవితి సందడి నెలకొంది. శుక్రవారం జరపనున్న పండగను పురస్కరించుకుని నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం, మాకవరపాలెం, కృష్ణాదేవిపేటల నుంచి ప్రజలు వినాయక వ్రతానికి సామగ్రి కొనుగోలుకు రావడంతో రహదారులన్నీ కిక్కిరిశాయి. సాయంత్రం 5.30 గంటల తర్వాత తెరిపివ్వడంతో కొనుగోలుదారులు ఒకేసారి రావడంతో మార్కెట్ అంతా కళకళలాడింది. ఇదే అదనుగా చూసుకుని వ్యాపారులు కొబ్బరికాయ, పత్రులు, వినాయక విగ్రహాలు, పండ్లు, అరటిపండ్లు, పూలు, మొక్కజొన్నపొత్తుల ధరలను పెంచేశారు.

వెయ్యి మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పట్టణంలోని శ్రీరామా పెయింట్స్, నిప్పాన్ పెంయిట్స్ డీలర్స్, రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను పట్టణ ఎస్ఐ జీఎన్.అప్పన్న చేతుల మీదుగా ప్రజలకు అందజేశారు. ఈకార్యక్రమంలో రాయుడు, సుమ, రోటరీక్లబ్ అధ్యక్షుడు వెంకటేష్, బి.విజయ్‌కుమార్, ఏబీవీపీ నాయకులు కిరణ్, సాయి పాల్గొన్నారు.

మట్టి వినాయకుడి బొమ్మలనే ఉపయోగించాలి

గొలుగొండ: వినాయక వ్రతానికి మట్టిబొమ్మలనే ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. మండలంలో జోగంపేటలో గురువారం నర్సీపట్నం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగులతో కూడిన వినాయక విగ్రహాలు వాడకంతో పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం వైద్యులు రాయపురెడ్డి శ్రీనివాసరావు, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సుర్ల బాబ్జి పాల్గొన్నారు.

విద్యార్థులతో మట్టి వినాయకుల తయారీ

కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురం హైస్కూల్‌లో గురువారం ఆరో తరగతి విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు రామరాజు 60 మంది విద్యార్థులతో మట్టి విగ్రహాలను తయారు చేయించారు. పర్యావరణాన్ని కాపాడానికి మట్టి విగ్రహాలను తయారు చేయించామన్నారు.

పాడి రైతులకు ప్రత్యేక శ్రద్ధ అవసరం

అసిస్టెంట్ డెరెక్టర్ చిటికెల గణేష్

కృష్ణాదేవిపేట:

పాడిపశువుల పెంపకంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తే అధిక లాభాలు పొందవచ్చునని నర్సీపట్నం డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ చిటికెల గణేష్ అన్నారు. గురువారం సీహెచ్ నాగాపురంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సర్పంచ్ కొలగాని రామారావు ప్రారంభించారు. ఈ శిబిరానికి నాగాపురం, పాతకృష్ణాదేవిపేట, కుమారుపురం గ్రామాలకు చెందిన 110 పశువులను వైద్యులు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అసిస్టెంట్ డెరెక్టర్ చిటికెల గణేష్ మాట్లాడుతూ ప్రస్తుతం కాలంలో ప్రబలే వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు లీజు ద్వారా పెట్టిన ఇద్దరు రైతులకు రూ.19 వేలు నగదు పంపిణీ చేశారు. అలాగే లవణమిశ్రమ ప్యాకట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాదేవిపేట, గొలుగొండ, చోద్యం పశువైద్యాధికారులు రుత్తల ప్రతాప్‌కుమార్, అశ్విని, కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఓబీసీ సదస్సుకు భారీగా తరలిరండి

నర్సీపట్నం రూరల్:

ఈనెల 28న విజయవాడలో నిర్వహించే ఓబీసీ మహాసదస్సుకు పెద్ద సంఖ్యలో బీజేపీ క్రియాశీలక సభ్యులు, ఓబీసీ కార్యకర్తలు హాజరు కావాలని బీజేపీ మోర్చా రూరల్ జిల్లా అధ్యక్షుడు భరణికాన అప్పలకొండ కోరారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఇక్కడ జరిగిన నర్సీపట్నం అసెంబ్లీ పరిధిలోని ఓబీసీ మొర్చా కార్యకర్తలు సమావేశంలో ఓబీసీ కమీషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించడం అభినందనీయమన్నారు. విజయవాడలో జరిగే ఓబీసీ మహాసదస్సులో బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా పాల్గొంటారని బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. అనంతరం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎల్.విక్రమ్, ఒమ్మి లోవరాజు, తమరాన చినబాబు, చుక్కల రాంబాబు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు పంపిణీ

నర్సీపట్నం టౌన్:

పట్టణంలోని శారదానగర్‌లో ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో మృతిచెందిన రుత్తల వెంకటరమణ కుటుంబానికి మంజూరైన రూ.5వేలు చెక్కును మృతుడి భార్య రుత్తల శ్రీదేవికి 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చెరుకూరి సత్యనారాయణ గురువారం అందజేశారు. మిగిలిన రూ.25వేలు కూడా ఇప్పటికే బాధిత కుటుంబసభ్యుల ఖాతాకు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో భీమామిత్ర మహాలక్ష్మి, సీహెచ్ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

గౌతమ్ : లై
సూర్యమహల్ : జయ జానకి నాయక
సాయిమహల్ : నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీ (ఏసీ) : ఫిదా

పాయకరావుపేట మండలం ఫోన్ నెంబర్లు

పాయకరావుపేట పోలీస్ స్టేషన్	:	08854 254044
ఎంపీడీవో కార్యాలయం	:	9441953611
తహసీల్దార్ కార్యాలయం	:	9441836336
వెలుగు ఏపీఎం	:	9866074067

ఉపకారానికి అపకారం

- ఉపకార వేతనాలు, పింఛన్ల పంపిణీలో అక్రమాలు
- సామాజిక తనిఖీలో గుర్తించిన అధికారులు
- రికవరీకి ఆదేశాలు



మాట్లాడుతున్న జిల్లా విజిలెన్స్ అధికారిణి

కోటవురట్ల : మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం ఉపాధి పనులకు సంబంధించి ప్రజావేదిక జరిగింది. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందాలు చేపట్టిన పరిశీలనలో ఉపకార వేతనాలు, పింఛన్ల పంపిణీలో రూ. 5 లక్షల వరకు అక్రమాలు జరిగినట్టు వెల్లడైంది. మండలంలో గత ఏడాది సెప్టెంబరు నుంచి ఈఏడాది జూన్ 30వ తేదీ వరకు ఉపాధి హామీ పథకం రూ.10.80 కోట్ల పనులు జరిగాయి. ఇందులో భాగంగా చెరువులు, కాలువల్లో పూడికతీత, నీటి కుంటల తవ్వకం,వర్మీ కంపోస్టు తదితర పనులు చేపట్టారు. అలాగే వెలుగు పథకం ద్వారా విద్యార్థులకు ఉపకార వేతనాలు, మండల పరిషత్ ద్వారా పింఛన్లు పంపిణీ చేశారు. అయితే వీటిపై సామాజిక ఆడిట్ బృంధాలు సమగ్ర విచారణ చేపట్టాయి. ఈ మేరకు గురువారం అయ్యపురెడ్డి వరహాలమ్మ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా వేదిక నిర్వహించారు. పందూరు గ్రామంలో మూడు నెలలకు చనిపోయిన వారి పేరు మీద మంజూరైన పింఛన్లు స్వాహా చేసిన వీఆర్‌వోతో ఆడిట్ సిబ్బంది ఆ సొమ్ము రికవరీ చేయించారు.అలాగేగొట్టివాడ గ్రామంలో అంగన్‌వాడీ ఆయా పింఛన్ తీసుకుంటున్న గుర్తించారు. కొడవటిపూడి పంచాయతీలో వర్మీకంపోస్టు నిర్మాణంలో రూ. 2లక్షలవరకు దుర్వినియోగమైనట్టు గుర్తించి రికవరీకిఆదేశించారు.నీలిగుంట పంచాయతీలో వయస్సు తక్కువ ఉన్న పది మందికి పింఛన్లు మంజూరు చేస్తున్నట్టు గుర్తించారు.అన్నవరంలో గ్రామ పెద్దలు కూలీల నుంచి ఆలయ నిర్మాణానికి డబ్బులు వసూలు చేయడంతో కూలీలు అధికారులకు ఫిర్యాదు చేశారు. రామచంద్రపాలెంలో డ్వాక్రా మహిళలకు పిల్లలు లేకపోయినా ఇతర పిల్లల పేరుతో ఉపకార వేతనాలు స్వాహా చేసినట్టు గుర్తించారు. అలాగే లింగాపురంరలోమొక్కల పెంపకం నిధులు స్వాహా, ఆక్సాహెబ్‌పేటపంచాయతీలో మట్టిరోడ్డు నిర్మాణంలో కొలతలు ఉన్నట్టు గుర్తించారు. పీకేపల్లిలో వేసిన కొబ్బరి మొక్కలు పూర్తిగా చనిపోయినట్టు గుర్తించారు. సుంకపూర్‌లో జరిగిన అభివృద్ధి పనుల్లో కొలతలు సగానికి పైగా తేడా ఉండడంతో ఉన్నతాధికారులకు రికవరీ రాశారు.కె. వెంకటాపురంలోనూ ఉపకార వేతనాలు, పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరిగినట్టు గుర్తించారు. కోటవురట్ల పంచాయతీకి సంబంధించి ఏటికాలువ పూడికతీత, మరమ్మతుకు నిధు ల మంజూరులో జాప్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు వరినాట్లు వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఏపీడీ ఆనందరావు, క్లస్టర్ అధికారి శ్రీనివాసరావు ఎంపీడీవో సుబ్బలక్ష్మి, ఏపీవో నాగరాజు, వెలుగు ఏపీఎం కరుణానిధి, తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేస్తున్న అధికారులు

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నక్కపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్పొరేషన్ల రుణాల మంజూరుకు సంబంధించి గురువారం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ లావణ్య అధ్యక్షతన జరిగిన వేంపాడు ఏపీజీవీబీ, నక్కపల్లి ఐవోబీ బ్యాంకుల పరిధిలోని అభ్యర్థులకు ఇంట ర్వ్యూలు చేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు వేణుగోపాల్, రంగనాయకులు, మండల పరిషత్ చీఫ్ అడ్వయిజర్ కళ్లేపల్లి బాబ్జీ రాజు, ఈవోఆర్‌డీ పీఎస్ కుమార్, టీడీపీ, బీజేపీ నాయకులు దేవవరపు శివ, గట్టెం నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్లతో సమావేశం

నక్కపల్లి : నియోజకవర్గంలోని 37 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లోని విద్యార్థుల వివరాలను జ్ఞాన భూమి పోర్టల్‌లో నమోదు చేస్తున్నామని ఏఎస్‌డబ్ల్యూవోవీఆర్ఎన్ మూర్తి తెలిపారు. గురువారం ఆయన నక్కపల్లి బాలుర వసతిగృహంలో వసతి గృహాల సంక్షేమ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డెన్లు కళాశాలలకు వెళ్లి కొత్త, పాత విద్యార్థుల రిజిస్ట్రేషన్, ఇతర వివరాలను జ్ఞానభూమి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. బీసీ కళాశాలలకు వచ్చే నెల ఒకటో తేదీ నుంచి బయోమెట్రిక్ హాజరు అమల్లోకి వస్తుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, ఎల్ఈడీ బల్బులు, ఫ్యాన్లు, పుస్తకాలు అందజేశారు. ఈ సమావేశంలో స్థానిక వసతి గృహ సంక్షేమాధికారి బాబా, పాల్గొన్నారు.

ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి జాతర



అమ్మవారికి దర్శించుకుంటున్న భక్తులు

ఎస్.రాయవరం(నక్కపల్లి) : మండలంలోని ఒమ్మవరం గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి జాతర గురువారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో వలంటీర్లుమంచినీరు సరఫరా చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. సాయంత్రం గ్రామంలో పెద్ద ఎత్తున తీర్థం సాగింది.వీధుల్లో ఏర్పాటు చేసిన లైటింగ్, పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులు

నక్కపల్లి : మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని వైస్ ఎంపీపీ వైబోయిన రమణ అన్నారు. గురువారం ఆయన గొడిచెర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. పాఠశాలలో ఎనిమిదేళ్లు పని చేసిన టీచర్ ఉమాదేవికి బదిలీ కావడంతో ఆమె వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తున్నారని, పాఠశాలల అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో డీవీడీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'పేట'లో చవితి సందడి

పాయకరావుపేట : వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని మార్కెట్ గురువారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. పట్టణంతో పాటు తూర్పుగోదావరి జిల్లా తుని మార్కెట్లు కొనుగోలుదారులతో కిక్కిరిసాయి. తాండవపై వంతెనపై గంటల తరబడి ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా గత ఏడాది కంటే ఈసారి పూజా సామగ్రి ధరలు చుక్కలు చూపాయి. ఏ వస్తువు పట్టుకున్నా..రూ.20 పైమాటే చెబుతుండడంతో సామాన్యులు ఇబ్బంది పడ్డారు.



కొనుగోలుదారులతో సందడిగా ఉన్న మార్కెట్

పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థల పరిశీలన



నక్కపల్లిలో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నక్కపల్లి : నక్కపల్లి పోలీస్ క్వార్టర్స్‌కు ఆనుకుని వున్న ఖాళీ స్థలంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం అధికారులు, పెట్రోల్ బంకు ఏర్పాటుకు ముందుకొచ్చిన వ్యాపార వేత్తల బృందం సీఐ సీహెచ్ రుద్రశేఖర్, ఎస్ఐ సింహాచలం ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పెట్రోల్ బంకు ఏర్పాటువల్ల తలెత్తే ఇబ్బందులపై స్థానిక వ్యాపారులు కక్కిరాల అప్పారావు, మామిడి తాతాజీ,. నక్కపల్లి మాజీ ఉప సర్పంచ్ వీసం నానాజీ, తదితరులతో చర్చించారు.



ఘనంగా మరిడిమాంబ పండుగ

కోటవురట్ల : కోటవురట్ల, కె. వెంకటాపురం గ్రామాల్లో గురువారం మరిడిమాంబ పండుగ ఘనంగా జరిగింది. కోటవురట్ల వరహా నది ఒడ్డున ఉన్న మరిడిమాంబ ఆలయానికి భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. గెడ్డం బుజ్జి, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, ఏటికొప్పాక సుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ సాగి రామభద్రరాజు, అమ్మవారికి పూజలు చేశారు.

రూ. 230 కోట్లతో ఉపాధి పనులు

కోటవురట్ల : జిల్లాలో ఇప్పటివరకు రూ.230 కోట్లలతో ఉపాధి పనులు చేపట్టామని ఆ పథకం ఏపీడీ ఆనందరావు తెలిపారు. గురువారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు.జిల్లాలో 2.5 లక్షల మందికి ఉపాధి పనులు కల్పిస్తే అందులో 30 వేల మందికి వంద రోజులు పనులు కల్పించామన్నారు. కూలీలకు 52 కోట్ల రూపాయలు వేతనాలు బకాయి ఉన్నామని చెప్పారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం బకాయిలకు సంబంధించిన 75 శాతం నిధులు మంజూరయ్యాయని, మిగతా 25 శాతం నిధులు కేంద్ర బృందాల తనిఖీ తరువాత విడుదల చేస్తారన్నారు. గత ఏడాది 1.8 కుటుంబాలకు వంద రోజులు పని దినాలు కల్పించడంతో జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు.

సస్యరక్షణతో తెగుళ్ల నివారణ

పాయకరావుపేట : వరినాట్లు వేస్తున్న రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే పంటను చీడపీడల నుంచి రక్షించుకోవచ్చునని ఏఓ సౌజన్య సూచించారు.గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నాట్లు వేసేటప్పుడు దమ్ములో భాస్వరం వేస్తే భూసారం పెరుగుతుందన్నారు.నారుతీతకు వారం రోజుల ముందు మడిలో కార్బోఫ్యూరాన్ గుళి కలు చల్లితే కాండం తొలిచే పురుగును నివారించవచ్చునన్నారు.

తాండవ నదిలో జలకళ



ఆనకట్టల మధ్య స్టోరేజ్ ఏరియా



ఈదటం వద్ద వరినాట్లు వేస్తున్న కూలీలు

పాయకరావుపేట : తాండవ నది ఎగువ ప్రాంతంలో కొద్ది రోజులుగా పడుతున్న వర్షాలకు నదిలోకి భారీగా నీరు చేరుతోంది. పట్టణ పరిధిలోని నదిపై ఉన్న ఆనకట్టలు ఎర్ర నీటిలో కళకళలాడుతున్నాయి. గురువారం పాయకరావుపేట వద్ద భూమి, ముఠా ఆనకట్టల వద్దకు అధికంగా నీరు చేరింది. దీంతో ఆయా కాలువల పరిధిలోని రైతులు ఖరీఫ్ పనులను ముమ్మరం చేశారు. ఒకటి రెండు రోజుల్లో శివారు భూములకు కూడా నీరు చేరే అవకాశం ఉండడంతో నాట్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ - లై
తులసీ చిత్రమందిర్ - నేనే రాజు నేనే మంత్రి
పరమేశ్వరి - జయ జానకి నాయక

అధ్వాన రోడ్డుతో అవస్థలు

- గొల్లలపాలెం -కుంచవానిపాలెం మార్గానికి కలగని మోక్షం
- మట్టి రోడ్డుతో రాకపోకలకు ఇబ్బంది
- శంకుస్థాపన చేసి పది నెలలైనా ప్రారంభం కాని పనులు


తారురోడ్డు నిర్మాణానికి వేసిన శిలాఫలకం


వర్షానికి చిత్తడిగా మారిన రోడ్డు

మునగపాక : మండలంలోని గొల్లలపాలెం-కుంచవానిపాలెం రోడ్డు అధ్వానంగా ఉండడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు మొత్తం రాళ్లు తేలిపోయి, పెద్ద పెద్ద గోతులతో ఉండడంతో నరక యాతన అనుభవిస్తున్నారు.దీన్ని తారురోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం కోటి 50 లక్షల రూపాయల ప్రపంచ బ్యాంకు నిధులు మంజూరు చేసింది.ఈమేరకు పది నెలల క్రితం శిలా ఫలకం కూడా వేశారు. కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు. దీంతో వర్షం పడితే రోడ్డు చిత్తడిగా మారుతోంది. ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తోంది. ఈ విషయమై పంచాయతీరాజ్ డీఈ రవికుమార్ వద్ద ప్రస్తావించగా గతంలో కాంట్రాక్ట్ రద్దయిందని, మళ్లీ టెండర్లు పిలిచి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వర్షా కాలం వస్తే నరకమే

మొల్లి అప్పలరాజు



మట్టి రోడ్డు కావడంతో ఏ మాత్రం వర్షం పడినా బురదమయమవు తోంది. రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నాం.వర్షాకాలంలో ఈ రోడ్డులో ప్రయాణం చేయడం నరకమే. వర్షాలు పడక ముందే తారు రోడ్డు పనులు ప్రారంభమవుతాయని అనుకున్నాం. కానీ ఇప్పటివరకు చేపట్టలేదు.

శిలా ఫలకానికే పరిమితం

మొల్లి వెంకునాయుడు



మట్టి రోడ్డు తారురోడ్డుగా మారుతుందంటే ఎంతో సంతోషించాం. పది నెలల క్రితమే పనులు ప్రారంభిస్తామని చెప్పినప్పటికీఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఈ మార్గంలో ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కొత్తూరు : హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తర కోస్తా జిల్లాల ధర్మప్రచారక్ రేజేటి ధర్మాచార్యులు అన్నారు. సత్యనారాయణపురం కల్యాణగిరిపై గురువారం ఏర్పాటైన దళిత సమ్మేళనంలో మాట్లాడారు. మండలంలోని ప్రతి దేవాలయంలో భజనలు, సామూహిక హారతి, కుంకుమ పూజలు, నిత్య దిపారాధన నిర్వహించడం ద్వారా దళిత సమ్మేళనాన్ని సాధించవచ్చాన్నారు. దళిత కాలనీల్లో నూతన దేవాలయాలు నిర్మించడం, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయడం తదితరాల ద్వారా హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక కార్యదర్శి బోయిన నాగేశ్వరరావు, గంగుపాం నాగేశ్వరరావు, కన్నయ్యనాయుడు, శేషగిరిరావు, గంగాధర్‌లతో పాటు సుమారు దళిత నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గొయ్యి

రాంబిల్లి: రాంబిల్లి జంక్షన్ సమీపంలో నేవీ రోడ్డుకు ఒకవైపు మదుం కల్వర్టుకు ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా ఉంది. ఈ రోడ్డును నేవీ రోడ్డుగా అభివృద్ధి చేసిన అధికారులు మదుం కల్వర్టుకు పడిన గొయ్యి వద్ద ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టలేదు. దీంతో నిత్యం వాహనాల రాకపోకలుతో రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయప డుతున్నారు. ఏడాదిగా ఈ సమస్య ఇలాగే ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. తక్షణమే సంబంధిత అధికారలుఉ స్పందించి గొయ్యి వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


రాంబిల్లి జంక్షన్ సమీపంలో కల్వర్టుకు ఏర్పడిన గొయ్యి

చెరువులను తలపిస్తున్న రోడ్లు

- వాడనార్సపురంలో అధ్వానంగా రోడ్లు
- రాకపోకలకు స్థానికుల అవస్థలు


వాడనర్సాపురంలోని ప్రధాన వీధిలో దుస్థితి




ఏ వీధిలో చూసినా.. ఇదే పరిస్థితి

రాంబిల్లి : మండలంలోని వాడనర్సాపురం గ్రామంలోని రోడ్లు మత్స్యకారుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. రోడ్లన్నీ రాళ్లే తేలిపోయి పెద్ద పెద్ద గోతులతో ఉండడంతో స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. సుమారు రెండు వేలు జనాభా ఉన్న ఈ గ్రామంలో డ్రైనేజీలు లేకపోవడంతో పాటు గ్రామంలో కొంతమేర లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వర్షం పడిన ప్రతిసారి ఇబ్బందులు ఏర్పడు తున్నాయి. ముఖ్యంగా రోడ్లపై నీరు నిలిచిపోతుండడంతో చెరువులను తలపిస్తున్నాయి. వివేకానంద విగ్రహం నుంచి తీరానికి వెళ్లే రోడ్డుపై నీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. ఈ రోడ్డులోనే మత్స్యకారులు అధికంగా రాకపోకలు సాగిస్తుంటారు.రోడ్డును కొంతమేర సీసీరోడ్డుగా అభివృద్ధి చేశారు. కానీ ఇరువైపులా కాలువలు నిర్మించకపోవడంతో వర్షం నీరు నిలిచిపోయింది.

నకిలీ నోటుతో వ్యాపారికి బురిడీ



ఎలమంచిలి : పట్టణంలో గురువారం జరిగిన వారపు సంతలో కోళ్ల వ్యాపారికి ఓ వ్యక్తి నకిలీ రూ. 2 వేలు నోటు ఇచ్చి బురిడీ కొట్టాడు. బాధిత రైతు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మున్సిపాలిటీలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కర్రి చిన్నోడు అనే రైతు ఎప్పటిలాగానే తన వద్ద ఉన్న కోళ్లను వారపు సంతలో విక్రయించేందుకు తీసుకువచ్చారు. కోడి కావాలంటూ ఓ వ్యక్తి తన వద్దకు వచ్చి కోడిని 500 రూపాయలకు బేరమాడి తీసుకుని 2 వేల రూపాయల నోటు ఇచ్చారు. తన వద్ద పెద్దనోటుకు చిల్లర లేదని చెప్పడంతో నోటు మార్చిరా ఇక్కడే ఉంటానని చెప్పి తనకు నకిలీ నోటు ఇచ్చి పరారయ్యాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు ఆయన చెప్పారు.

అచ్యుతాపురంలో రూ200 నోటు



అచ్యుతాపురం : అచ్యుతాపురం మండల కేంద్రంలో శుక్రవారం రూ.200, రూ. 50 నోట్లు కనిపించాయి. దేశ వ్యాప్తంగా చిల్లర కొరత ఉండడంతో రిజర్వ్ బ్యాంక్ రూ. 200 నోటు విడుదల చేసింది. పాత వెయ్యి రూపాయల నోటు రద్దు చేసిన తరువాత 2 వేల నోట్లు విడుదల చేసిన తర్వాత ప్రజలు చిల్లర దొరక్క నానా ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్య పరిష్కారానికి చిన్న నోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం రూ. 200 నోటు విడుదల చేయనున్నారు.

మల్లవరంలో పశువైద్య శిబిరం

మునగపాక : మల్లవరం గ్రామంలో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం జరిగింది. శిబిరాన్ని పాల సంఘం అధ్యక్షుడు అప్పికొండ అప్పలస్వామినాయుడు ప్రారంభించారు. శిబిరంలో పశు వైద్యులు డాక్టర్ రాఘవమ్మ, కృష్ణమూర్తినాయుడు 68 పశువులకు చికిత్స చేసి, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ సూపర్‌వైజర్ ఆర్‌పీఎస్ అప్పారావు, యల్లపు సూరిఅప్పారావు, పీఎస్ అప్పారావు, పాల్గొన్నారు.

భయం భయంగా చెక్క వంతెనపై రాకపోకలు


ప్రమాదకరంగా ఉన్న చెక్క వంతెన

మునగపాక : మునగపాక నుంచి సూరిశెట్టి వారి పొలాలకు వెళ్లేందుకు సరైన మార్గం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. అనకాపల్లి ఆవ కాలువపై నెయ్యిల వీధి నుంచి సూరిశెట్టి వారి పొలాలకు వెళ్లేందుకు రైతులు సొంతంగా చెక్కల వంతెన ఏర్పాటు చేసుకున్నారు. అయితే వంతెనకు ఏర్పాటు చేసిన చెక్కలు జారిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. కానీ వేరే మార్గం లేక రైతులు ఆ వంతెనపై నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. మహిళలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. పాలకులు చెక్కల వంతెన స్థానంలో బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చినా.. అది కార్యరూపం దాల్చలేదు.

ఘనంగా మరిడిమాంబ పండగ



కశింకోట రూరల్ : తాళ్లపాలెంలో గురువారం మరిడిమాంబ పండగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వేకువ జాము నుంచి విశేష పూజలు ప్రారంభమయ్యాయి.

సినిమా గైడ్

వెంకటేశ్వర- అర్జున్‌రెడ్డి
శ్రీసత్య - లై
రాజా - జయ జానకి నాయక
షిర్డీసాయి - ఆనందో బ్రహ్మ
పర్తిసాయి- ఫిదా
రామచంద్ర : నేనే రాజు నేనే మంత్రి
శ్రీసత్యనారాయణ : వివేకం

వాడవాడలా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

అనకాపల్లి టౌన్ : వినాయక చవితి సందర్భంగా పట్టణంలో పలువురు వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. దుర్గాలాడ్జి రోడ్డు పెట్రోల్ బంకు వద్ద కేఎస్‌ఆర్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ఆధ్వర్యంలో కొణతాల మోహన్ మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. మెయిన్ రోడ్డులోని కన్యకాపరమేశ్వరీ ఆలయం జంక్షన్ వద్ద బంగారు వర్తకుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మట్టి ప్రతిమలను పట్టణ సీఐ సంపతిరావు విద్యాసాగర్ పంపిణీ చేశారు. సంఘ ప్రతినిధులు కొణతాల రాజేంద్ర, విల్లూరి శ్రీనివాసరావు, తలారి లక్ష్మి ప్రసాద్, బుద్ద శ్రీనివాసరావు, పీలా మోహన్, కర్రి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీ విశాఖ నగరశాఖ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర ఆధ్వర్యంలో భారీ ఎత్తున వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. వినాయక నిమజ్జనోత్సవ కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి పాల్గొన్నారు. నెహ్రూచౌక్‌లో అనకాపల్లి ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఎక్సైజ్ సీఐ వి.రవికుమార్, పట్టణ సీఐ సంపతిరావు విద్యాసాగర్‌లు ప్రారంభించారు.



కశింకోట పాఠశాలలో..

డీవీఎన్ విద్యార్థుల అవగాహన ర్యాలీ

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలంటూ దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.శ్రీధర్‌రావు, ఎన్.నర్సింహమూర్తి, ప్రదీప్ పాల్గొన్నారు.

నెహ్రూచౌక్ : గాంధీనగరంలో వైఎస్సార్ సీపీ నాయకుడు జాజుల రమేష్ ఆధ్వర్యంలో గడప గడపకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం



పట్టణంలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న విద్యాసాగర్

చేపట్టారు. నాయకులు జానకిరామరాజు, సూరిశెట్టి రమణ అప్పారావు, వేగి త్రినాథ్, ఎం.శ్రీను, గైపూరి రాజు, మామిడి నూకరాజు, నాయుడు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పందించే హృదయం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులతో పాటు హెచ్‌ఎం మేరీగంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కశింకోటలో వేగి జగ్గారావు ఆధ్వర్యంలో సుమారు 500 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. అలాగే కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కశింకోటలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

26 నుంచి ఆర్టీసీయే పార్శిల్ రవాణా

అనకాపల్లి టౌన్ : ఆర్టీసీ బస్సుల్లో పార్శిల్స్‌ను శనివారం నుంచి సంస్థే నిర్వహించనుందని అనకాపల్లి డిపో మేనేజర్ వి.ప్రవీణ తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏఎన్‌ఎల్ పార్శిల్ సర్వీసు అగ్రిమెంట్ ఈ నెల 26తో పూర్తవుతున్నందున ఆ రోజు నుంచే ఆర్టీసీ పార్శిల్ రవాణా చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం ఏఎన్‌ఎల్ పార్శిల్ కౌంటర్ ఉన్న చోటనే తమ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్రంలోనే కాకుండా ఆర్టీసీ సర్వీసులు వెళ్లే ప్రదేశాలకు పార్శిల్ రవాణా చేపట్టనున్నట్లు వివరించారు. ఆర్టీసీ ఆదాయం పెంపులో భాగంగా పార్శిల్ రవాణాను సంస్థే నిర్వహించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.

విద్యార్థులకు సరిపడా బస్సులు నడపండి



అనకాపల్లి టౌన్ : విద్యార్థులకు సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు గురువారం అనకాపల్లి ఆర్టీసీ డిపో అధికారులను కోరారు. ఈ మేరకు అసిస్టెంట్ మేనేజర్ అజయ్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. కొత్తపట్నం నుంచి అనకాపల్లికి ప్రత్యేకంగా బడి బస్సు నడపాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్.వి.నాయుడు, కె.నర్సయ్యలు విజ్ఞప్తి చేశారు. అలాగే, ఎలమంచిలి నుంచి నక్కపల్లి వరకు బస్సు సౌకర్యం కల్పించాలని, ఎలమంచిలి, అచ్యుతాపురం మండల కేంద్రాల్లో విద్యార్థులకు బస్ పాస్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఏడీఎంను కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు వై.అప్పలరాజు, శివాజీ ఉన్నారు.

ప్రమాదాల నివారణపై వైద్యాలయంలో అవగాహన



అనకాపల్లి టౌన్ : ఎన్టీఆర్ వైద్యాలయంలో అగ్నిమాపక శాఖ అధికారులు అగ్ని ప్రమాదాల నివారణపై గురువారం అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగినప్పుడు వాటిని నివారించే పరికరాలతో అగ్నిమాపక శాఖ ఇన్‌చార్జి అధికారి బి.అప్పలనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది వైద్యులు, ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించారు.

హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కొత్తూరు : హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తర కోస్తా జిల్లాల ధర్మ ప్రచారక్ రేజేటి ధర్మాచార్యులు అన్నారు. సత్యనారాయణపురం కల్యాణ గిరిపై గురువారం ఏర్పాటైన దళిత సమ్మేళనంలో మాట్లాడారు. మండలంలోని ప్రతి దేవాలయంలో భజనలు, సామూహిక హారతి, కుంకుమ పూజలు, నిత్య దిపారాధన నిర్వహించడం ద్వారా దళిత సమ్మేళనాన్ని సాధించవచ్చాన్నారు. దళిత కాలనీల్లో నూతన దేవాలయాలు నిర్మించడం, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయడం తదితరాల ద్వారా



మాట్లాడుతున్న ధర్మాచార్యులు

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక కార్యదర్శి బోయిన నాగేశ్వరరావు, గంగుపాం నాగేశ్వరరావు, కన్నయ్యనాయుడు, శేషగిరిరావు, గంగాధర్‌లతో పాటు సుమారు దళిత నాయకులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన జగదీశ్వరరావు



అనకాపల్లి టౌన్ : విశాఖ పర్యటనకు గురువారం విచ్చేసి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌ను పార్టీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు జగదీష్ విలేకరులకు తెలిపారు.

జీఎస్‌టీతో సామాన్యులపై పెనుభారం

▪ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల ఆందోళన ▪ 28న నిరసన చేపట్టేందుకు నిర్ణయం

అనకాపల్లి టౌన్ : కేంద్ర ప్రభుత్వం జూలై ఒకటో తేదీ నుంచి అమలులోకి తీసుకువచ్చిన జీఎస్‌టీ విధానం సామాన్యులపై పెనుభారంగా మారిందని సీపీఎం డివిజన్ కన్వీనర్ ఎ.బాలకృష్ణ అన్నారు. అబ్దుల్ కలాం సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఇక్కడ జీఎస్‌టీతో సామాన్యుల వెతలు అంశంపై ఏర్పాటైన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. జీఎస్‌టీ వల్ల పేద ప్రజలపై భారం తగ్గుతుందని, నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం చెప్పిందన్నారు. రెండు నెలలు కావస్తున్నా పరిస్థితి ప్రభుత్వ ప్రకటనకు భిన్నంగా ఉందన్నారు. సామాన్యులు నిత్యం వినియోగించే పాలు, పంచదార వంటి వస్తువుల ధరలు కూడా జీఎస్‌టీ వల్ల పెరిగాయన్నారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 28న నెహ్రూచౌక్‌లో నిరసన తెలియజేయాలని వక్తలంతా తీర్మానించింది. ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆళ్ల ప్రవీణ్, కోరిబిల్లి శంకరరావు, మొల్లి రమణబాబు, వియ్యపు సన్యాసిరావు, పిళ్లా అజయ్, చిన్ని యాదవ్, శివ, సురేంద్ర పాల్గొన్నారు.



విశాఖ విచ్చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీ రాజ్, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు డాక్టర్ కె.విష్ణుమూర్తి, డాక్టర్ కేవీ సత్యవతిలు మట్టి వినాయక విగ్రహాన్ని అందిస్తున్న దృశ్యం

రోటరీ క్లబ్ చైర్మన్‌గా తాకాశి



అనకాపల్లి టౌన్ : పట్టణంలో నూతనంగా ఏర్పాటైన రోటరీ క్లబ్ చైర్మన్‌గా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ తాకాశి ఉమామహేశ్వరరావు నియమితులయ్యారు. అధ్యక్షునిగా శ్రీరాందాసు గోవిందరావు, కార్యదర్శిగా కొణతాల వెంకటరావులను నియమించారు. రోటరీ క్లబ్ ఆఫ్ యెలైట్ క్లబ్‌గా ఏర్పడిన కమిటీ ఈ నెల 26న న్యూ కాలనీలోని పాలూరి చిదంబరం రోటరీ హాల్‌లో ప్రమాణ స్వీకారం చేయనుందని ఉమామహేశ్వరరావు తెలిపారు.

వైద్యాలయానికి ఎట్టకేలకు ఫ్రీజర్ బాక్స్‌లు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనకాపల్లి టౌన్ : అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి ఎట్టకేలకు ఫ్రీజర్ బాక్సులు అందుబాటులోకి వచ్చాయి. రెండు నెలలుగా మార్చురీ గదిలో ఫ్రీజర్లు పనిచేయక మృతదేహాలను బయట విడిపెట్టేవారు. అందులో అనాథ మృతదేహాలను రోజుల తరబడి గదిలో ఉంచడం వల్ల దుర్వాసన వెద జల్లేది. దీంతో గత నెల 18న 'ఎన్టీఆర్ వైద్యాలయంలో దుర్వాసన' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని ప్రచురించింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా ఆస్పత్రుల కో-ఆర్డినే



టర్ డాక్టర్ బి.కె.నాయక్‌లు వైద్యాధికారులతో సమావేశమయ్యారు. వైద్యాలయానికి అవసరమైన పరికరాలను ఆస్పత్రి అభివృద్ధి నిధుల నుంచి కొనుగోలు చేయాలని నిర్ణయించారు. దీంతో కొత్తగా రెండు ఫ్రీజర్ బాక్స్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు.

గ్లైరిసిరియా మొక్కలతో పొలానికి మేలు

కొత్తూరు : గ్లైరిసిరియా మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారాన్ని పెంపొందించుకోవచ్చునని నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు సూచించారు. గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా సీతానగరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పచ్చిరొట్ట మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి గ్రామంలో నాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్లైరిసిరియా మొక్కల వల్ల రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి భూసారాన్ని పెంచవచ్చునన్నారు. ఈ మొక్కల నుంచి ఏడాదికి 100 నుంచి 125 కిలోల పచ్చిరొట్ట వస్తుందని, దీనిని వంట చెరకుగా కూడా ఉపయోగించవచ్చని వివరించారు. అనంతరం గ్రామంలో పచ్చని చెట్టు - ప్రగతి మెట్టు నినాదంతో ర్యాలీ నిర్వహించారు.

పాడేరు మార్కెట్‌లో...

చవితి సందడి



వినాయక చవితి సందర్భంగా పాడేరు మార్కెట్ కిటకిటలాడింది. మన్యంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు తమకు కావాల్సిన కొబ్బరి కాయలు, పువ్వులు కొనుగోలు చేశారు. వినాయక విగ్రహాలతోపాటు అన్ని రకాల పూజా సామగ్రి, కొబ్బరి కాయలు పళ్లు ధరలు పెరిగాయి.

- **పూజా సామగ్రి కొనుగోలుకు తరలివచ్చిన గిరిజనులు**
- **దుకాణాల రద్దీ**
- **పెరిగిన కొబ్బరి, అరటి పండ్ల ధరలు**

పాడేరురూరల్: వినాయక చవితి సందర్భంగా గురువారం పాడేరు మార్కెట్‌లో సందడి నెలకొంది. మన్యంలోని జి.మాడుగుల, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలకు చెందిన గిరిజనులు చవితి పూజ సామగ్రి, వినాయక విగ్రహాలు కొనుగోలు కోసం రావడంతో దుకాణాలన్నీ కిటకిటలాడాయి. పట్టణంలోని మార్కెట్‌కు ఇరువైపులా వ్యాపారులు చవితి సామగ్రి అమ్మకం కోసం ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేశారు. చిరుజల్లులు ఒక పక్క నుంచి కురుస్తున్నప్పటికీ వివిధ గ్రామాలు, మండలాల నుంచి వచ్చిన ప్రజలు వినాయక విగ్రహాలు, పూజసామగ్రి, మండపాల డేకరేషన్ సామగ్రిని భారీ స్థాయిలో కొనుగోలు చేశారు. వినాయక విగ్రహాలను వాహనాల్లో తరలించారు. పూజకు అవసరమయ్యే పండ్లు, పువ్వులు, డెకరేషన్ సామగ్రిని అధిక ధరలకు అమ్మకాలు చేశారు. కొబ్బరి కాయలు, పండ్లుతోపాటు పూజసామగ్రికి ఈ ఏడాది గిరాకీ మరింత పెరిగింది. రూ.15 నుంచి రూ.20 ధర పలికే కొబ్బరికాయలు గురువారం రూ. 20 నుంచి రూ. 30 కి అమ్మకాలు చేశారు. అరటిపళ్లు డజన్ రూ. 30 నుంచి రూ. 60కి పెరిగింది. పూజా సామగ్రి ధరలు విపరీతంగా పెరిగాయి.

సీలేరులో...

సీలేరు : వినాయక చవితి సందర్భంగా సాయంత్రం స్థానిక మార్కెట్ కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనులు వినాయక విగ్రహాలు, పూజ సామగ్రి, అలంకరణ వస్తువులు, కొబ్బరి కాయలు, పండ్లు కొనుగోలు చేశారు. దీంతో దుకాణాలన్నీ కిటకిటలాడాయి. పూజ సామగ్రి ధరలు విపరీతంగా పెరిగాయని పలువురు గిరిజనులు తెలిపారు.



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న దుకాణం



సీలేరు మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్న గిరిజనులు

గణపతి నవరాత్రులకు

మండపాల ముస్తాబు



పాడేరులో ఏర్పాటు చేసిన మండపం

పాడేరు రూరల్/సీలేరు : పాడేరు పట్టణంలోని ప్రతి వీధిలో చవితి ఉత్సవాలకు మండపాలను ముస్తాబు చేస్తున్నారు. విద్యుత్ అలంకరణలు చేస్తున్నారు. పట్టణంలోని సినిమాహాలు సెంటర్, పాతబస్టాండ్, సతకంపట్టు, గుడివాడ, లోచలిపుట్లు, పాతపాడేరు, కొత్తపాడేరు, తలారిసింగి సాయిబాబా ఆలయ ప్రాంతాల్లో భారీ విగ్రహాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు. సీలేరు మండలంలో గణపతి ఉత్సవాలకు ఆయా కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. స్థానిక వర్తక సంఘం కార్యాలయం వద్ద, జెన్‌కో కార్మికులు డీఏవీ పాఠశాల మైదానంలో, అల్లూరి వీధుల్లో పందిళ్ళను వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించే పనిలో నిమగ్నమయ్యారు. స్థానిక బాలుర గురుకుల పాఠశాల, ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలల్లో కూడా వినాక నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాటు చేశారు. దుర్గావీధి, శివాలయం వీధి, శ్రీనివాసనగర్‌ల్లో కూడా పలు చోట్ల వినాయక చవితి ఏర్పాట్లు చేస్తున్నారు.



సీలేరులో ఏర్పాట్లు చేస్తున్న యువత

అక్టోబర్ ఆరు నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలి : డీఎస్పీ మహేంద్ర

పాడేరురూరల్: విజయనగరం రాజీవ్ గాంధీ స్పోర్స్ స్టేడియంలో అక్టోబర్ 6వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుందని, గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ మాతె మహేంద్ర అన్నారు. గురువారం ఆయన స్థానిక డీఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న 17 సంవత్సరాల 6 నెలలు వయస్సు దాటి 23 ఏళ్లలోపు వయస్సుగల యువకులు పాల్గొనాలని కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు వచ్చే నెల 20వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఆన్‌లైన్ చేయించాలని,



ఇంటర్ నెట్ సదుపాయం లేని యువకులు ఆయా మండలాల్లో ఉన్న పోలీసు స్టేషన్‌కు పూర్తి వివరాలతో వెళితే పోలీసు అధికారులు వాటిని ఆన్‌లైన్ చేస్తారన్నారు. సమావేశంలో సీఐ కొండపల్లి అప్పలనాయుడు పాల్గొన్నారు.

గిరిజన అభివృద్ధికి కృషి

ఎంపీపీ వరహాలమ్మ

జి.మాడుగుల: గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఎంపీపీ వరహాలమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు మౌలిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు మాత్రం ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు చేపడుతుందని విమర్శించారు. గ్రామాల్లోని సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు వివరించాలన్నారు. సమావేశంలో కార్యకర్తలు పాల్గొన్నారు.



గణపతి మట్టి ప్రతిమల పంపిణీ

చింతపల్లి: చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో డీసీసీ అధ్యక్షుడు పసుపులేటి బాలరాజు 200 మట్టి వినాయక ప్రతిమలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి విగ్రహాలనే వినియోగించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పంపిణీ చేసిన వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఉగ్రంగి లక్ష్మణరావు, సర్పంచ్‌లు సాగిన దేవుడమ్మ, అప్పలమ్మ, పార్టీ సీనియర్ నాయకులు వంతల సుబ్బారావు, కృష్ణపడాల్, మొట్టడం బాలరాజు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఎంపీడీవో మధుమోహన్‌కుమార్

పాడేరురూరల్: గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో ఉబ్బేటి మధుమోహన్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని మోదాపల్లి మినుములూరు గ్రామ పంచాయతీలను సందర్శించారు. ఈ సందర్భంగా మోదాపల్లి గ్రామంలో చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులు వెంటనే స్పందించి మరుగుదొడ్డు నిర్మాణాలను పూర్తి చేసుకోవాలన్నారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అర్హులకు సకాలంలో పౌష్టికారం అందించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదే విధంగా పాఠశాలను సందర్శించి రికార్డులు పరిశీలించి మధ్యాహ్న భోజన పథకం అందించే తీరును పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం మోదాపల్లి పంచాయతీ సర్పంచ్ డిప్పల అరుణకుమారి అధ్యక్షతన గ్రామసభను ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం సంకల్ప సిద్ధి ప్రతిజ్ఞ చేపట్టారు. అనంతరం మినుములూరు పంచాయతీలో పర్యటించారు. అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులను పరామర్శించారు. ఆస్పత్రి రికార్డులను తనిఖీ చేశారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. పర్యటనలో ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శంకరరావు పాల్గొన్నారు.



సంకల్ప సిద్ధి ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు



ఆస్పత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ


కె.కోటపాడు రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు


దేవరాపల్లిలో వర్షం కురుస్తున్న దృశ్యం

ముంచెత్తిన వాన

- పొంగి ప్రవహిస్తున్న వాగులు
- చెరువులకు జలకళ
- ఊపందుకున్న దమ్ములు, నాట్లు

కె.కోటపాడు: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. చెరువుల్లో నీరు చేరింది. పంట కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. వరి పొలాల్లో నీరు చేరింది. మండలంలోని గొండుపాలెం పెద్దగెడ్డ, చౌడువాడ చిట్టిగెడ్డ, కొరువాడలో కందిగెడ్డ, సింగందొరపాలెంలో గెడ్డ, కింతాడ శివారు గంగాభవానీపాలెంలో ఎర్రిగెడ్డ, గొల్లలపాలెం గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

మాడుగులలో....

మాడుగుల: మాడుగుల మండల కేంద్రంలో గురువారం వర్షం కురిసింది. సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారుపై నీరు ప్రవహించింది..

దేవరాపల్లిలో....

దేవరాపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. వరినారుమడులు ఎండిపోవడంతో పాటు వరినాట్లు పడని పల్లపు ప్రాంతాలకు వరినాట్లు నేటి నుంచి వేసేందుకు సరిపడా వర్షం పడింది. దీంతోపాటు సరుగుడు, కూరగాయల పంటలకు ఈ వర్షం ఉపయోగపడుతుందని రైతులు అన్నారు.

చీడికాడలో....

చీడికాడ: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వారం రోజులుగా వర్షాలు కురవక ఇబ్బందులకు గురవుతున్న రైతులకు ఈ వర్షంతో కొంత ఊరట లభించింది.

మండలాల్లో టీడీపీ కార్యాలయాలు అవసరం

అవసరమైతే సహకరిస్తాం : పైలా

మాడుగుల: మాడుగుల నియోజకవర్గ పరిధి మండలాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ జన్మభూమి కమిటీ సమన్వయకర్త పైలా ప్రసాదరావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన మాడుగులతోపాటు దేవరాపల్లి, చీడికాడ, కె.కోటపాడు మండలాల్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని చాలా కాలంగా కార్యకర్తలు కోరుతున్నారని తెలిపారు. ఇటీవలే మండల పార్టీ కమిటీలు కూడా ఏర్పాటయ్యాయని, వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రాల్లో అధికారులను కలుసుకొనేందుకు వచ్చే కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండేందుకు, సమీక్ష సమావేశాలు నిర్వహించేందుకు కార్యాలయం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గ కేంద్రం మాడుగులతోపాటు మిగతా మండలాల్లో కూడా టీడీపీ కార్యాలయాల ఏర్పాటుకు తాను స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నానని పేర్కొన్నారు. ఈ విషయంపై నాలుగు మండలాల పార్టీ మండల అధ్యక్షులతో తన ప్రతినిధులు కలిసి చర్చిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల్లోకి పూర్తిస్థాయిలో వెళ్లలేదని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిపై వివరిస్తామని తెలిపారు.

శతశాతం ఎంఆర్ వ్యాక్సినేషన్ : ఈశ్వర్‌ప్రసాద్


వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

మాడుగుల: కస్పా జగన్నాథపురం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో పిల్లలకు శతశాతం ఎంఆర్ వ్యాక్సిన్ వేశామని ఆ పీహెచ్‌సీ వైద్యాధికారి బి.ఈశ్వర్‌ప్రసాద్ అన్నారు. గురువారం మాడుగుల, మాడుగుల పంచాయతీ పరిధిలో గల రామచంద్రపురంలో పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 5,896 మందికి వ్యాకిన్ వేశామన్నారు. తొమ్మిది మంది ఏఎన్‌ఎమ్‌లు, నలుగురు సూపర్‌వైజర్లు, ఎంపీహెచ్‌వోతో ఏర్పాటు చేసిన బృందం మొత్తం 38 పాఠశాలలు, 43 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గల పిల్లలకు వ్యాక్సిన్ వేసిందన్నారు. ఎంపీహెచ్‌వో రవికుమార్, ఏఎన్‌ఎం విమల తదితరులు పాల్గొన్నారు.

ఆటకట్టుకుంటున్న వెయ్యి చేతుల గణనాథుడు



దేవరాపల్లి: మండల కేంద్రం దేవరాపల్లి, మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి సందడి ప్రారంభమైంది. దేవరాపల్లిలో రాజరాజేశ్వరి మోటార్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో వెయ్యి చేతుల 30 అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం విగ్రహాన్ని ప్రత్యేకంగా మట్టితో తయారు చేయించారు. ధరణి రక్షతి రక్షితః అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఈ భారీ వినాయక విగ్రహాన్ని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. కాగా, చవితిని పురస్కరించుకుని పూజ సామగ్రి కొనుగోలు దారులతో మార్కెట్లు కిటకిటలాడాయి.

మాడుగులలో చవితి సందడి

మాడుగుల: మాడుగుల మండల కేంద్రంలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గణేష్ ప్రతిమలు, పూజ సామగ్రి కొనుగోలు కోసం వచ్చిన వారితో గురువారం మార్కెట్ కిటకిటలాడింది.

ఘనంగా గంగమ్మ పండుగ

మాడుగుల: మాడుగుల మండల కేంద్రంలోని గంగమ్మ పండుగను స్థానిక పాలగెడ్డ ఆయకట్టు సంఘ రైతులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్థానిక ఉబ్బలింగేశ్వర ఆలయం వద్ద సమావేశమయ్యారు. అయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఓ పంటలకు అనుకూలంగా వర్షాలు కురవాలని అమ్మవారి పండుగ నిర్వహించుకున్నామన్నారు. అనంతరం రైతు సమస్యలపై చర్చించారు. ఓ ఒక్క రైతుకు కష్టం వచ్చినా రైతులంతా వారికి అండదండలుగా ఉండాలనే సంకల్పంతో ఐక్యంగా ఉండాలని కోరారు. మాడుగుల, కేజే పురం, బోయిపాడు గ్రామాలకు చెందిన పాలగెడ్డ ఆయకట్టు సంఘం రైతులు కలసికట్టుగా ఈ పండుగను జరుపుకున్నారు. ఉల్లాసంగా గడిపి వంటలు చేసుకొని వన భోజనాలు చేశారు.

మూలకు చేరిన మోటారు

- చుక్కనీరివ్వని కుళాయిలు
- కొరవడిన రన్నింగ్ వాటర్ సదుపాయం
- నిరుపయోగంగా మరుగుదొడ్లు
- మేడిచర్ల జడ్పీ స్కూల్ విద్యార్థుల అవస్థలు



నిరుపయోగమైన కుళాయిలు, మరుగుదొడ్లు

కె.కోటపాడు : మండలంలోని మేడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్ల సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం గ్రామంలోని బోర్లను ఆశ్రయిస్తున్నారు. 125మంది విద్యార్థులున్న ఈ పాఠశాల ఆవరణలో తాగునీటికి, మరుగుదొడ్లలో రన్నింగ్ వాటర్ కోసం మోటార్ వేశారు. వేసిన సంవత్సర కాలంలోనే మోటారు మరమ్మతులకు గురికావడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దాంతో కుళాయిలు అలంకార ప్రాయంగా మారాయి. రన్నింగ్ వాటర్ సదుపాయం లేకపోవడంతో మరుగుదొడ్లు నిరుపయోగమయ్యాయి. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు వీధుల్లో బోర్లు వద్దకు వెళ్ళి నీటిని తెచ్చుకుంటున్నారు. భోజనం చేసిన తరువాత కంచాలను అదే బోరు వద్దకు వెళ్లి కడుక్కుంటున్నారు. అయితే ఎంగిలి కంచాలను బోరు వద్ద కడగవద్దని గ్రామస్థులు హెచ్చరిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకుని మోటార్‌కు మరమ్మతులు చేయించి మంచినీరు, మరుగుదొడ్ల సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

కె.కోటపాడు : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలకు యువకులు, ఉత్సవ కమిటీల ప్రతినిధులు ఏర్పాట్లను పూర్తి చేశారు. గ్రామాల్లో భారీ మండపాలను సుందరంగా అలంకరించారు. కోటపాడు, చౌడువాడ, ఎ.కోడూరు, ఆనందపురం, కె.సంతపాలెం, తదితర గ్రామాల్లో భారీ విగ్రహాలను నెలకొల్పేందుకు యువకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రం కె.కోటపాడులో గురువారం వినాయక చవితి సందడి నెలకొంది. పలు గ్రామాల ప్రజలు పూజా సాగ్రి, వినాయకుని విగ్రహాల కొనుగోలుకు కోటపాడు తరలివచ్చారు. దాంతో ఉదయం నుంచి సాయంత్రం వరకూ కోటపాడు మెయిన్ రోడ్డు రద్దీగా మారింది. వినాయక చవితి సందర్భంగా పూలు, పండ్లు, కొబ్బరికాయల ధరలకు రెక్కలొచ్చాయి. వ్యాపారులు అధిక ధరలకు విక్రయించారు.

28న దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

మద్దిలపాలెం ఆర్టీసీ డిపో మేనేజర్ కవిత • పలువురికి వనిత కార్డుల పంపిణీ

దేవరాపల్లి: మండలంలోని దివ్యాంగులకు ఈ నెల 28న ఎంపీడీవో కార్యాలయంలో బస్‌పాస్‌లను అందజేయనున్నామని మద్దిలపాలెం ఆర్టీసీ డిపో మేనేజర్ కవిత తెలిపారు. గురువారం దేవరాపల్లి వచ్చిన ఆమె మాట్లాడుతూ ఈ పాస్‌లు పొందిన దివ్యాంగులు రూరల్, పల్లెవెలుగుల్లో ప్రయాణాలకు సగం టిక్కెట్ దర మాత్రమే ఉంటుందని, సిటీలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని పేర్కొన్నారు. దీని కోసం సదరం సర్టిఫికెట్, రెండు ఫొటోలు ఆధార్, రేషన్‌కార్డుల జెరాక్స్ కాపీలు తీసుకు రావాలని, రూ.50 చెల్లించాలని అన్నారు. దేవరాపల్లి మార్కెట్‌లో వనిత కార్డులను అందజేశారు. తెల్లరేషన్‌కార్డు కలిగిన వారు వనిత కార్డు పొందేందుకు అర్హులని, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లలో 10శాతం రాయితీ ఉంటుందని డీఎం కవిత తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు.



స్వయంభూ విఘ్నేశ్వరాలయంలో
నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు

చోడవరం టౌన్ : పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వర ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. శుక్రవారం నుంచి వచ్చే నెల 2 వరకూ జరగనున్న ఈ ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తొమ్మది రోజులూ స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నారు.. తెల్లవారుజామున 3 గంటలకు గణపతి హోమం, దేవస్థానం వారిచే ప్రథమాభిషేకం, శాశ్వత పూజలు, పంచామృత సహిత పత్రిపూజ, ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అభిషేకాలు, విశేష అర్చనలు జరుగుతాయి. సాయంత్రం 4 గంటల నుంచి 9 గంటల వరకు సర్వ దర్శనం ఉంటుంది.

సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు

ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద పలు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ చేకూరి వెంకట శ్రీరామమూర్తి రాజు, దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎస్‌వీ సత్యనారాయణ మూర్తి, ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి గణేష్ తెలిపారు. శుక్రవారం కోలాట నృత్యం, భరతనాట్యం, ఎక్స్‌ట్రా జబర్దస్త్, 26 శనివారం అమృత వర్షిణీ ఆర్కెస్ట్రా, 27 ఆదివారం బాలనాగమ్మ బుర్రకథ, 28 సోమవారం సత్య హరిశ్చంద్ర నాటకం, 29 మంగళవారం శ్రీకృష్ణ రాయభారం హరికథ, 30 బుధవారం శ్రీగణేశ, భవానీ, అయ్యప్ప భజనలు, 31 గురువారం ఎవరో వస్తారని నాటిక, సెప్టెంబర్ 1న శుక్రవారం జి.ఆనంద్ బృందం విశాఖ వారిచే భక్తిరంజని, 2న శనివారం నవరాత్రుల ముగింపు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు.

మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి

రావికమతం: వినాయక చవితిని పురస్కరించుకుని మండల కేంద్రానికి చెందిన సాధన హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మట్టి వినాయక విగ్రహాలను గురువారం ఇంటింటికీ పంపిణీ చేశారు. వాతావరణ కాలుష్యానికి హేతువుగా మారుతున్న ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించరాదని, నీటి కాలుష్యాన్ని నివారించేందుకు మట్టి విగ్రహాలనే వినియోగించాలని పాఠశాల ప్రిన్సిపాల్ గొర్లె అగ్ని కోరారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను పూజించాలని, గత పదేళ్లుగా తమ పాఠశాలల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో 500 విగ్రహాలను పంపిణీ చేశారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో....

మేడివాడ, రావికమతం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 250 మట్టి వినాయక ప్రతిమలను గురువారం పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు బండారు అచ్యుతరావు, సంఘ సభ్యులు పోలిశెట్టి కృష్ణపరమాత్మ, కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న సాధన హైస్కూల్ విద్యార్థులు



రావికమతంలో ప్రతిమలను పంపిణీ చేస్తున్న మేడివాడ, రావికమతం వాసవీక్లబ్ సభ్యులు

దివ్యాంగులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- సర్వశిక్ష అభియాన్ సహిత విద్య సమన్వయ అధికారి శ్రీదేవి
- వచ్చే నెలలో భవిత కేంద్రాల్లో సైకాలజిస్ట్, స్పీచ్ థెరపిస్టుల నియామకం



విద్యార్థులకు కంచాలు అందజేస్తున్న దాత దేవీశివారెడ్డి

రావికమతం: దివ్యాంగ విద్యార్థులను విభిన్న ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్మమని ఎస్ఎస్ఏ సహిత విద్య సమన్వయ అధికారి శ్రీదేవి అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగులకు చోడవరానికి చెందిన కొవ్వూరి దేవీశివారెడ్డి వితరణగా ఇచ్చిన స్టీల్ కంచాలు, గ్లాసులు, ట్రైసైకిళ్లను గురువారం పంపిణీ చేశారు. 14 ఏళ్ల వయస్సు గల దివ్యాంగ విద్యార్థులకు దైనందిన జీవితంలో దినచర్యలపై శిక్షణతోపాటు పాఠశాలలకు సంసిద్ధులను చేయడానికి జిల్లాలో ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో 16 భవిత కేంద్రాలు, 27 నాన్ భవిత కేంద్రాలు నెలకొల్పామన్నారు. వీటిలో ప్రస్తుతం 800 మంది వివిధ రకాల దివ్యాంగులకు అవసరమైన శిక్షణతోపాటు ప్రాథమిక విద్య నేర్పిస్తున్నామని వివరించారు. రెండేళ్లపాటు వీరికి శిక్షణ ఇచ్చి ఆయా గ్రామాల పాఠశాలల్లో చేర్పిస్తామన్నారు. సెప్టెంబర్ నుంచి మానసిక వికలాంగులకు, మూగవారి కోసం సైక్యాలజిస్ట్, స్పీచ్ థెరపిస్ట్‌లను భవిత కేంద్రంలో నియమిస్తామని తెలిపారు. విద్యతోపాటు దివ్యాంగుల స్వయం ఉపాధికి అవసరమైన వృత్తి శిక్షణలు భవిత కేంద్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చే నెల 3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో 1084 మందిని గుర్తించిన దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు పంపిణీ చేయనున్నామని ఆమె వివరించారు. ఎంఈవో కె.అప్పారావు, ఐఈఆర్‌టీలు మహలక్ష్మినాయుడు, జగన్నాథనాయుడు, సీఆర్పీలు రామారావు, శ్రీను, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట మండలంలో భారీ వర్షం

జలమయమైన వడ్డాది జంక్షన్

బుచ్చెయ్యపేట : మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటలు వరకు ఏకధాటీగా రెండు గంటలు పాటు కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయంగా మారాయి. వడ్డాది, బంగారుమెట్ట, బుచ్చెయ్యపేట పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడంతో బిఎన్ రోడ్డు, డబ్ల్యూపీ రోడ్లపై వాహనాలు గంటసేపు ఎక్కడక్కడ నిలిచిపోయాయి.

రావికమతంలో....

రావికమతం: మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. పంటపొలాలు జలమయమయ్యాయి. మేడివాడ పెద్దచెరువు, గర్నికం కోమటి చెరువు, గుమ్మళ్లపాడు పారమ్మ చెరువులు వర్షపునీటితో ఉప్పొంగి వాటి కింద ఉన్న ఆయకట్టు భూములు ముంపునకు గురయ్యాయి. మండల కేంద్రం రావికమతంలో భారీ వర్షానికి కాలువలు పొంగి రోడ్లపై మురుగునీరు ప్రవహించింది.



నీట మునిగిన వడ్డాది జంక్షన్



రావికమతం అద్దెపల్లి వద్ద నీట మునిగిన వరి పొలం

వ్యాపారులను ముంచిన వర్షం

ఏకధాటిగా కురిసిన భారీ వర్షం వ్యాపారులను నష్టాల్లో ముంచింది. వినాయక చవితిని దృషిలో ఉంచుకుని మండలంలో పండ్లు, పూలు వ్యాపారస్థులు భారీ స్థాయిలో కొనుగోలు చేసి వడ్డాది, విజయరామరాజుపేట, బుచ్చెయ్యపేట, రాజాం, సీతయ్యపేట గ్రామాల్లో అమ్మకాలు చేపట్టారు. సరిగ్గా వ్యాపారం పుంజుకునే సమయంలో రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్షంతో అమ్మకాలు పడిపోయాయి. ప్రజలు ఇళ్ల నుంచి బయటకి రావడానికి వీలులేనంతగా కురిసిన వర్షంతో అమ్మకాలు కనిషస్థాయిలో కూడా జరగకపోవడంతో నష్టం చవిచూడవలసి వచ్చిందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చోడవరంలో
అక్రమ కట్టడాలు కూల్చివేత

చోడవరం టౌన్: పట్టణంలోని లక్ష్మీపురం గ్రామానికి వెళ్ళే రహదారి ద్వారకానగర్, వాకర్స్ క్లబ్ సమీపంలోని సర్వే నంబర్ 12-7 డిఫారం పట్టాభూమిలో పక్కా భవన నిర్మాణాలు చేపడుతున్నారని రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో వాటిని గురువారం కూల్చివేశారు. తహసీల్దార్ కేవీఎస్ రవి ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ ఎల్.రామారావు, ఆర్ఐ భరత్‌కుమార్, వీఆర్‌వో వై.వెంకటేశ్వరరావు పోలీస్ బందోబస్తుతో వెళ్ళి యల్లబిల్లి లక్ష్మీరావు, జోగా శ్రీనులకు చెందిన రెండు ఇళ్లను ఎక్స్‌కవేటర్ సహాయంతో కూల్చివేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై చట్టపరంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.



కూల్చివేసిన కట్టడాలు

మేము సైతం..



ఆర్‌సీఎం పూర్వ విద్యార్థుల ఔన్నత్యం
విరాళాలతో విద్యార్థినులకు మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లు
టీచర్స్ డే రోజున 15 మందికి సన్మానం
దేశ, విదేశాల్లో ఉంటున్న 200 మంది కలయిక

నర్సీపట్నం:
దేశ, విదేశాల్లో ఉన్న మిత్రులందరూ ఒక్కటయ్యారు.. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో స్థిరపడే విధంగా తీర్చిదిద్దిన విద్యాలయానికి ఏదో ఒకటి చే యాలని అనుకున్నారు. దీంతో కొందరు బాధ్యత తీసుకుని తమతో కలసి చదువుకున్న సహచరులు ఎక్కడెక్కడ ఉన్నారో తెలుసుకునేందుకు నడుంబిగించారు. దీంతో మున్సిపాలిటీ పరిధిలోని పెదబొడ్డేపల్లి ఆర్‌సీఎం ఉన్నత పాఠశాలలో 1983-84 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా సంఘంగా ఏర్పడ్డారు. కేవలం పదో తరగతి బ్యాచ్‌వారే కాకుండా అదే ఏడాది అదే పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకూ చదివిన మరి కొందరు పూర్వ విద్యార్థులు కూడా వీరికి జత కలిశారు. దీంతో ఉద్యోగ, ఉపాధి, వృత్తి వ్యాపార రీత్యా దేశ, విదేశాల్లో ఉంటున్న ఆర్‌సీఎం పూర్వ విద్యార్థులు 200 మంది ఒక సంఘం ఏర్పడ్డారు. ఇందుకోసం హైదరాబాద్‌లోని ప్రైవేటు నిర్మాణ సంస్థలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న గణపతిరాజు నగేష్‌వర్మ, విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న పి.లక్ష్మణరావు, వైసీపీ నేతగా కొనసాగుతున్న గుడివాడ లక్ష్మీరామ్, ఆర్టీసీలో పనిచేస్తున్న పి.సూరిబాబు తదితరులు బాధ్యత తీసుకుని 1983-84 సంవత్సరంలో తమతో కలసి చదివిన పూర్వ విద్యార్థులు ఎవరెవరు? ప్రస్తుతం ఎక్కడెక్కడ ఉన్నారు? వారి చిరునామాలు సేకరించారు. ఆర్‌సీఎం 1984 బ్యాచ్ అంటూ వాట్సాప్‌గ్రూప్‌గా ఏర్పడి మూడు నెలలుగా పూర్వ విద్యార్థులందరినీ సమీకరిస్తున్నారు.


విరాళాలతో నిర్మిస్తున్న మరుగుదొడ్లు

పాఠశాల అభివృద్ధికి..
ఆర్‌సీఎం ఉన్నత పాఠశాల రుణం కూడా ఏదో ఒక విధంగా తీర్చుకోవాలన్న ఆశయంతో పూర్వ విద్యార్థులు తరపున పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థినుల కోసం మూడు లక్షల రూపాయలతో రెండు మరుగుదొడ్లు, నాలుగు బాత్‌రూమ్‌లు నిర్మించాలని నిర్ణయించారు. ప్రస్తుత పూర్వ విద్యార్థులు గుడివాడ లక్ష్మీరామ్, పి.సూరిబాబుల పర్యవేక్షణలో వాటి నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నది. గురుపూజోత్సవం రోజున వీటిని పాఠశాల యాజమాన్యానికి అప్పగించాలని నిర్ణయించారు.

టీచర్స్ డే రోజున ప్రత్యేక కార్యక్రమం
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన ఆర్‌సీఎం పాఠశాల ఆవరణలో 15 మంది పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించాలని పూర్వ విద్యార్థుల సంఘం నిర్ణయించింది. తాము చదువుకునేటపుడు పాఠశాల కరస్పాండెంట్‌గా ఉండే ఫాదర్ సీహెచ్ ఇన్నయ్య ప్రస్తుతం శ్రీకాకుళం బిషప్‌గా ఉండడంతో అతడిని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ప్రస్తుత ఫాదర్ ప్రదీప్, కరస్పాండెంట్ ఆనంద్‌రావుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.



కుటుంబాలతో హాజరు

గుడివాడ లక్ష్మీరామ్, పూర్వ విద్యార్థి, నర్సీపట్నం
సెప్టెంబర్ 5వ తేదీన ఆర్‌సీఎం పాఠశాలలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి 1983-84 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరూ కుటుంబాలతో సహ హాజరుకానున్నారు. అందరికీ ఆహ్వానాలు పంపిస్తున్నాం. ఇక నుంచి ప్రతి ఏటా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించాం. పూర్వవిద్యార్థుల విరాళాలతో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నాం.



ఉపాధ్యాయుల సలహా మేరకు సాయం

పేరూరి సూరిబాబు, పూర్వ విద్యార్థి, నర్సీపట్నం
విద్యాబుద్ధులు నేర్పిన విద్యాసంస్థకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో ఆర్‌సీఎం ఫాదర్ ప్రదీప్, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ సూచనల మేరకు నాలుగు బాత్‌రూమ్‌లు, రెండు మరుగుదొడ్లు నిర్మిస్తున్నాం. పూర్వ విద్యార్థుల విరాళాలతోనే వీటిని నిర్మించి గురుపూజోత్సవం రోజున ప్రారంభించనున్నాం. మాతోపాటు చదువుకున్న కొందరు పూర్వవిద్యార్థులు చనిపోవడం, మరికొందరు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండడంతో అటువంటి వారి పిల్లలను కూడా ఆదుకోవడానికి పూర్వ విద్యార్థులు ముందుకు వస్తున్నారు.

చవితి వేడుకలకు అనుమతి తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న కొత్తకోట సీఐ కోటేశ్వరరావు

మాకవరపాలెం:
వినాయకచవితి వేడుకలకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని కొత్తకోట సీఐ కోటేశ్వరరావు తెలిపారు. గురువారం మాకవరపాలెం పోలీసు స్టేషన్‌లో సర్పంచ్‌లు, ఎంటీసీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో శుక్రవారం జరిగే వినాయక చవితి నిర్వహిస్తున్న వారు పోలీసు అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాలను పోలీసు అధికారులు చూచించిన ప్రదేశాల్లోని నిమజ్జనం చేయాలన్నారు. అలాగే లాక్‌హౌస్ మోనటిరింగు సిస్టం గురించి వివరించారు. అలాగే గ్రామాల్లో 20 నుంచి 30మంది కమ్యూనిటీ పోలీసు సిబ్బందిని ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 200 మంది పేర్లను నమోదు చేసుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

తూటిపాలలో భూసర్వే రిపోర్టులు పంపిణీ

మాకవరపాలెం:
భూసర్వే రిపోర్టులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ గోవింద తెలిపారు. గురువారం తూటిపాలలో సర్వే రిపోర్టులను ఆయన రైతులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తూటిపాలలో భూముల రికార్డులు సక్రమంగా లేకపోవడంతో రెవెన్యూ అధికారులు 20మంది సర్వేయర్లతో మూడు నెలలపాటు సర్వే చేశారన్నారు. అలాగే బూరుగుపాలెం, లచ్చన్నపాలెం గ్రామాల్లోని రిపోర్టులను రైతులకు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్‌వో రాంబాబు పాల్గొన్నారు.

'మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలి'

మాకవరపాలెం:
వచ్చే నెల 1వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్న మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) సీపీఎస్ రాష్ట్ర కన్వీనర్ డీజీ గోపినాథ్ తెలిపారు. గురువారం మండల విద్యాశాఖ భవనంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ మార్చ్‌లో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొనాలన్నారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు రిటైరైన తర్వాత మిగిలిన ఆర్జిత సెలవులను నగదుగా మార్చుకోవడానికి ముఖ్యమంత్రి ఫైల్‌పై సంతకం చేశారన్నారు. త్వరలోనే ఉత్తర్వులు వస్తాయన్నారు. అయితే ఉపాధ్యాయులు అందరూ ఐక్యతగా పోరాడి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు త్రిమూర్తులు, కె.రాము, ఎం.మూర్తి పాల్గొన్నారు.


విలేకర్లతో మాట్లాడుతున్న గోపినాథ్

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

నర్సీపట్నం:
దెబ్బతిన్న చేతి నరాలకు సంబంధించి ప్లాస్టిక్ సర్జరీ చేసుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన రూ.50 వేల చెక్కును అమలాపురం గ్రామానికి చెందిన మాకిరెడ్డి గంగాధర్‌కు మున్సిపల్ వైస్‌చైర్మన్ సీహెచ్ సన్యాసిపాతుద్రు గురువారం అందజేశారు. కొంతకాలంగా చేయి నొప్పితో బాధపడుతున్న గంగాధర్ తన దీనస్థితిని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ మంత్రి అయ్యన్నపాత్రుడు వద్ద విన్నవించుకోగా విశాఖలోని ప్రైవేటు ఆస్పత్రిలో చూపించగా, వారు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. నరాలు దెబ్బతిన్నాయని, ప్లాస్టిక్ సర్జరీ చేయాలని వైద్యులు సూచించినట్టు చెప్పారు. మంత్రి అయ్యన్న చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా రూ.50వేలు మంజూరు చేశారు. దీనిని వైద్యఖర్చులు నిమిత్తం ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సుకల రమణమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు, తదితరులు

పశుగ్రాస క్షేత్రాలను సద్వినియోగపరుచుకోవాలి


రైతులకు గడ్డి విత్తనాన్ని అందిస్తున్న ఎంపీపీ లక్ష్మీనారాయణ

గొలుగొండ:
పశుగ్రాస క్షేత్రాలను పాడి రైతులు సద్వినియోగ పర్చుకోవాలని ఎంపీపీ సుర్ల లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం చీడిగుమ్మలలో ప్రోటీన్లతో కూడిన గడ్డి విత్తనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాడిరైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఊరూరా రైతు పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. గడ్డి సాగుకు ఎకరాకు రూ. 50వేల వరకు మంజూరు చేస్తుందన్నారు. మండలంలో 55 మంది పాడిరైతులకు పశుగ్రాస క్షేత్రాలు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం వెటర్నరీ ఏడీ సీహెచ్ గణేష్ కుమార్, గొలుగొండ పశు వైద్యాధికారిణి బోళెం అశ్విని, పాడి రైతులు పాల్గొన్నారు.

ఆపన్నులకు చంద్రన్న బీమా ఆసరా

కృష్ణాదేవి పేట:
ప్రమాదాల్లో గాయపడిన, మరణించిన కుటుంబసభ్యులకు చంద్రన్న బీమా ఆసరాగా నిలుస్తుందని గొలుగొండ జడ్పీటీసీ సభ్యుడు చిటికెల తారకవేణుగోపాల్ అన్నారు. గురువారం ఏఎల్‌పురంలో నాలుగు రోజుల క్రితం మరణించిన యర్రంశెట్టి రాజుబాబు భార్య పద్మకు రూ.5వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తుందని, వాటిని స్వదినియోగపర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు బొడ్డు జెమీలు, వెలుగు సీసీ అప్పలనర్స, చంద్రన్న బీమామిత్ర శారద, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపయ్యనే పూజిద్దాం


మట్టి విగ్రహాలను పంపిణీ చేసున్న తోట నగేష్, తదితరులు

- నియోజకవర్గంలో పలుచోట్ల విగ్రహాల పంపిణీ
- పర్యావరణ పరిరక్షణపై స్వచ్ఛంద సంస్థల అవగాహన

పాయకరావుపేట: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలన్న దాతలు, స్వచ్ఛంద సంస్థల పిలుపునకు అనూహ్య స్పందన వస్తోంది. గురువారం పాయకరావుపేట పట్టణంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఏటా చవితికి మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న 'ఆంధ్ర జ్యోతి' పత్రిక స్థానిక ఏజెంట్ జి. శ్రీనివాస్ ఈసారి కూడాదాతల సాయంతో మట్టి పంపిణీ చేశారు. మెయిన్ రోడ్డులోని ఎస్‌బీఐ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, పాండు రంగస్వామి దేవస్థానం మాజీ చైర్మన్లు ధనిశెట్టి బాబూరావు, దగ్గుపల్లి సాయి


విగ్రహాల పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ సత్యనారాయణ

బాబా తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు రెండు వేల మట్టి విగ్రహాలు, వ్రతకథా పుస్తకాలు, పసుపు కుంకుమ ప్యాకెట్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా తోట నగేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ తమవంతు బాధ్యతగా మట్టి విగ్రహాలనే పూజించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను,చిక్కాల శ్రీను, వార్డు సభ్యులు అల్లు అప్పారావు, తాతారావు, నారాయణ, శ్రీను, ప్రసాద్, జగతా వెంకటరమణ, ఎన్. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

శ్రీప్రకాష్ రోటరాక్ట్ సభ్యుల ఆధ్వర్యంలో..

శ్రీప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలకు చెందిన శ్రీప్రకాష్ రోటరాక్ట్ సభ్యుల ఆధ్వర్యంలో కూడా స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ యాళ్ల సురేష్, పాండు రంగస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ధనిశెట్టి బాబూరావు, రోటరీ క్లబ్ కార్యదర్శి నారపురెడ్డి పద్మావతి చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వీర్రాజు, పంచాయతీ ఈఓ లవరాజు, దగ్గుపల్లి సాయిబాబా, ఆడారి ప్రసాద్, వార్డు సభ్యుడు దాడి తాతారావు, తదితరులు పాల్గొన్నారు.


పంచాయతీ ఆవరణలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న దాతలు


వేంపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మానవహారం

విద్యార్థుల మానవహారం, ర్యాలీ

నక్కపల్లి : చదువుతో పాటు పలు సామాజిక అంశాల్లో కూడా విద్యార్థులు,ఉపాధ్యాయులు భాగస్వాములవుతున్నారు. వినాయక చవితి పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని కోరుతూ గురువారం వేంపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు చేపట్టిన మానవహారం, ర్యాలీ ఆకట్టుకున్నాయి. హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అలాగే ఉద్దండపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు హెచ్‌ఎం కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల వల్ల కలిగే లాభాలు, రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.


మట్టి బొమ్మలతో ఉద్దండపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు

కొనసాగుతున్న ఇంటర్వ్యూలు

పాయకరావుపేట : మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి జరుగుతున్న ఇంటర్వ్యూలు గురువారం కూడా కొనసాగాయి. పాయకరావుపేటలోని ఎస్‌బీఐ, ఎస్‌బీఐ-2 పరిధిలోని బీసీ రుణాలకు ఆయా ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా, ఐఓబీ, ఏపీజీవీబీ (పాయకరావుపేట), ఏపీజీవీబీ (సత్యవరం) పరిధిలో ఎస్సీ, బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు జరిపారు. అలాగే ఏపీజీవీబీ (రాజుగారిబీడు)పరిధిలో ఎస్సీ, బీసీ, కాపు రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సాంబశివరావు, ఈఓపీఆర్డీ పి. వెంకటనారాయణ, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు బొంది కాశీవిశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

పాయకరావుపేట : పట్టణంలోని ప్రైవేటు విద్యా సంస్థలు గురువారం చేపట్టిన బంద్ విజయవంతమైంది.ఈమేరకు అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు సమావేశమై కర్నూలు జిల్లాలో బలవన్మరణానికి గురైన విద్యార్థిని ప్రీతి భాయి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి ఎస్‌ఐ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల యూనియన్ నాయకులపై దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజబాబు, దొర, విజయ్, తదితరులు పాల్గొన్నారు.


ఎస్‌ఐకి వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు

సత్తెమ్మతల్లి ఆలయ ముఖ ద్వారం ప్రారంభం


ఆలయ ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు కొండబాబు

నక్కపల్లి : మండలంలోని ఉపమాక గ్రామంలో కొత్తగా నిర్మించిన సత్తెమ్మతల్లి ఆలయ ముఖద్వారాన్ని గురువారం ఉదయం ప్రారంభించారు. ముఖ ద్వారాన్ని ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు కుటుంబీకులు రూ. 2 లక్షలతో నిర్మించారు. గురువారం ఆలయ వార్షికోత్సవం సందర్భంగా దీన్ని ప్రారంభించారు. అంతకుముందు కొత్తగానిర్మించిన ముఖద్వారం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రగడ వీర్రాజు, కోరుకొండ నారాయణమూర్తి, కొప్పిశెట్టి వెంకటరమణ, కె. సూర్యనారాయణ, టీడీపీ నాయకులు సత్యనారాయణ, కొప్పిశెట్టి బుజ్జి, హరిబాబు,దొరబాబు, జగదీశ్వరరావు, శ్రీనివాసరావు వరహాలరావు, పాల్గొన్నారు.



ఘనంగా అమ్మవారి జాతర

ఉపమాకలో సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర గురువారం ఘనంగా జరిగింది. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఈ జాతర చేశారు.ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అంతకుముందు అమ్మవారి ఘటాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకెళ్లారు. మహిళలు అమ్మవారికి సామూహిక హారతులిచ్చారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు కొప్పిశెట్టి కొండబాబు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు (ఇన్‌సెట్లో) సత్తెమ్మతల్లి అమ్మవారు

డీటీ వేణుగోపాల్‌కు సత్కారం

పాయకరావుపేట : తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా పని చేస్తున్న వేణుగోపాల్ సేవలు అభినందనీయమని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పి.ఎస్.ఆర్. ప్రసాద్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారుల నుంచి ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న ఆయన్ను గురువా రం స్థానిక హైమా నేత్రాలయంలో రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ డీటీగా ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్న వేణుగోపాల్ భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. అంతకుముందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ


వేణుగోపాల్‌ని సత్కరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

కార్యక్రమాన్ని ఎస్‌ఐ సత్యనారాయణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి నారపురెడ్డి పద్మావతి, కోశాధికారి జగదీష్ పటేల్, సభ్యులు ప్రకాశరావు, కొసిరెడ్డి నాగేశ్వరరావు, స్థానిక యువకులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కి చవితి సందడి

- వినాయక పూజకు సర్వం సిద్ధం
- ఎలమంచిలి, అచ్యుతాపురం మార్కెట్లకు చవితి కళ
- కిటకిటలాడిన దుకాణాలు
- చుక్కలు చూపిన ధరలు

ఎలమంచిలి/అచ్యుతాపురం : ఎలమంచిలి, అచ్యుతాపురంలోని మార్కెట్లకు వినాయక చవితి కళ వచ్చింది. ఒకవైపు వారపు సంత, మరోవైపు పండగ కలిసి రావడంతో దుకాణాలన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ప్రధాన జంక్షన్లు జనంతో రద్దీగా మారాయి. ఎక్కడికక్కడే ట్రాఫిక్ స్తంభించింది. ఎలమంచిలి పట్టణంలోని ఆస్పత్రి జంక్షన్‌లో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడింది. అలాగే అచ్యుతాపురం జంక్షన్ కూడా కొనుగోలుదారులతో కిటకిటలాడింది. ఉదయం అంతంతమాత్రంగా ఉన్నా.. సాయంత్రం నుంచి రద్దీ మొదలైంది. రాత్రి ఏడు గంటల వరకు మార్కెట్ సందడిగా ఉంది. దీంతో జంక్షన్‌లో పలుచోట్ల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి స్థానిక పోలీసులకు చాలా కష్టమైంది. కాగా గత ఏడాది కంటే ఈసారి పూజా సామగ్రి ధరలు చుక్కలు చూపాయి. ఏ వస్తువు పట్టుకున్నా..రూ.20 పైమాటే చెబుతుండడంతో సామాన్యులు ఇబ్బంది పడ్డారు. పత్రిలు రూ. 20లకు విక్రయించగా, రెండు చామంతి పువ్వులు రూ. 10, కిలో ఆపిల్ రూ. 120, ఇలా అన్ని ధరలు పెరిగాయి.



ఎలమంచిలి మార్కెట్‌లో రద్దీ



కిటకిటలాడుతున్న అచ్యుతాపురం జంక్షన్



అమ్మకానికి సిద్ధం చేసిన వినాయక విగ్రహాలు



ఎలమంచిలిలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ లోవరాజు, అన్నం బాబ్జీ

మట్టి బొమ్మలనే పూజిద్దాం

ఎలమంచిలి/మునగపాక : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని సర్పంచ్ లవుడు లోవరాజు పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఎలమంచిలి పట్టణంలో టీడీపీ నియోజకవర్గ నేత సుందరపు విజయ్‌కుమార్ యువసేన ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా లోవరాజు మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. విజయ్‌కుమార్ ఐదేళ్లుగా విగ్రహాలను పంపిణీ చేస్తుండడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు అన్నం బాబ్జీ, సుంకర బుల్లిబాబు, చిట్టిబాబు, అనపర్తిరాజు, పెంటయ్య, కోరిబిల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. తులసీనగర్ వీధిలోని బజాజ్ షోరూమ్ వద్ద కూడా గణపతి సేవా సంఘం ప్రతినిధులు విగ్రహాలతో పాటు పూజా పుస్తకాలు, పువ్వులు, పత్రిలు పంపిణీ చేశారు.



తిమ్మరాజుపేటలో మట్టి ప్రతిమల పంపిణీ



మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీఓ విజయ

నిర్మాణాలు వేగవంతం చేయండి

అచ్యుతాపురం : మండలంలోని అంగన్‌వాడీ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఐసీడీఎస్ పీఓ విజయ కోరారు. గురువారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బలరాముడుతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం భవన నిర్మాణాలు చేపడుతుందన్నారు. మండలంలో మొత్తం 22 భవనాల్లో తొమ్మిది పూర్తయ్యాయని,మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. వాటిని త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓను కోరారు. ఆమెతో పాటు ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు, లాలం నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

మెనూ అమలులో నిర్లక్ష్యం వద్దు : ఎంపీపీ

మునగపాక : మధ్యాహ్న భోజన పథకం మెనూ అమలులో నిర్లక్ష్యం వద్దనిఎంపీపీ ఆడారి మంజు, ఎంఈవో ఎస్ఎస్ పద్మావతి అన్నారు. గురువారం వారు మునగపాక ప్రాథమిక పాఠశాలలో భోజన పథకాన్ని పరిశీలించారు. కొంతమంది ఇంటి దగ్గర నుంచి భోజనం తెచ్చుకోవడం చూసి ఆశ్చర్యపోయారు. విద్యార్థులంతా పాఠశాలలోనే భోజనం చేయాలన్నారు.



బయ్యవరంలో అమ్మవారిని దర్శించుకుంటున్న వైస్ ఎంపిపి నాగేశ్వరరావు, తదితరులు



కొత్తమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా కొత్తమ్మతల్లి జాతర

రాంబిల్లి: మండలంలోని పెదకలవలాపల్లిలో గురువారం కొత్తమ్మతల్లి జాతర ఘనంగా జరిగింది. స్థానికులే కాకుండా సమీప గ్రామాలకు చెందిన వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి, పూజలు నిర్వహించారు.సర్పంచ్ పి. తాతబాబు, ఎంపీటీసీ సభ్యుడు కర్రి సింహగిరి ప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

పీఎన్‌ఆర్ పేటలో పట్టాలమ్మ జాతర

ఎలమంచిలి రూరల్ : మండలంలోని పద్మనాభ రాజుపేట, బయ్యవరం గ్రామాల్లో గురువారం పట్టాలమ్మ జాతర ఘనంగా జరిగింది. ఏటాఖరీఫ్ సీజన్‌లో జాతర చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మేరకు తెల్లవారుజాము నాలుగుగంటల నుంచి రెండు గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు, సర్పంచ్ గెంజి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మొగ్గా గోవిందరావు, గ్రామీణ స్వచ్ఛంద సేవా ట్రస్టు చైర్మన్ గొన్నాబత్తుల శివ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. సాయంత్రం రెండు గ్రామాల ప్రజలు అమ్మవారి ఘటాన్ని వీధుల్లో ఊరేగించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో గెంజి రాము, కరిపిరెడ్డి జోగారావు, పాల సొసైటీ అధ్య క్షుడు మొగ్గా బాబూరావు, జీఎస్ఎస్ ట్రస్టు సభ్యులు మొగ్గా సోమినాయుడు, శానా నానాజీ, మోటూరు ఈశ్వరరావు, బదిరెడ్డి శంకర్, గెంజి రమణప్రగడ గణపతి, మొగ్గా సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పూడిమడకలో చెత్త తొలగింపు

అచ్యుతాపురం: పూడిమడకలో గురువారం నుంచి పారిశుధ్య పనులు చేపడుతున్నారు. వీధుల్లో భారీగా పేరుకుపోయిన చెత్తను యంత్రాలతో తొలగిస్తున్నారు. స్థానికులకు పారిశుధ్యంపై సరైన అవగాహన లేకపోవడంతో ఎక్కడికక్కడే చెత్త పారబోస్తున్నారు. దీంతో గ్రామమంతా దుర్వాసన వెలువడుతోంది. ఈమేరకు సర్పంచ్ మేరుగు కొండమ్మ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపడుతున్నారు.

అప్పన్నపాలెంలో పశువైద్య శిబిరం

రాంబిల్లి : రైతులు పాడి పరిశ్రమపై ఎక్కువగా శ్రద్ధ చూపాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ డాక్టర్ ఎస్. సూర్యారావు సూచించారు. గురువారం అప్పన్నపాలెంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జరిగిన పశువైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు 45 శిబిరాలు నిర్వహించామని, ఒక్కో శిబిరంలో రూ. 20వేల విలువ చేసే మందులు అందజేశామని తెలిపారు. అనంతరం 50 పశువులకు గర్భకోశ పరీక్షలు పరీక్షించారు. కార్యక్రమంలో కేటల్ బ్రీడింగ్ ఆఫీసర్ ఉప్పేంద్రబాబు, పశు వైద్యాధికారి కె. రఘునాథ్, పాల్గొన్నారు.

వరినారుమడులు పరిశీలన

రాంబిల్లి : వరినారుమళ్లకు వచ్చిన పొడ తెగులు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ గాయత్రి సూచించారు. గురువారం ఆమె దిమిలిలో వరినారుమడులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పలుచోట్ల నారుమళ్లకు పొడ తెగులు ఆశించిందన్నారు. దీని నివారణకు హెక్సాకొనజోల్ 2 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.



రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సత్యనారాయణపురంలో ఆర్‌యూబీ నిర్మాణానికి సర్వే పూర్తి

రైల్వే ఎస్ఎస్ఈ సుబ్రహ్మణ్యం

కొత్తూరు : సత్యనారాయణపురానికి చేరుకునే రహదారిలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సర్వే పూర్తయినట్టు రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని సత్యనారాయణపురంలోని రైల్వే బ్రిడ్జిని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి ప్రధాన రహదారిలో రాకపోకలు సాగించేందుకు గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ మేరకు రైల్వే డీఆర్ఎం ధనుంజయులు, ఏడీఎన్ కేవీ సూర్యనారాయణ ఆదేశాల మేరకు సర్వే చేసినట్టు చెప్పారు. కశింకోట, ఏఎస్ పేట, సత్యనారాయణపురం ప్రాంతాల్లో ఆర్‌యూబీ నిర్మాణాలకు సర్వే పనులు పూర్తి చేశామన్నారు. ఇందుకు సంబంధించి అంచనా విలువలను తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే జేఈ బసవేశ్వరరావు, పీఆర్ఏఈ సుంకర అప్పలనాయుడు, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, ఎంపీ సోదరుడు ముత్తంశెట్టి మహేష్, పంచాయతీ కార్యదర్శి అబ్రహం, గ్రామ నాయకులు కోరాడ మహేష్‌బాబు, మేడిశెట్టి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

28న కశింకోట మండల అభివృద్ధిపై సమీక్ష

కశింకోట : ఇక్కడి ఆర్ఈసీఎస్ కార్యాలయంలో 28న కశింకోట మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం జరగనుంది. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ సమావేశంలో మండలంలో చేపట్టిన అభివృద్ధి చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించనున్నారు. మండల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొనాల్సిందిగా నిర్వాహకులు కోరారు.

గొలగాంలో అధికారుల పల్లెనిద్ర రేపు

అనకాపల్లి రూరల్ : గొలగాం పంచాయతీలో శనివారం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీవీ రమణ తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో మండల సమన్వయాధికారిణి ఎ.సిరి, మండల అధికారులు పర్యటించి సమస్యలు తెలుసుకుంటారన్నారు. అనంతరం రాత్రికి గొలగాం పల్లెనిద్ర చేస్తారని చెప్పారు.



విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న సురేంద్ర

విద్యార్థులకు బూట్లు పంపిణీ

కొత్తూరు : ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలని విశాఖ నగర టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు మళ్ళ సురేంద్ర కోరారు. సత్యనారాయణపురం పంచాయతీ శివారు మూలపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తన సొంత నిధులతో గురువారం బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవా భావంతో గ్రామాలను అభివృద్ధి చేయనున్నామన్నారు. విద్యావంతులంతా ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకుడు కోరాడ మహేష్‌బాబు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కె.సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్, ఉపాధ్యాయుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.